...తయ తెలుగు మ...

...దకుడు: కె.వి. గోవింద...



అక్టోబరు '89

2-50

విస్‌డమ్

అంతర్జాతీయ తెలుగు సచిత్ర మాసపత్రిక

చందా వివరాలు

జీవిత చందా	రూ.350/-
3 సంవత్సరాల చందా	రూ.85/-
సంవత్సర చందా	రూ.30/-
ఎయిర్ మెయిల్ (1 సం.)	రూ.125/-
సీ మెయిల్ (1 సం.)	రూ.70/-

చందా పంపవలసిన చిరునామా

రత్నా ఏజన్సీస్

9, దేశికారోడ్, మైలాపూర్, మద్రాస్-600004.

ఫోన్ : 73327

అక్టోబరు 1989

ముఖచిత్రం

కలర్ ట్రాన్స్‌పరెన్సీ

కె.ఆర్.వి భక్తం

తెలుగు విస్‌డమ్‌కు ఇది ఎనిమిదవ సంవత్సరం

క్రొత్త పుణ్యానుభవాలు



చేయరాని దుష్కర్మల ఫలితంగా అనుభవించే కష్టాలన్నిటినీ మనసులోనుంచి తొలగించుకుంటే ఉత్తమ కార్యాచరణవల్ల కలిగే పుణ్యానుభవాలు ప్రకాశిస్తాయి. ఆత్మగతమైన అనుభవం జీవితాన్ని రూపాంతరం చేసేస్తుంది. ఈ విధంగా జీవితం రూపాంతరం చెందినప్పుడు ఇంద్రియాలు తేజోవంతం అవుతాయి. అంతఃకరణ నిర్మలమవుతుంది. చిత్తం ఉత్తేజితం అవుతుంది. అయితే పుణ్యఫలితానుభవాన్ని కలిగించేవి ఏమిటి? అవి ఎన్నో ఉన్నాయి.

పాప విముక్తివల్ల కలిగే స్వేచ్ఛానుభవ సౌఖ్యం — దయాదాక్షిణ్యాలతో ప్రవర్తిస్తూ, తేనిపోని ఆశలతో మోహావేశాలు కలిగించుకోకుండా ఉండటం, ఒరులు నీకు కీడుచేసినా ప్రత్యపకారానికి ప్రయత్నించకుండా ఉండటం,

(మిగతా 10 వ పేజీలో)

సంపాదకుని పేజీ

బాల నేరస్థులు


పిల్లలపట్ల తక్కువ శ్రద్ధ చూపిస్తున్న అభివృద్ధి చెందుతూన్న దేశాలలో భారతదేశం ఒకటి పెద్ద పెద్ద పట్టణాలలోను, నగరాలలోను పిల్లలు మురికివాడలలో, పెంటకుప్పల దగ్గిర నివసిస్తున్నారు. అనేక నగరాలలో బలహీనులైన ఈ పిల్లల స్థితి అతిదీనంగా పరిణమించింది. తలిదండ్రుల రక్షణ లేక వీరు అయోమయ జీవితాన్ని జీవిస్తున్నారు. అనాథులైన పిల్లలు కూడా ఎంతోమంది ఉన్నారు.

చేతులు, కాళ్ళు లేక అంగవిహీనులైన బాలబాలికలు రోడ్లప్రక్క కుంటుకుంటూ నడవడం, ప్రాకుతూండడం ఒక సామాన్య దృశ్యం. ముష్టివృత్తే జీవనాధారంగా చేసుకున్నవారి ప్రోత్సాహంతో ఈ పిల్లలు బిచ్చమెత్తుకుంటూ రోడ్లమీద జనాన్ని పీడించుకు తింటున్నారు. రోడ్లప్రక్క నిలిపిన కార్ల చుట్టూ, టూరిస్టు బస్సుల చుట్టూ తిరుగుతుంటారు.

సక్రమ పోషణ, రక్షణ లేక నిరాధారులైన పిల్లలని చీకటిగదులలో పెట్టి ఉంచుతారు. అనేకమంది రోడ్లమీదే నిద్రపోతూంటారు. అక్కడే వారి నిత్యజీవనం గడుస్తూంటుంది. రైలు సొరంగాలలోను, బస్ స్టేషన్ గేట్ల దగ్గిర పడుకుని వచ్చిపోయే రైళ్ళకు - బస్సులకు ఆటంకం కలిగిస్తున్నారు. తీరని దారిద్ర్యం, అశ్రద్ధవల్ల ఇటువంటి పిల్లలకు తీరని అపకారం వాటిల్లుతూంది

ద్వైతమో, అద్వైతమో, విశిష్టాద్వైతమో
బుద్ధి వికాస స్థాయినిబట్టి మూడూ గణనీయములే,"

వేలకొద్దీ పిల్లలు జీవనోపాధికి వివిధ వృత్తులను అవలంబిస్తారు. ఇటువంటి పిల్లలు అనారోగ్య పరిసరాలలో వివిధ పనులకు నియోగింపబడతారు కొంతమంది పనిచేసి



ఏదో కొంత సంపాదించి తలిదండ్రుల చాలీ చాలని ఆదాయానికి తోడ్పడతారు. కొంత మంది పెద్దవాళ్ళు పిల్లలను అపరాధాలకు పాల్పడజేస్తారు. పిల్లలు చాలా మటుకు పరిస్థితులకు లొంగిపోయినవారే. తక్కువ కూలికి, తక్కువ జీతాలకు నియోగించవచ్చుని, అటువంటివారే తమ అదుపు ఆజ్ఞలలో ఉంటారని పెద్ద పెద్ద సంస్థలలో యజమానులు బాల కార్మికులను నియోగిస్తారు. పిల్లలకు తగిన భద్రత కలిగిన ఉద్యోగావకాశాలు ఉండవు. వీరికి వైద్య సహాయం కాని, చదువుకోడానికి తగిన అవకాశాలు గానీ, విశ్రాంతి సదుపాయాలు గానీ అసలు ఉండవు.

శక్తి సామర్థ్యాలను పెంపొందించుకో డానికి అవకాశాలు గానీ, ఉత్సాహం గానీ లేక ఇటువంటి పిల్లలు అభివృద్ధిలోకి రావడం లేదు. నిర్లక్ష్యంగా బీడీలు, సిగరెట్లు కాలుస్తూ గాలికి తిరిగిస్తూ సమాజానికే ఉపద్రవంగా తయారవుతున్నారు.

ఒక్క దారిద్ర్యంవల్లనే వీరు పనులను చేపట్టడంలేదు. కొంత మంది పిల్లలు స్కూళ్ళలో విద్యాబోధన సక్రమంగానూ, ఉత్తేజకరంగానూ లేక బోరుగా ఉందని విడిచి వెళ్ళిపోయినవారు ఉన్నారు. ఇటు వంటివారంతా పాఠశాలలలో విద్య మాను కుని వెళ్ళిపోయి జీవనోపాధికి ఉద్యోగాలను వెతుక్కుంటారు.

అనేక ఇతర దేశాలలో పిల్లలు అనేక నూతన సంగతులను విషయాలను కనిపెట్ట డానికి ప్రగతిపథంలో ప్రవృద్ధి పొందు తున్నారు. జీవితంలో సమస్యలను అతి సామర్థ్యవంతంగా సాధిస్తున్నారు కానీ మన దేశంలో పిల్లలు పిరికివారై కుంటుపడి పోతున్నారు. వారు ప్రగతిపూర్వకంగా

(మిగతా 10 వ పేజీలో)

పాఠకులకు విజ్ఞప్తి

'విస్డమ్' ప్రచురణకువాడే న్యూస్‌ప్రింటు ధర ఇతరఖర్చులు
విపరీతంగా పెరిగి పోవడంవల్ల నవంబరు '౮౧ సంచిక నుంచి విస్డమ్
ప్రతిధర తప్పనిసరిగా 50 పైసలు పెంచవలసివచ్చింది.
నవంబరు '౮౧ నుంచి 'విస్డమ్' విడిప్రతి రూ. **3/-**
జీవిత చందా రూ. 400/- 3 సంవత్సరాల చందా రూ. 100/- సంవత్సర చందా రూ. 36/-
ఎయిర్ మెయిల్ (సం. రం) రూ. 130/- సీ మెయిల్ (సంరం) రూ. 75/-
పాఠకులు, ఏజెంట్లు ఈ మార్పును గమనించి మాతో సహకరించగలరని ఆశిస్తున్నాము
— ప్రచురణకర్తలు

సర్ జేమ్స్ యంగ్ సింప్సన్

కోలార్ కృష్ణఅయ్యర్

మానవాళికి విజ్ఞానశాస్త్రం కలిగించిన లాభాలను గుర్తింపజేసిన మేధావులు ఎంతో మంది ఉన్నారు. వైద్యశాస్త్రంలో అటువంటి మేధావులలో సర్ జేమ్స్ యంగ్ సింప్సన్ ఒకడు. ఇతడు శిశు ప్రసవాలకు మత్తు



Sir James Simpson

మందులు (క్లోరోఫారమ్, ఈథర్) ఉపయోగం మొట్టమొదట కనిపెట్టాడు. రోగులలో ఎనిస్థటిక్స్ (మత్తుమందులు) ఔషధాలు స్మృతి తప్పింపజేసి శరీరంలో స్పర్శజ్ఞానం లేకుండా చేసి వైద్యులు శస్త్రచికిత్స చేయడానికి సహకరిస్తాయి.

జేమ్స్ సింప్సన్ స్కాట్లండ్‌లో లిన్‌లిత్‌గోలోని బాత్‌గేట్ అనే గ్రామంలో జూన్ 7, 1811 న జన్మించాడు. ఎడిన్‌బర్గ్ యూనివర్సిటీలో ఇతడు ప్రొఫెసర్ ఆఫ్ మెడిసిన్ అండ్ మిడ్‌వైఫరీ (1839-1870). పగటి పూట ఇతడు లాబొరేటరీలో అన్నిటికీ అనువుగా ఉండే ఎనిస్థటిక్ కనిపెట్టడానికి పరిశోధనలు చేస్తూండేవాడు. అప్పటికే ఈథర్ (రంగులేని ద్రవము) ఎనస్థటిక్‌గా ఉపయోగిస్తూండేవారు. కానీ ఇది అన్నిటికీ ఉపయోగపడటం లేదు. ముఖ్యంగా శిశుప్రసవాలకి అనుకూలంగా లేదు. సాయంకాలమప్పుడు తన ఇద్దరు వైద్య స్నేహితులను పిలిచి వారితో ఆలోచించి పరిశోధనలు చేస్తూండేవాడు. అనేక ద్రవ ప్రదార్థాలు చేర్చి ప్రత్యేకమైన కాంపౌండు (యౌగికము)లను తయారు చేస్తూండే వాడు. ఆ తరువాత వారు ఒక

విస్మయమ్ పాతకాపీలు

ఫిబ్రవరి '83; మార్చి '84, మే '84 జూన్ '84, ఆగస్టు '84 నుంచీ నవంబరు '84; జనవరి '85, మార్చి '85 నుంచీ ఆగస్టు '85, అక్టోబరు '85; జనవరి '86 నుంచీ డిసెంబరు '86; జనవరి '87 నుంచీ డిసెంబరు '87; జనవరి '88 నుంచీ డిసెంబరు '88; జనవరి '89 నుంచీ జూన్ '89 కాపీలు మా వద్ద ఉన్నవి. 1983 కాపీ వెల పై. 0.75 లు; 1984 కాపీల వెల రూ. 8.75 లు; 1985 కాపీల వెల రూ. 10.25; 1986కాపీల వెల రూ. 18.25 లు; 1987 కాపీల వెల రూ. 19.00 లు; 1988 కాపీల వెల రూ. 20.25; 1989 కాపీల వెల రూ. 12.00 లు. రిజిష్టర్డ్ పోస్టులో పొందడానికి కాపీల వెలతోపాటు రూ. 5.00 లు చేర్చి M.O. పంపాలి. 'రత్నా ఏజెన్సీస్,' మైలాపూరు, మద్రాసు 600 004.

—సర్క్యులేషన్ మేనేజర్

"ప్రేమించు సుఖముకై, ప్రేమించు ముక్తికై ప్రేమించు ప్రేమకై."

బల్లచుట్టూ కూర్చుని ఆ కాంపౌండులను ఒక్కొక్కదానినే పీల్చి దాని ఫలితాలను ప్రత్యక్షంగా పరీక్షిస్తూండేవారు. నవంబరు 4, 1847న ఆ ముగ్గురు వైద్యులు సింప్సన్ తయారుచేసిన ఒక కాంపౌండును బాగా పీల్చారు. వెంటనే ఒకరి తరువాత ఒకరు ఆ డాక్టర్లు స్మృతి తప్పి నేలమీదికి ఒరిగి జారి పడిపోయారు.

కొంతసేపటికి మొట్టమొదట సింప్సన్‌కి తెలివి వచ్చింది. తన స్నేహితులు ఇద్దరు ఇంకా స్మృతి లేకుండా నేలమీద పడి ఉండడంచూచి పట్టరాని సంతోషం పొందాడు. మిస్ పెట్రీ అనే ఒక వనిత తనమీద కూడా ప్రయోగించమని ముందుకు వచ్చింది. వాసన చూసిన వెంటనే ఆమెకూడా స్మృతి తప్పి పడిపోయింది.

ఈ ద్రవపదార్థమే క్లోరోఫామ్. మంచి శక్తివంతమైన ఎనీస్థటిక్. దీనిని అతి సులభంగా వాడవచ్చు. ఇది అతి శీఘ్రంగా పని చేస్తుంది. శుభ్రమైన రంగులేని చిక్కటి ద్రవపదార్థం. ఎక్కువ వాసనతో రుచికి తీపిగా మంటబెడుతుంది.

మొదట పుళ్ళమీద, కురుపులమీద, సూక్ష్మజీవులను నశింపచేయడానికి వాడే ఈ క్లోరోఫామ్ యొక్క మత్తు లక్షణాలను పరిశీలించారు. శస్త్రచికిత్సా సమయంలో రోగిని స్మృతితప్పించి బాధలేకుండా చేయడం చాలా మంది ఒప్పుకోలేరు. ఆనాడు సాంప్రదాయక వైద్యులు దీనిని ప్రతిఘటించారు.

ప్రిన్స్ లియోపాల్డ్ జన్మించినప్పుడు విక్టోరియా మహారాణికి దీనిని మత్తు మందుగా ఇచ్చిన తరువాత చాలామంది మనసు మార్చుకుని ఆమోదించారు. త్వరలో ఇతరదేశాలు మెచ్చుకుని ఇతనిని గౌరవించాయి. యూరప్ మరియు అమెరికాలో మెడికల్ సొసైటీలన్నీ ఇతడిని సభ్యుడిగా చేర్చుకున్నాయి. 1866 లో బారొనెట్‌గా గౌరవింపబడ్డాడు ఇతడు. మే 6' 1870 న మరణించాడు.

14 శాతం యూరపు అడవులన్నీ నశించిపోతాయి



2000 సంవత్సరాల నాటికి ఉష్ణమండలపు అడవులు 7 శాతం బాగా పెరిగితే భారతీయులు ఎంతో ధన్యులు. యూరప్‌దేశాలలో 14 శాతం అటవీ ప్రదేశాలు లేక 19.3 మిలియను హెక్టేరుల అడవులన్నీ దెబ్బతింటాయి. ఆస్ట్రేలియా, జెకోస్లొవేకియా, ఫిన్‌లాండ్, లక్సెంబర్గ్, నెదర్‌లాండ్స్, పోలండ్, స్విట్జర్లాండ్, ప. జర్మనీ దేశాలలో 25 శాతం నుండి 50 శాతం వరకు అటవీ ప్రదేశాలు ఆమ్లవర్షంవల్ల, వాతావరణ దెబ్బతింటాయి.

"చేసేపని సత్కార్యమైతే, కర్తయొక్క మనస్తత్వాన్ని బట్టి ఆ పనియొక్క పారమార్థికం నిర్ణయింపబడుతుంది."

క్విజ్

1. ఫిన్‌లాండ్ (యూరప్) రాజధాని నగరం ఏది?

2. ఉరుగ్వే ఎక్కడ ఉంది?

3. భారత స్వాతంత్ర్యోద్యమాన్ని బల[illegible]చిన ఐరిష్ మహిళ ఎవరు?

4. భారతదేశంలో అతి ప్రాచీనమైన సోకర్ టోర్నమెంటు ఏది?

5. అధికార పూర్వకమైన రష్యన్ న్యూస్ ఏజెన్సీ ఏది?

6. 'నామ్ డి ప్లూమ్' అంటే ఏమిటి?

7. ఏ చెట్టుకొమ్మ శాంతికి చిహ్నం?

8 ఎత్తైన పర్వతాలమీద ఊపిరితీసుకోవడం కష్టం. ఎందువల్ల?

తెలివికి పరీక్ష

1. క్రింది వాటిలో ఇమడనిది ఏది?
వియత్నాం, తైవాన్, కొరియా, బంగ్లాదేశ్, బెల్జియం.

2. ఈ క్రిందివాటిలో ఇమడని సంఖ్య ఏది?

2263, 2546, 2745 3742

3 క్రింది వాక్యాలలో ఖాళీలను సరైన మాటలతో పూరించు.

(ఎ) విత్తం కొద్దీ — విద్య కొద్దీ —
(బి) — వంగనిది — వంగుతుందా?

4. భూమిమీద వెలసిన కలియుగ వైకుంఠమని భక్తులు నమ్మే నగరం ఏది?

5. బ్రాకెట్లలో సూచించినట్లు క్రింది వాక్యాల్లో గీత ఉంచిన పదాన్ని మార్చి రాయండి.

(ఎ) లలితా టీచరు ఐదు పుస్తకాల నుంచి ఉదాహరణలిచ్చింది. (క్రియ)

(బి) ఉత్సాహం లేదు కాని, ఏమో వెళ్ళాలని ప్రయత్నిస్తూనే ఉన్నాను. (నామవాచకం)

6. ఒక ఉద్యోగస్తురాలు తనతో వచ్చిన ఒక అమ్మాయిని తన మేనేజరుకి 'ఈ

పొగ త్రాగేవారికి కాన్సర్ వచ్చే అవకాశాలు అధికం



సిగరెట్లు కాల్చడం ఆరోగ్యాని-
కరం. రోజుకు ఒక పాకెట్ ...
సంవత్సరాలు సిగరెట్లు ...
సుమారు
క్షీణిం...

...ంటాయి.

'దయ మనిషికి ఒక వరము. ఇతరుల దుఃఖాలను పట్టించుకోనివాడు రాక్షసుడు.''

అమ్మాయి నా భర్త కుమారుని తల్లి కూతురు అని పరిచయం చేసింది. వారి బంధుత్వం ఒక మాటలో చెప్పండి

7. "మెత్తని మాటలచే మహోపద్రవము గొని తెచ్చు" అనే దానికి సాధారణంగా తెలుగులో వాడే సామెత చెప్పండి.

8. ఒకవైపు నిందుతనాన్ని. మరోవైపు నిరాపేక్షని ఒకే పలుకులో పదిలపరచి చెప్పే నైపుణ్యం తెలుగు తల్లిది. ఆ మా॥ ఏమిటి?

మాటల మహిమ

1. పోకిళ్ళు: ప్రవర్తనము (ఎ), చెడు నడవడి (బి), పిడికిలి (సి), ఒక రకం పిండివంట (డి).

2. పోగు: దారము (ఎ) ఉచ్చు (బి), చెవి ఆభరణము (సి), గుంపు (డి).

3. పరువు: మర్యాద (ఎ), సామర్థ్యము (బి), వ్యాపించు (సి) మనోజ్ఞము (డి).

4. బిగువు: బెట్టుసరి (ఎ), నొక్కుడు (బి), పటుత్వము (సి). గర్వము (డి).

5. జాను: సొగసు (ఎ) శోభ (బి), కరము (సి), భుజము (డి).

6. డాగు: గుర్తు (ఎ), మరక (బి), ఎడమ (సి), దగ్గర (డి).

7. తాత: తండ్రి తండ్రి (ఎ), తల్లి తండ్రి (బి), అధికుడు (సి), బ్రహ్మదేవుడు (డి)

8. తివుట: కాంక్ష (ఎ), పూనిక (బి), సంగీతము (సి), దురద (డి).

(జవాబులకు—వ పేజీ చూడండి)

పని అనుకూలంగా జరగాలంటే?



పని అనుకూలంగా జరగాలంటే కొన్ని ప్రాతిపదిక విషయాలు వ్యాపారాభివృద్ధికి సహకరిస్తాయి. మన తత్వ శాస్త్రరీత్యా ఎదుటి వారిని మీకు అనుకూలవంతంగా చేసుకోడానికి కొన్ని సూచనలు.

* ఎప్పుడూ స్నేహభావంతో నవ్వుతూండు.
* నిష్కపటమైన పొగడ్తకు ఉదారంగా ఉండు.
* విను-సావకాశంగా వినే వారిని చూస్తే అందరూ ఇష్టపడతారు.
* వాదానికి దిగకు-నీవు గెలిస్తే ఓడిపోతావు.
* నీవు పొరబడితే ఒప్పుకోడానికి భయపడకు.
* ఇతరుల అభిప్రాయాన్ని అర్థంచేసుకోడానికి ప్రయత్నించు.
* అమ్మకానికి కొంత పటాటోపం ఉండాలి.
* ఇతరులు 'ఔను' అని జవాబు చెప్పగల ప్రశ్నలను వేస్తూండు.
* శ్రద్ధతో పరిశీలించి అమ్మకానికి ప్రారంభించు. ఇతరులను నీతో సరిపోల్చి చూసుకోకు.

"కార్యానికి, కారణానికి గల సంబంధం తెలుసుకోవడమే వేదాంత శాస్త్ర ప్రయోజనం."

ఎవరో చెప్పగలవు?

అమాయకమైన పసితనానికి, గౌరవ ప్రతాపాలతో విర్రవీగే యౌవ్వనానికి మధ్య సుఖసంతోషాలతో ఆనందించే జీవి ఎక్కడ చూసినా వారే. పైనా, క్రింద లోపలా పైకి ఎక్కుతూ, క్రిందికి దిగుతూ, ఊగుతూ,



అటు ఇటు పరుగెత్తుతూ, గెంతుతూ ఉంటారు. తల్లులు ప్రేమిస్తారు. పెద్దన్నలు, చెల్లాయిలు ఓపికతో సహించుకుంటారు. పెద్దవాళ్ళు కోపం చేయరు.

ఏదో పనిలో తీవ్రంగా నిమగ్నమై ఉన్నప్పుడు చప్పుడు చేస్తూ విసుగు, తొందర కలిగిస్తారు. మంచివాడిగా తీర్చి దిద్దుదామనుకుంటే ఒక పట్టాన లొంగడు.

అనేక గుణాలు చేరి ఉంటాయి. గుర్రం దానా తిన్నట్టు తింటాడు. అమోఘమైన జీర్ణ శక్తి ఉంటుంది. శక్తి, చేతిలో ఇముడ్చుకో గల అటంబాంబు శక్తి. సాహసం ఉక్కులా ఉంటుంది. ఉత్సాహం చిచ్చుబుడ్డిలా ఉంటుంది. కానీ ఏదైనా చేయాలంటే చేతులు పనిచేయవు.

ఇంత త్వరగా ఎవ్వరూ లేవరు. ఇంత ఆలశ్యంగా ఎవ్వరూ రాత్రిళ్ళు తినరు చెట్లంటే, కుక్కలంటే ఇంతవేడుక ఇంకొక రికి ఉండదు.

తుంటరవాడు మంత్రగాడు. కార్ఖానాలో పెట్టి తలుపు తాళం వేయవచ్చేమోగానీ హృదయంలో నుంచి తరిమివేయలేం. గదిలోనుంచి తరిమి వేయగలమేమోగానీ మనస్సులోనుంచి తరిమివేయలేం. ఒకర్ని బంధించేవాడే తుంటరాడు. నీ జైలరే తుంటరాడు. నీ అధికారి అతడే. శ్రమతో ఆశలు చంపుకుని ఇంటికి చేరినప్పుడు ఉత్సాహం, ఆనందం కలిగిస్తాడు, రెండే రెండు మాటలతో, "హాయ్ డాడీ."

కాగితం కంటే సున్నితమైన ఉల్లిపొర ఎలక్ట్రిక్ బాటరీలు


జపానులో ఒక ప్రైవేటు సంస్థవారు కారు రూఫ్‌లోనో లేక పర్సనల్ కంప్యూటర్ మూత లేక అడుగునో సౌలభ్యంగా అమర్చు కోడానికి వీలుగా కాగితం కంటే అతిపల్చని ఉల్లిపొర వంటి బాటరీలను అభివృద్ధి చేసారు. ఇది పూర్తిగా ఘనరూపంలో ఉంటుంది. కాబట్టి శూన్య ప్రదేశాలలో అంటే అంతరిక్షంలో వీటిని ఉపయోగించవచ్చు

"మూర్ఖులు వారికి వారే శత్రువులు; ఎట్లనగా వారి దుష్కార్యములే వారికి దుష్ఫలముల నిచ్చును గదా!"

— గౌతమబుద్ధుడు

జపాను

రెండవ ప్రపంచ యుద్ధసమయంలో శత్రువులు నిర్దాక్షిణ్యంగా జపానుపై బాంబులు వేసి సర్వనాశనం చేసారు. కానీ ఆ చితి నుండి అమరత్వంతో ఇతోధిక చైతన్యవంతంగా జపాను తిరిగి లేచింది.



1945 లో ప్రపంచ యుద్ధ ఫలితంగా జపానువారి వ్యాపార నౌకలు పూర్తిగా నాశనం అయిపోయాయి. జపాను ఈనాడు ప్రపంచంలో స్వంత వ్యాపార నౌకలు ఎక్కువగా కలిగిన దేశం. మొత్తం టన్నేజిలో ప్రపంచంలో మొదటి ఎనిమిది దేశాలలో జపాను ఒకటి.

జపాను రాజధాని నగరమైన టోకియో అత్యంత సుందరమైనది. ప్రపంచంలో మిక్కిలి అధిక జీవనప్రమాణంతో కూడిన నగరం. నగరంలో రైల్వేలను ఒక ప్రైవేటు సంస్థ వడుపుతూంది.

1601, 1667, మరియు 1772 లో అగ్ని ప్రమాదాలకు గురైన, 1923 లో పెద్ద భూకంపంతో కంపించిపోయిన టోకియో ఇప్పుడు కళకళలాడుతూ ఉంటుంది. అంతర్జాతీయ ప్రసిద్ధి చెందిన మిట్సుయి, మిట్సుబిషి, సుమిటోమో వంటి గొప్ప గొప్ప వ్యాపారసంస్థలు ఇక్కడ ఉన్నాయి. ప్రపంచంలో ప్రఖ్యాతి పొందిన ఆసాహి (Asahi), మెయినిచి (Maisichi) యొమియూరి (Yomiuri) వంటి వార్త పత్రికలు ఇక్కడనుండే ప్రచురింపబడుతున్నాయి.

చిలుకల శ్రవణనైపుణ్యం మిక్కిలి అధికం

చిలుకలకు శ్రవణ నైపుణ్యం అధికంగా ఉంటుంది. శత్రృవుల విమానాలు వచ్చే టప్పుడు ఆ శబ్దం విని అలారం మ్రోగించడానికి రెండవ ప్రపంచ యుద్ధసమయంలో పారిస్ (ఫ్రాన్స్) ఎఫిల్ టవర్ మీద చిలుకలను పెట్టారు.

జపానులో 53 మిలియను కార్లు

జపానులో మొత్తం 58 మిలియను కార్లు తిరుగుతున్నాయి. ఈ సంఖ్య ప్రతీ సంవత్సరం 1.5 మిలియను పెరుగుతూంది. జపాను పెద్ద పెద్ద నగరాలలో రాకపోకల రద్దీ స్తంభించి పోవడం సహజం.

—'పసిఫిక్ ఫ్రెండ్' సౌజన్యంతో

"స్వానుభూతి లేక శాస్త్రవాసనలచే సంశయం వదలదు."

జపాన్‌లో ప్రసిద్ధమైన షాపింగ్ సెంటర్ టోకియో మధ్య ఉంది. గిన్‌జా దగ్గర టోకియో ఓన్‌సెన్, స్నానాలకు (టోకియో బాత్) ప్రొద్దున ఆరు గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు తెరువబడి ఉంటుంది. ఏమీ కలపని శుభ్రమైన చన్నీటి స్నానాలు, విటమిను స్నానాలు, ఎలక్ట్రిక్



స్నానాలు ఎవరికి ఇష్టం వచ్చినవి వారు చేయవచ్చు. స్నానం అయిన తరువాత సువాసన ద్రవ్యాలు రాసుకోవచ్చు. జల్లుకోవచ్చు. సన్‌లాంప్ ట్రీట్‌మెంట్ చేసుకోవచ్చు.

టోకియో శాస్త్రీక దేవాలయంలో కన్‌ఫ్యూషియస్, బుద్ధుడు, సోక్రటీస్, కాంట్ వంటి గొప్ప గురువులు, బోధకులు, చింతనాపరుల విగ్రహాలు మిక్కిలి గంభీరంగా ఉండి సామరస్యమైన దివ్యానందాన్ని అనుభూతిని కలిగిస్తాయి.

జపానుకు ముఖ్యంగా మూడు ప్రకృతి వైపరీత్యాలవల్ల తీరని నష్టం సంభవిస్తూంటుంది. మంటలు, భూకంపాలు, వరదలు. ఇక్కడ భూకంపాల భీతివల్ల ఇళ్ళు కొయ్యతో కట్టుకుంటారు.

జపాను దేశస్థులు వట్టి కాళ్ళతో చెప్పులు లేకుండా అందంగా తీర్చిదిద్దిన ఇళ్ళలోకి ప్రవేశిస్తారు. గదిలో ప్రత్యేకంగా అల్మైరాలో అందమైన వస్తువులు, పెయింటింగులు, సెన్, పూలకుండీ మొదలైనవి ఉంచుతారు.

తనకంటే బలవంతమైన శత్రువులను ఎదుర్కోడానికి జపానువారు ప్రపంచానికి

(2వ పేజీ తరువాయి)

ఏ పరిస్థితులలో నైనాసరే తగినంత క్షమా, ఓర్పు అలవాటు చేసుకోడం, సత్యం, శౌచంతో కూడిన సౌశీల్యం, మనో గాంభీర్యంతో నిస్సంకోచంగా అనుమానం లేకుండా ప్రవర్తించడం, ద్వేషం, క్రోధం, అసూయ మొదలైనవి మనసులో లేకుండా చేసుకోడం-వల్ల లభిస్తుంది అనుభవగతమైన జ్ఞానమే సత్యమైన జ్ఞానం ఇదే ఆత్మ సాక్షాత్కారం. ఇదే దివ్యమైన అనుభూతి. ఇదే అనన్యభక్తి. ఇదే రససిద్ధి ఇది మనస్సు నిర్మలం చేసుకుంటూన్న కొద్దీ, సునిశితం చేసుకుంటూన్న కొద్దీ మరింత నిండుగా, మరింత నిష్కళంకంగా ప్రకాశిస్తుంది.

(3వ పేజీ తరువాయి)

ప్రవృద్ధి చెందడానికి తగిన ఉత్సాహంలేదు. బాల నేరస్థులను ఆదుకునేవారు బహు కొద్ది మంది. ప్రభుత్వంవారు వెంటనే తగిన శ్రద్ధ వహించి బాలనేరస్థుల ఆరోగ్యాభివృద్ధులకు, విద్యా సౌకర్యాలకు క్రొత్త విధానాలు చేపట్ట వలసిన సమయ మిది.

"తెలిసింది తక్కువైనా గ్రహించేది అధికం, కాబట్టి పురుషులకంటే స్త్రీలు ఎక్కువ వివేకవంతులు."

జూడో నేర్పారు. జపాను భాషలో హరా-కిరీ (Hara-Kiri) అంటే ఆత్మహత్య. జపాను దేశస్థుడు యుద్ధంలోగానీ, ప్రణయంలోగానీ వేరే గత్యంతరం లేక ఓటమిని అంగీకరించవలసినప్పుడు హరాకిరి (ఆత్మ హత్య) చేసుకుంటాడు.

నాట్యం, అభినయం, సంగీతం, వాద్యం వంటి లలితకళలను నేర్చినవారు గెయిషాస్ (geishas). వీరు చాలా అందమైనవారు. నైపుణ్యంగా మాట్లాడుతారు. జపాన్ భాషతో 'గి' (gei) అంటే కళ, 'షా' (Sha) అంటే వ్యక్తి, కళాకారుడు.

కిమోనో అందంగా, రీవిగా ఉండే సాంప్రదాయకమైన జపాను బట్టలు. కానీ ఇప్పుడు ఇది మెల్లిమెల్లిగా తగ్గిపోతూంది.

జపాను సందర్శించేవారికి కొన్ని జపాను మాటలను జ్ఞాపకం పెట్టుకోడం మంచిది. సయోనారా (వెడతానని ఫేర్‌వెల్ తీసుకోవడం), ఇరాష్‌హాయ్ (లోపలకు దయచేయండి), సాన్ (శ్రీ లేక శ్రీమతి) హాయ్ (అవును), లె (లేదు). మోషి (హల్లో), రికిషా (రిక్షా), యోషినామో (ఆగు, నిలువు), ఎమ్మా (యముడు)

చక్రవర్తినే దైవంగా చూసుకునే జపానీయులు రెండవ ప్రపంచ యుద్ధంలో ఓడిపోయినందుకు చక్రవర్తిని నిందించలేదు. చక్రవర్తి హిరోహిటో (ఇప్పుడు మరణించిన) జపాన్ ఓడిపోయిందని రేడియోలో ప్రకటించినప్పుడు అనేకమంది హరాకిరి చేసుకున్నారు.

యూరప్ మరియు అమెరికాలలో నెంబరు 13 అపశకునంగా విశ్వసిస్తారు. అయితే నెంబరు 4 వల్ల చెడుగలుగుతుందని జపానీయుల మూఢవిశ్వాసం.

జపాన్ సాంకేతికంగా బ్రహ్మాండమైన ప్రగతిని పొందింది. ఇప్పుడు జపానులో ఉత్పత్తి కాబడే ఎలక్ట్రానిక్ సాధనాలలో సగంపైగా ఎగుమతి అవుతున్నాయి. ఈ విధంగా జపాను విదేశీ మారకద్రవ్యాన్ని అధికంగా పొందగలుగుతూంది.

మిలటరీ చరిత్రలో మిక్కిలి పెద్ద దండయాత్ర



ఫ్రాన్స్ నార్మండీ తీరంలో జూన్ 6, 1944 లో భూమిమీద, గాలిలో, సముద్రం మీద ఒకేసారిగా జరిపిన శత్రువుల దండయాత్ర మిలటరీ చరిత్రలో మిక్కిలి పెద్ద దండయాత్ర. మొదటి మూడు రోజులు 745 నౌకలు వచ్చాయి. దీనికి సహాయంగా 1,85,000 సైన్యంతో 20 000 వాహనాలు 347 మైన్‌స్వీపర్లు పాల్గొన్నాయి. 1,087 విమానాలనుంచి 18,000 పారాట్రూపర్లు దిగారు. మొత్తం 42 దళాలకు 13,175 విమానాలు సహాయం ఉంది. ఒక నెల రోజుల సమయంలో 1,10,000 మంది సైన్యము, 2 00 000 వాహనాలు, 7,50,000 టన్నుల స్టోర్స్ సామాన్లు దిగాయి.

"సుఖ సౌభాగ్యాలతో కూడిన సంసారాలన్నీ ఒకదాన్ని ఒకటి పోలి ఉంటాయి. అవి లేని కుటుంబాలలో ఎవరి కష్టాలు వారికి తమవు."

అవీ - ఇవీ

ప్రతి కంటిలోను రెండేసి పాపలు

లియుచింగ్ అనునతను ప్రతి కంటిలోను రెండేసి పాపలతో జన్మించాడు. ఇతడు 855 A.D లో పబ్లిక్ సర్వీస్‌లో చేరి చైనా షాన్సీ ప్రావిన్స్‌కి గవర్నరుగా నియమితు డైనాడు.

* * *

భారతదేశంలో మొట్టమొదటి జెమ్ మ్యూజియం

రాజస్థాన్‌లో మిక్కిలి సుందరమైన నగరం జైపూర్‌లో భారతదేశంలో మొట్ట మొదటి జెమ్ మ్యూజియం ఏర్పాటు చేయ బడింది. 84 వివిధరకాల అమూల్య రత్నాలు ఈ మ్యూజియంలో ప్రదర్శింపబడుతున్నాయి. ప్రస్తుతం యుఎస్ఎ, ప. జర్మనీ, మరియు ఇజ్రేల్‌లో మాత్రమే జెమ్ మ్యూజియంలు ఉన్నాయి.

* * *

ఆర్కిటిక్ ప్రదేశాలకు విమాన ప్రయాణాలు

వైమానిక చరిత్రలో ప్రప్రథమంగా ప్రపంచంలో బ్రహ్మాండమైన ట్రాన్స్‌పోర్టు విమానము AN-124 'రుస్లాన్' ఇటీవల ఆర్కిటిక్ మహాసముద్రంలో గ్రహాంబెల్ ద్వీపం మీద మంచుతో కప్పబడిపోయిన ఎయిరోడ్రోమ్‌లో దిగింది సులభసాధ్యంగా ధృవప్రాంతాలకు సరకులను చేరవేయడానికి ఈ విమానం ఇప్పుడు ప్రయాణాలు చేస్తోంది.

అతి శక్తివంతమైన సోలార్ ప్లాంట్

ది యుక్రైన్ అకాడమీ అఫ్ సైన్సెస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్రాబ్లెమ్స్ అఫ్ మెటీరియల్స్ వారు సోలార్ ప్లాంట్‌ను (సౌర యంత్రం) అభివృద్ధి చేశారు. ఈ యంత్ర ములో సూర్యకిరణాలు అనేక వేల రెట్లు కేంద్రీకరింపబడి 2 మీటర్ల పెరాబోలిక్ అద్దం మీదికి ప్రసరింపబడతాయి. దీని ఫోకస్ దగ్గర లోహాలను కరిగించి ఆవిరి చేసేటంతటి ఉష్ణం 3,500 డిగ్రీల సెంటిగ్రేడు జనిస్తుంది.

'సత్యమేవ జయతే' ముండకోపనిషత్తు వాక్యం

భారతదేశపు చిహ్నంలో 'సత్యమేవ జయతే' అని నాగరి లిపిలో వ్రాయబడి ఉంటుంది. ఇది ముండకోపనిషత్తులోనిది. అధర్వణ వేదానికి సంబంధించిన ఈ ఉపనిషత్తు మొదటి ముండకములో ఆచార్య పరంపర వర్ణింపబడింది. రెండవ ముండకములో బ్రహ్మస్వరూపాన్ని వివరించి కర్మలు, కర్మ సాధనలు కూడా బ్రహ్మమునుండి ఉత్పన్నమైన వని చెప్పారు. మూడవ ముండకములో యోగసాధకులకు సత్యం, తపస్సు, సమ్యగ్జ్ఞానం మొదలైన సాధనాలు చెప్పి [illegible] ప్రశంసిస్తూ సత్యానికి విజయాన్ని [illegible] అని చెప్పబడింది.

> "తీరిక సమయాన్ని వినియోగించుకునే తీరును బట్టి వ్యక్తి సంస్కారం అర్థమవుతుంది"

శుభ్రపరచిన నీటికి సోలార్ స్టిల్

అలహాబాద్ (ఉత్తర ప్రదేశ్) లో గ్రామీణ సాంకేతికాభివృద్ధి కేంద్రంలో పరిశోధకులు శుభ్రపరచి బట్టీపట్టిన నీటిని పొందడానికి ఒక సామాన్య సోలార్ తొట్టిని అభివృద్ధిపరచారు. సౌరశక్తితో ఈ తొట్టె 4 గంటల కాలంలో 3 లీటర్ల బట్టీ పట్టిన నీటిని సిద్ధం చేస్తుంది.

* * *

ప్రప్రథమ ఈజిప్టు మహిళా పైలట్

1987 లో వ్యాపార విమానాలను నడవడానికి లైసెన్సు పొందిన మొట్టమొదటి ఈజిప్షియన్ మహిళ మిస్ దినా అల్-సావీ (Dina Al-sawi) పైలట్‌గా నియమింపబడింది. 23 సంవత్సరాల ఈ మహిళా పైలట్ 12 వ అరబ్ మహిళా పైలట్.

* * *

దోమ గ్రుడ్లను నశింపచేయడానికి బంతి పువ్వుల సెంటు

కురుక్షేత్రా యూనివర్సిటీలోని ప్రొ. ఎస్. పి. సింగ్ మరియు కొంతమంది ఇతర శాస్త్రజ్ఞులు చేరి బంతిపువ్వుల (marigold flowers) నుంచి చేసిన సెంటు నీటిలో కలిపి కొన్ని గంటలసేపు ఎండ తగలనిచ్చి వాడితే దోమ గ్రుడ్లు నశిస్తాయని నిర్ణయించారు.

* * *

ప్రపంచంలో బ్రహ్మాండమైన కారవాన్

పశ్చిమ జర్మనీ స్టుట్గార్ట్ (stuttgart) లో మొట్టమొదటి 'సంచాలక గృహం' మార్కెట్‌లో ప్రవేశపెట్టారు. ఇది వాస్తవంగా ఇల్లుకాదు ఏటవాలుగా పైకప్పు ఉండే రెండు అంతస్థుల బిడారు (caravan). ఇదే పపంచంలో మిక్కిలి పెద్ద బిడారు. దీని లోపల అమర్చే అమరికలను బట్టి దీనికి 34,000 నుండి 46,000 మార్కులు వ్యయం అవుతుంది

మధ్య ఆసియా నుంచి ఇండియాను వేరుచేస్తున్న హిమాలయా పర్వతాలు



ప్రపంచంలో హిమాలయాలు మిక్కిలి ఎత్తైన మంచుపర్వత శ్రేణి. మధ్య ఆసియా నుంచి ఇండియాను వేరుచేసే ఈ పర్వత శ్రేణిలో మిక్కిలి ఎత్తైనశిఖరాలు ఉన్నాయి. టిబెట్ నేపాల్‌ల మధ్య ఉన్న ఎవరెస్టు శిఖరం 8,848 మీటర్ల ఎత్తుగా ఉంటుంది. ఇదే ప్రపంచంలో ఎత్తైన శిఖరం. ఎవరెస్టు శిఖరానికి టిబెట్ భాషలో చోమో లుంగ్‌మా (Chomo lungma) అంటారు. ప్రపంచంలో రెండవ ఎత్తైన శిఖరం మౌంట్ గోడ్విన్ ఆస్టిన్. పాకిస్తాన్ ఆక్రమించిన కాశ్మీరులో కారాకోరమ్ పర్వతశ్రేణిలో ఉంది. దీని ఎత్తు 8,610 మీటర్లు.

'రాతి విగ్రహాన్ని పూవులతో పూజిస్తే ఫలము కలుగుతుందనే మాట సందిగ్ధము. కానీ ఒక పువ్వుకోయగానే ఒక ఫలముపోవడం నిశ్చయం.'

మిక్కిలి ఎక్కువ ఖర్చుతో కూడిన ఆఫీసు వసతి

జపాన్‌లో ఆఫీసు వసతి సౌకర్యాలు మిక్కిలి ఎక్కువ ఖర్చుతో కూడుకుని ఉంటాయి. జపాన్ ముఖ్య నగరమైన టోకియోలో ప్రపంచంలో ఆఫీసు అద్దెలకంటే చాలా ఎక్కువ. నగటున ఇక్కడ నెలకు చదరపు అడుగుకి అద్దె 112 డాలర్లు. సింగపూరులో నెలకు చదరపు అడుగుకి అద్దె 15.50 డాలర్లు.

*　　*　　*

యునైటెడ్ స్టేట్స్‌లో 3,43,777 విదేశీ విద్యార్థులు

యునైటెడ్ స్టేట్స్‌లో గత సంవత్సరం చదువుకుంటూన్న మొత్తం 3,43,777 మంది విదేశీ విద్యార్థుల్లో సగానికి సగం మంది దక్షిణ మరియు తూర్పు ఆసయాకు చెందినవారే. చిన్న దేశం మలేషియానుంచి మొత్తం 23,020 మంది విద్యార్థులు ఒకే సారి వచ్చారు.

*　　*　　*

చైనాలో మిక్కిలి పెద్ద ముత్యం తయారుచేయబడింది

చైనాలో హెయినాన్ (Hainon) ద్వీపంలో లింగ్‌షూ సముద్రపారంలో 23 మి.మీ.ల (వ్యాసం) పెద్ద ముత్యం తయారు చేసారు. ప్రస్తుతం ప్రపంచంలో లభిస్తూన్న పెద్ద ముత్యం కంటే ఇది 5 మి.మీ. లు పెద్దది.

భూమి మీద తాపం పెరగడానికి అభివృద్ధి పొందిన దేశాలే కారణం



2050 సంవత్సరం నాటికి హిందూ మహాసముద్రపు మాల్దీవులలో 2,... పగడపు దీవులు పూర్తిగా కొట్టుకుపోతాయి. అప్పటికి "హరిత గృహ ఫలితం" (Green house Effect) గా సముద్ర మట్టం పెరిగిపోతే బంగ్లాదేశ్ నుంచి 15 మిలియను మంది తమ ఇళ్ళను వదిలి వెళ్ళవలసి వస్తుంది. 21 వ శతాబ్దానికి సముద్రాలు 1 మీటరు విస్తరించుకుపోవడంవల్ల, మంచు శిఖరాలు కరిగిపోవడంవల్ల నైలు మరియు గంగానది డెల్టా ప్రదేశాలలో మిలియనుల కొద్దీ జనం నిరాశ్రయులు అవుతారు. ముఖ్యంగా అభివృద్ధి పొందిన దేశాలలో శిలాజ సంబంధమైన ఇంధనాలను (Fossil fuels) అధికంగా వాడడంవల్ల భూమిమీది తాపం పెరి[illegible] దీవి ఫలితాలే ఇవి.

— 'వరల్ వా[illegible] ...వ్యాట్, ...న్యంతో

> "వినయ సౌశీల్యములతో కూడిన ఉత్సా... సాధనను సఫలపరుస్తుంది."

శ్రీ

విటమిను ప్రాముఖ్యతను తెలియజేసిన మొదటి వ్యక్తి

మానవుని ఆరోగ్యాభివృద్ధికి ప్రోటీనులు, క్రొవ్వు పదార్థాలు, కార్బోహైడ్రేటులు మాత్రమే చాలవని ఆహారపదార్థాలలో లభించే పోషకాంశాలు (ఇప్పుడు విటమినులు అని చెప్పబడుతున్నాయి) కూడా ముఖ్యమని చెప్పిన మొదటి శాస్త్రజ్ఞుడు సర్ ఫ్రెడెరిక్ గౌలాండ్ హాప్‌కిన్స్‌కు (1861 - 1947) నెదర్‌లాండ్స్‌కు చెందిన క్రిస్టియన్ ఇజిక్ మాన్‌కు చేర్చి 1929 లో నోబెల్ బహూమానం ఇవ్వబడింది.

ప్రపంచంలో మొట్టమొదటి కమర్షియల్ మాస్‌ట్రాన్సిట్ విధానం

ప్రపంచంలో మొట్టమొదట వాహనాలను విద్యుదయస్కాంత శక్తితో ఎత్తుటకు కమర్షియల్ మాస్ ట్రాన్సిట్ విధానం పీపుల్ మూవర్ గ్రూప్ మరియు బ్రిటిషు రైలువారు వెస్ట్ మిడ్‌లాండ్ కౌంటీ కౌన్సిల్ వారితోచేరి 1984 లో బర్మింగ్ హామ్ ఎయిర్‌పోర్టులో స్థాపించారు. మాగ్‌లెవ్ (Maglev) విధానంలో డ్రైవరు (Driver) లేకుండా లీనియర్ ఇండక్షన్ మోటారుల సహాయంతో కంప్యూటర్‌తో ఇవి నిర్వహింపబడతాయి.

పోస్టాఫీసు రైల్వే

1927 లో బ్రిటనులో స్థాపింపబడిన

(మిగతా 17వ పేజీలో)

పిల్లలహక్కులు



అవగాహనతోకూడినప్రేమాభిమానాలకు,
చాలినంత పౌష్టికతకు మరియు వైద్య
సహకార సంరక్షణలకు,
ఉచిత విద్యాభ్యాసానికి, ఆటలకు, విశ్రాం
తికి కావలసిన పూర్తి అవకాశానికి
పేరు ప్రతిష్ఠలకు, జాతీయతకు,
అంగహీనులైతే ప్రత్యేక సంరక్షణకు,
ఆపత్సమయాలలో తగిన సహాయానికి,
వ్యక్తిగత శక్తిసామర్థ్యాల అభివృద్ధికి,
సమాజానికి ఉపయోగపడే సభ్యుడుగా
ఉండడానికి,
శాంతి భద్రతలతో విశ్వమానవ
భ్రాతృత్వంతో పెరగడానికి,
జాతి కుల వర్ణ లింగ విభేద లేకుండా
ఈ హక్కులను అనుభవించడానికి.

—'యునైటెడ్ నేషన్స్' సౌజన్యంతో

''ఆత్మ జ్ఞానముకంటె వేరే

విజ్ఞాన దీపిక

కుర్చీని ఈజిప్షియనులు కనిపెట్టారు

అతి ప్రాచీనమైన గృహోపకరణాలు ఏవైనా ఉంటే అవి ప్రాచీన ఈజిప్టు (ఆఫ్రికా)కు చెందినవే. ఈజిప్షియనులు మొట్టమొదట కుర్చీని కనిపెట్టారు. అందమైన నగిషీలతో అలంకరించిన కుర్చీలు, మంచాలు, బీరువాలు మొదలైనవి ఈజిప్షియన్ రాజాలకు చెందిన సమాధులలో లభించాయి. ప్రాచీన గ్రీకులు కూడా కుర్చీలను ఉపయోగించారు. వీటిలో కొన్నిటిని పూలకుండీ (vase)ల మీద చిత్రించారు. సాధారణంగా ఈ ఉపకరణాలు కొయ్యతో గాని, కంచుతోగాని చేయబడేవి. ఇవి అలంకారాలు లేకుండా సాధారణంగా తేలికగా నాజూకుగా ఉంటాయి.

ప్లూటో గ్రహం మొట్టమొదట 1930 లో తెలుసుకోబడింది

సూర్యునికి దూరాన్నుంటి తొమ్మిదవ గ్రహమైన ప్లూటోను యుఎస్ అరిజోనాలో లోవెల్ అబ్జర్వేటరీలో ఖగోళ శాస్త్రజ్ఞుడైన క్లైడ్ టాంబాగ్ (Clyde Tombaugh) 1930 లో మొట్టమొదట తెలుసుకున్నాడు. ఒక సంవత్సర కాలంలో సుమారు 40,00,000 నక్షత్రాల బింబాలను పరిశీలించి కొత్త గ్రహం ప్లూటోను కనుగొన్నాడు. ఈ గ్రహానికి పురాణాలలో ప్రసిద్ధిపొందిన 'గాడ్ అఫ్ ది అండర్ వరల్డ్' పేరు పెట్టారు.

మార్గరిన మొట్టమొదట 18[illegible] లో అభివృద్ధి చేశారు

వెన్నకు బదులుగా శాకా సంబంధమైన క్రొవ్వులు, ఉప్పు, కృత్రిమ వర్ణద్రవ్యాలు,

(మిగతా 37వ పేజీలో)

భారతీయ సినిమా గణాంక వివరాలు


దేశంలో మొత్తం స్టూడియోలు	72
దేశంలో మొత్తం లాబొరేటరీలు	32
ప్రతి సంవత్సరం సినిమాల ఉత్పత్తిమీద సగటుపెట్టుబడుల విలువ	రూ. 535 కోట్లు
దేశంలో సగటున సినిమా చూచేవారు	వారానికి 8 కోట్లు
దేశంలో మొత్తం థియేటర్లు	సుమారు 13,000
పన్నుల మూలంగా రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వాల రాబడి	ప్రతి సంవత్సరం సుమారు రూ. 800 కోట్లు
విదేశీ వినిమయం ద్వారా రాబడి	ప్రతి సంవత్సరం సుమారు రూ. 35 కోట్లు

[illegible] సౌజన్యంతో

"సంపదకి సౌఖ్యానికి సగ [illegible]."

నల్లులు

"పగటిపూట ఈగల బాధ, ముష్టివాళ్ళ బాధ ఉంటే రాత్రిపూట దోమల, నల్లులు కలిగించే ఇబ్బంది ఇంతా అంతా కాదు. ఇక పగలనక, రాత్రనక హమేషా క్షోభపెడుతుంది అగ్నిసాక్షిగా కట్టుకున్న



పెళ్ళాం" అని హాస్యంగా చెబుతారు. నల్లికి రెక్కలు ఉండవు. ఇది బల్లపరపుగా ఎరుపు ఇటుక రంగులో గుండ్రంగా ఉండే చిన్న జంతువు నల్లి ఎంత? అది కలిగించే బాధ ఎంత? ఇది పగటిపూట కనిపించదు. వెలుతురు చూడలేదు. పగలు వెచ్చగా, చెమ్మగా ఉండే ప్రదేశాలలో గోడల పగుళ్ళలో, మంచాలు, గుమ్మాల సందులలో నక్కి దాక్కుంటుంది. రాత్రి అయేటప్పటికి వేటకు బయలుదేరుతుంది. గబ గబ ప్రాకుతూ మనుష్యుల చర్మంలో పొడిచి రక్తాన్ని పీల్చేస్తుంది. సాధారణంగా పరుపుల మడతలలోను, మంచాల సందులలోను ఉంటాయి కాబట్టి వీటిని పడక నల్లులు (Bed Bugs) అంటారు.

సాధారణంగా ఈ నల్లులు మనుష్యుల శరీరం చెమటకి, వాసనకి, వెచ్చదనానికి ఆకర్షింపబడతాయి. పగటిపూట మనుష్యులను కుట్టవని కాదు నిష్పక్షపాతంగా పెద్ద పెద్ద నగరాలలో మేడలలో నివసిస్తుంది గ్రామాలలో గుడిసెలలో జీవిస్తుంది. ఎక్కడైనా సరే, ఎటువంటి ప్రదేశమైనా సరే మనిషి వాసన తగిలితే చాలు హాయిగా జీవిస్తుంది.

మొట్టమొదట మానవుడు చలికి, వేడికి తట్టుకోలేక గుహలలో వాసం ఏర్పరచుకున్నాడు. ఆ గుహలలో రక్తాన్ని పీల్చేసే గబ్బిలాయి నల్లులకు బలి (మానవుడు) అతి సులభంగా దొరికింది. వాటికి గబ్బిలాల గబ్బు కంటే ఎక్కువ కంపుకొడుతూండే మనిషి దొరికిపోయాడు. మనుష్యుని రక్తం గబ్బిలాల రక్తంకంటే మంచి రుచిగా ఉండవచ్చు. ఈ విధంగా గబ్బిలాయి నల్లులు (Bat Bugs) పడక నల్లులు (Bed Bugs) గామారాయి. ఆ తరువాత మానవుడు గుహలు వదలి ఇళ్ళు కట్టుకోవడం నేర్చుకుని ఇళ్ళలో ప్రవేశించి

(15వ పేజీ తరువాయి)

పోస్టాఫీసు రైల్వే అద్వితీయమైనది. ఇది లండన్ మీదుగా భూగర్భంలో పాడింగ్‌టన్ మరియు లివర్‌పూల్ స్ట్రీట్ స్టేషనులను కలుపుతుంది. దారిలో ఆరు ముఖ్యమైన సార్టింగ్ ఆఫీసులు కూడా ఉంటాయి. రోజుకి సుమారు 40,000 మెయిల్ సంచులు మానవ సహాయం లేకుండా రోజంతా తిరిగే ఎలక్ట్రిక్ ట్రెయిన్‌ల మీద చేరవేయబడతాయి.


"వ్యక్తిగత సౌభాగ్యాలన్నిటికంటే మంచి పనివల్ల కలిగే సుఖానుభవం అత్యధికం."

నప్పుడు మానవుడితోపాటు ఆ నల్లులు కూడా ఇళ్ళకి మారాయి. ఈ విధంగా నల్లులు మానవునితోపాటే బయలుదేరాయి.

సాధారణంగా మన ఇళ్ళలో తేడా అంతగా కనిపించని రెండు రకాల నల్లులు ఉంటాయి. సిమెక్స్ లెక్టులేరియస్ (Cimex Lectularius) అనేవి మన దేశమే కాదు విదేశాలలో కూడా కనిపిస్తుంది. సిమెక్స్ రోటుండాటస్ (Cimex rotundatus) ముఖ్యంగా దక్షిణ భారత దేశంలోను ఉంటుంది. ఈ నల్లులు పగుళ్ళలో, సందులలో గ్రుడ్లు పెడతాయి. ఇవి వారం రోజులలో పెరుగుతాయి వాటిలో నుంచి వచ్చిన పాలిపోయిన రంగులో ఉన్న చిన్న చిన్న నల్లులు మనుష్యులనుంచి రక్తాన్ని నేరుగా పీల్చి తాగుతాయి ఒక్కొక్కప్పుడు ఇవి మనుష్యుల రక్తాన్ని పీల్చి బొక్కబలిసిన పెద్ద నల్లులను కుట్టి వాటి రక్తాన్ని కూడా పీల్చేస్తాయి. పెరుగుతూన్న కొద్దీ ఇవి అయిదుసార్లు పొరవిడిచి 8 వారాలలో బాగా పెద్దవిగా తయారై లైంగిక ప్రవృత్తికి సిద్ధంగా ఉంటాయి. రక్తాన్ని పీల్చడానికి కుట్టినప్పుడు నల్లినోట్లో స్రవించే లాలాజలాన్ని మనిషి శరీరంలోకి పంపుతుంది దీనివల్ల కొద్దిగా మండుతుంది. రక్తం గడ్డ కట్టదు నల్లి నోటితో లాలాజలంతో కూడిన వల్చని రక్తాన్ని సులువుగా పీలుస్తుంది. ప్రక్క నల్లులవల్ల మానవ సంబంధమైన రోగాలు ఒకరి నుంచి ఇంకొకరికి అంటుకుంటాయనే విషయం ఇంకా నిశ్చయంగా తెలియలేదు.

—'సిఇఇ-ఎన్ఎస్ఎస్' సౌజన్యంతో

ఉత్తర అమెరికాలో మిక్కిలి ప్రాచీనమైన రాజధాని నగరం మెక్సికో




యునైటెడ్ స్టేట్స్‌కి సరిగా దక్షిణ దిక్కుగా మెక్సికో రాజధాని నగరం మెక్సికో ఉత్తర అమెరికాలో మిక్కిలి ప్రాచీనమైన రాజధాని నగరము. ఈ నగరం ఉన్నది ఉన్నట్టుగా సుమారు 1325 ల ప్రారంభమైంది. టెక్స్‌కోకో అనే సరస్సులో ఒక దీవిమీద నిర్మింపబడింది. అజ్‌టెక్స్ (Aztecs) కి ఇది రాజధానిగా ఉండేది. వారు దీనికి 'టెనోచిటిట్లాన్' (Tenochtitlan) అనే పేరు పెట్టారు. ఆనాటినుంచి ఈసరస్సు కుదించుకుపోయింది ఇది ఇప్పుడు ఆధునిక మెక్సికోనగరానికి 4 కి.మీ.ల దూరంలో ఉంది 1521 లో స్పానియార్డులు టెనోచిటిట్లాన్‌ను పూర్తిగా ధ్వంసం చేసారు. అదే ప్రదేశంలో మెక్సికో నగరం 1522 లో స్థాపించబడింది 50 000 మంది ప్రేక్షకులకు సౌకర్యంగా ఉండే ప్రపంచంలోమిక్కిలి పెద్ద బుల్‌రింగ్, 1968 లో ఒలింపిక్ క్రీడలు నిర్వహింపబడిన ఆధునిక ఒలింపిక్ స్టేడియం ఇక్కడి ముఖ్యమైన ప్రదేశాలు.

"శాస్త్ర పరంగా ఎంత ప్రగతి సాధించినా నేటి మానవుడు ... లో జీవనం సాగిస్తున్నాడు."

సుప్రసిద్ధ శాస్త్రజ్ఞులు

గెలీలియో గెలిలీ

ఇటలీలోని పీసా, పాడువా మరియు ఫ్లారెన్స్‌లో పరిశోధనలు సలిపిన 17 వ శతాబ్దపు సుప్రసిద్ధ శాస్త్రజ్ఞుడు గెలీలియో గెలిలీ. ఒక కుటుంబంలో 7 మంది సంతానంలో ఒకడైన గెలీలియో ఫిబ్రవరి 18, 1564 లో జన్మించాడు ఇతడి తండ్రి



GALILEO

విన్సెన్జి గెలిలీ ఫ్లారెంస్‌లైన్ జమీందారు. మంచి ప్రజ్ఞ, ప్రతిభ, సామర్థ్యంగల సంగీత రచయిత. గెలీలియో పాఠశాలలో సంగీతం చిత్రకళ అభ్యసించేవాడు. విజ్ఞానశాస్త్రం పట్ల ఇతడికి అభిలాష లేదు. ఇతడు సంగీతం, చిత్రకళలు అభ్యసించి జీవితం పోషించుకో లేడనే అభిప్రాయంతో తండ్రి ఇతడిని వైద్య విద్యలో ప్రవేశపెట్టాడు. ఒకరోజు గెలీలియో జామెట్రీమీద లెక్చర్ వినడం తటస్థించింది. వెంటనే తండ్రి దగ్గరకువెళ్ళి తనకు వైద్య విద్యలో అభిలాష లేదని మేథమెటిక్స్, సైన్స్ చదువుకుంటానని చెప్పాడు.

19 సంవత్సరాల వయస్సులో గెలీలియో పీసా కెథీడ్రలులో పైకప్పునుండి వ్రేలాడ దీసిన ఒక కంచుదీపము ఊగుతూంటే పరీక్షించాడు ఊపు పెద్దదైనా, చిన్నదైనా దీపం ఒకసారి అటునుంచి ఇటు ఊగడానికి పట్టే కాలం సమానం అని తన నాడితో పరీక్షించి తెలుసుకున్నాడు. దీనివల్లే కాలమానానికి లోలకం యొక్క ఉపయోగం కనిపెట్ట బడింది. కొన్ని సంవత్సరాల తరువాత సామాన్య లోలకాన్ని గడియారాలకు ఇతడు అమర్చాడు.

ఎక్కడో హాలండ్‌లో చిన్న చిన్న వస్తువులు పెద్దవిగా కనిపించే సాధనం కనుగొన్నారని విని గెలీలియో తీవ్రపరిశోధనలు చేసి దూరదర్శిని సాధనాన్ని అభివృద్ధి చేసాడు. మొట్టమొదట వస్తువులను 3 రెట్లు పెద్దవిగా చూడగలిగాడు. తరువాత 32 రెట్లు పెద్దవిగా చూడగలిగేటట్లు కనిపెట్టాడు. వెంటనే ఖగోళంలో నక్షత్రాలను దూరదర్శిని సహాయంతో చూసి అనేక పూర్వ సిద్ధాంతాలు సరికావని క్రొత్త సిద్ధాంతాలను వికటీకరించాడు.

'పెన్' అనే మాటకు మూలం

'పెన్' అనే మాట ఈక అని అర్థమిచ్చే పెన్నా (Penna) అనే పదం నుండి ఏర్పడింది. ప్రాచీన కాలంలో పెన్నులు [illegible] ఈకలతో తయారుచేయబడేవి.

తన దూరదర్శినిని ఉపయోగించి రాత్రి సమయంలో ఖగోళాన్ని పరిశీలించి మిల్కీవే (పాలపుంత)లో అనేక చిన్న చిన్న నక్షత్రాలు ఉన్నాయని, ఖగోళంలో గ్రహాలు స్వయంప్రకాశమైనవి కావని అవి సూర్య కాంతిని ప్రతిఫలింపజేస్తున్నాయని, అనేక క్రొత్త క్రొత్త నక్షత్రాలు ఉదయించి అస్తమించుటవల్ల విశ్వం సుస్థిరం కాదని, శుక్రుడు, బుధ గ్రహాలు రెండూ కూడా సూర్యుని చుట్టూ పరిభ్రమిస్తున్నాయని, సూర్యుడు అక్షం (axis) చుట్టూ తిరుగుతున్నాడని సిద్ధాంతరీకరించాడు. గురు గ్రహానికి నాలుగు పెద్ద చంద్రులు ఉన్నాయని ఇవి గురు గ్రహం చుట్టూ తిరుగుతున్నాయని శనిగ్రహానికి వలయాలు ఉన్నాయని శుక్ర గ్రహానికి కళలు ఉన్నాయని విశదీకరిస్తూ సూర్యునిలో మచ్చలు ఉన్నట్లు చెప్పాడు.

వస్తువుల చలనానికి గణితశాస్త్రం ఉపయోగించి ప్రయోగాల ద్వారా డైనమిక్స్ శాస్త్రవిభాగాన్ని నిర్ణయించాడు. ఇదే ఇతడు కనిపెట్టిన వాటిలో ముఖ్యమైనది.

చలనంలో ఉన్న వస్తువులను పరిశోధించి ఒక వస్తువు చలించినప్పుడు మరో ఆటంకం ఏర్పడి ఆగిపోయే వరకు అది ప్రయాణం చేస్తూనే ఉంటుందని తెలుసుకోగలిగాడు. ఈ ప్రిన్సిపల్ ఆఫ్ ఇనర్షియాను ఉపయోగించి గ్రహాలు తిరుగుతూండడానికి వేరే శక్తి అవసరంలేదని వివరించాడు.

ఒక బరువైన చిన్న ఇనుప గుండుని ఎత్తునుండి కిందికి వదిలినప్పుడు, తేలిక ఇనుపగుండుకంటే ఇది శీఘ్రంగా క్రిందకు దిగుతూందనే పూర్వ సిద్ధాంతాన్ని నిరాకరించాడు. వివిధ భారాలుగల రెండు ఇనుప గుళ్ళను పీసా ఏటవాలు టవరునుంచి క్రిందికి విసిరాడు. ఒక గుండు 4.5 కి.గ్రా.లు, రెండవది 0.45 కి గ్రా.లు. ఈ రెండు గుండ్లు భూమిమీద ఒకే కాలంలో చేరాయి. అంతవరకు బరువుగా ఉన్న వస్తువులు తేలికగా ఉండే వాటికన్నా త్వరగా భూమిని చేరతాయని నమ్మేవారు. కానీ ఎవ్వరూ దీనిని రుజువు చేయలేదు.

(మిగతా 21వ పేజీలో)

త్రి

ఉంటాయి

భారతీయ రైల్వేలకు మూడు రకాల లోకోమోటివ్ ఇంజనులు ఉన్నాయి. అవి (బొగ్గుమంటవల్ల నడిచే) డీజెల్ నూనె మరియు విద్యుచ్ఛక్తి. వీటిలో ఎలక్ట్రిక్ లోకోలు అతితక్కువ శక్తిని వినియోగించి

తెలుసుకున

వివేకవంతుడే. కాని

భీష్ముడు - మహాభారతంలో మరపురాని పాత్ర

ఎస్. కృష్ణమాచార్యులు

పంచమవేదమైన మహాభారతం సర్వ జనాదరణ పాత్రమైన ఉద్గ్రంథంగా ప్రపంచ ప్రఖ్యాతి పొందింది. భారతవంశ రాజుల



చరిత్రను చెప్పే భారతం భగవద్గీతా భూయిష్టమై ధర్మార్థకామమోక్షాలకు సాధనమై "జయ" అనిపించుకుంది. పూర్వం జరిగిన కథాక్రమంతో కూడిన జయ ఇతిహాసమైంది. ఇతిహాసం వేదతుల్యమై వేదార్థ బోధకంతో "సంహితం" అయింది.

ఇట్టి మహాభారతంలో కృష్ణార్జునుల తరువాత చెప్పుకోదగిన గొప్ప వీరుడైన భీష్ముడు కులీనుడు, ధర్మశీలి, అసమాన్య పరాక్రమవంతుడు. మహాభారతంలో గొప్ప స్నేహితుడుగా, గొప్ప ఉపదేశకుడుగా, గొప్ప వీరుడుగా వ్యాసులవారు తీర్చిదిద్దిన పాత్ర. గుణదోష వివర్జితుడై అన్ని పరిస్థితులలోను, సుఖదుఃఖాలు, లాభనష్టాలువంటి ద్వంద్వాలకు అతీతుడై, భగవతాదర్శాలకు మారదర్శకుడై నిలచిన మహాత్ముడు భీష్ముడు ద్రోణునివలె విలువిద్యయందు ఆరితేరిన నిపుణుడు. భీష్ముడు చిన్నతనంలోనే గంగా నదిపై అస్త్రములతో వారధిని నిర్మించి తండ్రి శంతనునికి విస్మయం కలిగించిన మేధావి.

దాశరాజు కూతురైన సత్యవతిని ప్రేమించి దాశరాజు షరతులకు అంగీకరించలేక, మోహంతో కృంగి కృశించిపోయిన తండ్రిని చూచి భీష్ముడు సింహాసనంపై హక్కులను వదలుకోవడమేగాక,

(20వ పేజీ తరువాయి)

ఆనాడు విశ్వాంతరాళానికి భూమి కేంద్రమని, సూర్యుడు చంద్రుడు, నక్షత్రాలు భూమిచుట్టూ తిరుగుతున్నాయని విశ్వసించారు. సౌరకుటుంబానికి సూర్యుడే కేంద్రమనే గెలీలియో చెప్పినప్పుడు ఎందరో ఆగ్రహించారు. రోమ్‌లో పాపల్ పాలెస్‌కు పిలిపించి అక్కడ తన సిద్ధాంతాలు తప్పని ఒప్పుకోమని గెలీలియోకి ఒత్తిడి కల్గించారు. వృద్ధుడైన గెలీలియో లేచి 'భూమి సూర్యుని చుట్టూ తిరగడం మానదు' అని చెప్పి వెళ్ళిపోయాడు. ఆనాటినుంచీ గెలీలియో ఒంటరిగా జీవించాడు. ఆమరణాంతం పరిశోధనలను కొనసాగించాడు.

గెలీలియో జనవరి 8, 1642 లో మరణించాడు నేటి ఖగోళ శాస్త్రజ్ఞులకు గెలీలియో సిద్ధాంతం మార్గదర్శకమైంది

"కోరికలు తీరడంవల్ల మనిషికి సుఖశాంతులు ఉండవు.
కోరికలు లేని మనస్సుతో మానవుడు సుఖమును పొందగలడు.
-మాస్టర్ ఇ. కె.

కవితాంపెల [illegible]
చేసి [illegible]
ఆనందంగో [illegible] చాడు.
కుమారుని రాజ్యానికి [illegible] స్వచ్ఛా
మరణం కలిగేటట్టు అతనికి వరం ఇచ్చాడు.

ఆమరణాంతం బ్రహ్మచారిగా ఉంటానని చేసిన ఈ ప్రతిజ్ఞవల్లే భీష్ముడనే పేరు ఇతడికి సార్థకమైంది. సవతి తల్లి సత్యవతి సంతతిని పోగొట్టుకుని [illegible] దుఃఖించి వంశాభివృద్ధికి భీష్ముని వివాహం చేసుకోమని అనేక విధాల ప్రతిమాలుతుంది. ప్రకృతిలో సూర్యుడు తన ప్రకాశాన్ని పోగొట్టుకున్నా, అగ్ని కాల్చకపోయినా, భగవంతుడు తన ధర్మాన్ని విడనాడినా తను మాత్రం తన ప్రతిజ్ఞను వీడనని, ఇచ్చిన మాటను తప్పనని భీష్ముడు ప్రతిజ్ఞచేశాడు. తన మరణ రహస్యాన్ని యుద్ధంలో శత్రువులకు తెలియనీ వీరుడు చరిత్రలో ఉండడు. యుద్ధంలో తనకు శిఖండి ఎదురైతే వెంటనే అస్త్ర సన్యాసం చేస్తానని యుధిష్ఠిరునితో తన మరణ రహస్యం చెప్పాడు. మహాజ్ఞాని అయిన భీష్ముడు దైవ సంకల్పాన్ని గ్రహించి దానికి పూర్తిగా లొంగిపోయాడు.

ఈ ప్రపంచంలో తనకు తావులేదని ధార్మిక బద్ధుడైన భీష్ముడు తలచాడు. ధర్మ విరుద్ధంగా భారత యుద్ధం పరిణమిస్తుందని, జాను ఓడిపోవటం నిశ్చయమని భీష్ముడు దుర్యోధనునితో పలుమార్లు చెప్పాడు.

కురుక్షేత్ర యుద్ధానంతరం, పదవరోజున భీష్ముని మరణాన్ని వ్యాసులవారు వర్ణించారు. యుద్ధభూమిలో భీష్ముడు వంటి నిండా బాణాలు గ్రుచ్చుకున్నాయి. రథంమీద నుంచి క్రిందికి జారిగాడు. దేవతలు భక్తితో చేతులు [illegible] పీడోక్కలను తెలుపు [illegible] సున్నారు కౌరవులు పాండవులు యుద్ధం [illegible] చూస్తూ చేరారు. భీష్ముని వ్యక్తిత్వం అత్యంత ఆదర్శమైనది.

మొసళ్ళను దొంగచాటుగా చంపుతున్నారు



భారతదేశంలో మొసళ్ళను దొంగచాటుగా చంపడం అతి దారుణం. వాడిగల ఇనుప కొక్కాలు గ్రుచ్చిన పెద్దపెద్ద మాంసపు ముక్కలు నదులలో వదేస్తారు. మాంసపు ముక్కలను మ్రింగిన మొసలి గొంతుకలో ఇనుప కొక్కాలు గ్రుచ్చుకుంటాయి. చిక్కుడి బాధతో మెల్లిగా మరణిస్తుంది. వేటగాళ్ళు తుపాకీ ప్రేల్చి చంపితే వాటి చర్మానికి దెబ్బ తగులుతుంది. వీటి చర్మాలకి దెబ్బ తగలకుండా జాగ్రత్తగా చంపి విదేశాలకు రహస్యంగా ఎగుమతి చే[illegible] భాగ్యవంతులైన స్త్రీలకు [illegible] [illegible] చేస్తారు.

— [illegible]

సంజీవ్ ఒన్శాల్

ఆటోగ్రాఫుల సేకరణ ఒక అమూల్యమైన హాబీ. భారతదేశంలో ఇది ఎప్పుడు ప్రారంభింపబడిందో చెప్పలేం కానీ అమెరికాలో 50,00,000 మందికి పైగా ఎంతోమంది ఆటోగ్రాఫులను సేకరిస్తారు.



SHAKE SPEARE

ఈ ఆటోగ్రాఫుల సేకరణ ప్రపంచంలో, మిక్కిలి విలాసవంతమైన ఒక ఉత్తమ హాబీ. సుమారు 3100 బి సి లో బాబిలోనియాలో ఒక వర్తకుని సంతకం ఒక రాతి పలక మీద చెక్కబడి ఉంది. వెనుక ప్రక్క ఒక దీవెన చెక్కబడింది. ఇదే ప్రపంచంలో అతి ప్రాచీనమైన ఆటోగ్రాఫు. ఇది ఇప్పుడు బ్రిటిషు మ్యూజియంలో భద్రపరచి ఉంచారు.

అపురూపమైన చారిత్రక ప్రసిద్ధి, సేకరించే అవశ్యకతనుబట్టి దీనికి విలువ ఏర్పడుతుంది. విడిగా ఉండే ఆటోగ్రాఫ్ కంటే ఉత్తరాలు లేక డాక్యుమెంట్లమీద ఉన్న ఆటోగ్రాఫులకు గిరాకీ ఎక్కువ. వాటికి మంచి విలువ లభిస్తుంది. ఉదాహరణకి కొలంబస్ ఆటోగ్రాఫు విడిగా ఉన్నదైతే దాని విలువ 3,000 డాలర్లు. ఉత్తరం మీద ఉంటే 25,000 డాలర్లు అదే డాకుమెంట్ మీద ఉంటే 50,000 డాలర్ల విలువ చేస్తుంది.

కంప్యూటర్ సహాయంతో సామానుల నియంత్రణ

హీత్రో ఎయిర్ పోర్టులో ది లండన్ ఎయిర్ పోర్టు కార్గో ఎలక్ట్రానిక్ డాటా ప్రోసెసింగ్ స్కీము (LACES) 1971 లో పూర్తిగా పనిచేయడం మొదలుపెట్టింది. దిగుమతయే సామానులను కంప్యూటర్ తో నియంత్రించడం బ్రిటన్ మొట్టమొదట ప్రారంభించింది

భారతదేశంలో 2,28,500 గ్రామ పంచాయితీలు ఉన్నాయి

గ్రామాలలో నివసించేవారికి బాధ్యతలు కల్పించి పంచాయితీల ద్వారా దానికి తగిన అధికారం గ్రామాభివృద్ధికి దోహదం కలిగించడమే పంచాయితీ రాజ్యంయొక్క ముఖ్య ఆశయం. భారత దేశంలో నివసించే మొత్తం జనాభాకి దేశం అంతటా 2,28 పంచాయితీలు ఉన్నాయి

ఈజిప్టుకు చెందిన 4000 సంవత్సరాల నాటి వ్రాతసంతకాలు వ్యాపారస్థులు అమ్ముతారు. వాటిలో కొన్ని మాత్రమే 1000 డాలర్లు విలువగలవి ఉన్నాయి. బాబిలోనియాకి సంబంధించిన సంతకాలతో గల రాతి



COLUMBUS

పలకలు కేవలం 10 డాలర్లు మాత్రమే. షేక్స్పియర్ సంతకం ఉన్న ఒక డాకుమెంట్ విలువ 1,00 000 డాలర్లు.

ఆటోగ్రాఫులను సేకరించే వారి ప్రత్యేక అభిలాష, అభిరుచి వారి వారి సేకరణలవల్ల తెలుస్తుంది. అమెరికా ప్రెసిడెంటు ఫ్రాంక్లిన్ రూజువెల్టుకి నౌకాసంబంధమైన విషయాలంటే చాలా అభిరుచి. అందుకే అతడు అమెరికన్ నావల్ ఆటోగ్రాఫులను సేకరించాడు. సుప్రసిద్ధ శాస్త్రజ్ఞులు, కొత్త వాటిని కనిపెట్టిన పరిశోధకులు, గొప్ప గొప్ప రచయితలు, నటులు, క్రీడాకారులు, నాయకులు మొదలైనవారి ఆటోగ్రాఫులకు చాలామంది ఎదురుచూస్తుంటారు. బ్రిటను ప్రధానమంత్రి విన్స్టన్ చర్చిల్ తన రాజ్యంలో పలువురు రాజకీయవేత్తల సంతకాలను సేకరించాడు.

క్విజ్ జవాబులు :

1. హెల్సింకి, 2. దక్షిణ అమెరికా, 3. డా. అవిబిపెంట్, 4. ది ద్యూరాండ్, 5. టూప్, 6. పెన్ నేమ్, 7. ఆరిప్, 8. ఊపిరి తీసుకోడానికి కావలసినంత ప్రాణవాయువు లభించదు.

తెలివికి పరీక్ష జవాబులు

: 1 బెల్జియం (మిగిలినవన్నీ ఆసియా దేశాలు); 2 2263 (మిగిలిన మూడింటిలో లాగ దీనిలో 4 అంకె లేదు); 3. (ఎ) విత్త కొద్దీ విభవము, విద్య కొద్దీ వినయ (బి) తిగ్గ వంగనిది మానై వంగునా 4. తిరుపతి 5. (ఎ) ఉపహరించింది, (బి ప్రయత్నం చేస్తూనే ఉన్నాను, 6. కుమార్తె, 7. తడి గుడ్డతో గొంతు కోయు, 'తగని' ఇది నిండుతనాన్ని సూచిస్తుంది, తగదు, కూడదు అని వారిస్తుంది కూడా (తగని శక్తి, తగని కోపం)

...యలు


ప్రవర్తనము (ఎ), చెడు నడవడి 2. దారము (ఎ), ఉప్పు (బి), చెవి ...ణము (సి), గుంపు (డి); 3. (ఎ) సామర్థ్యము (బి), ... మనోజ్ఞము (డి); 4. ... ...డు (బి), వట ... (డి); 5. భోగము ... గుర (...

'అవస్థానుగుణంగా జీవులకు ప్రకృతియందలి వస్తువులు సుఖమునో, దుఃఖమున... ...టం సహజము.'

నేత్రదానం

డా. ఎస్. ఎస్. బద్రీనాథ్

శస్త్రవైద్యంలో ముఖ్యంగా కళ్ళ దానము, కళ్ళలో 'కాచ బింబారోపణ' అంటే కార్నియా ట్రాన్స్ ప్లాంటేషన్ క్రొత్త పోకడలు. మానవ శరీరంలో మొట్టమొదట కన్నే విజయవంతంగా ట్రాన్స్ ప్లాంట్



చేయబడింది. దీని తరువాతే వివిధ అంగాల ట్రాన్స్ ప్లాంటేషన్ ప్రారంభమైంది.

జీవించి ఉండగా ఒకరు తమ కళ్ళను పత్రపూర్వకంగా వ్రాసి ఇవ్వవచ్చు. ఒకరు తమ మరణానంతరం తమ కళ్ళను దానం చేయడానికి నిశ్చయించుకున్నా స్నేహితులు, బంధువులు అతని మరణానంతరం దీనిని సక్రమంగా చేయడానికి తోడ్పడాలి. బంధువులు, ఇతర ఆప్తులు వెంటనే దగ్గరలో ఉన్న ఐ బాంక్ వారికి తెలియజేయాలి. మరణానంతరం ఆరుగంటల లోపలే కళ్ళను తీయాలి.

కళ్ళ ట్రాన్స్ ప్లాంటేషన్ గురించి గమనించవలసిన కొన్ని ముఖ్య విషయాలు: ఎవరైనా తమ కళ్ళను ఐ బాంక్‌కి దానం చేయవచ్చు కంటిలో కార్నియా అనే భాగమే ట్రాన్స్ ప్లాంట్ చేయబడుతుంది. ఇది మీ రిస్ట్‌వాచికి ఉండే వాచి గ్లాసువంటి పారదర్శకమైన పొర. కార్నియా ద్వారా కాంతికిరణాలు కంటి వెనుకభాగం రెటీనా పొరమీద కేంద్రీకృతం అవుతాయి. అప్పుడు మెదడుకి వస్తుజ్ఞానం కలుగుతుంది. పారదర్శకమైన కార్నియా అనేక కారణాలవల్ల మందమై (దళసరెక్కి) వెలుగును చొరనీయనప్పుడు (opaque) వెలుగు కంటి వెనుకభాగంమీద పడదు వెలుగును ఆటంకపరుస్తుంది రెటీనా తెరమీద బింబం పడదు. కాబట్టి అది మెదడుకి పంపబడదు. దృష్టిజ్ఞానం ఉండదు. కళ్ళు కనిపించవు.

వంశపారంపర్యంగా వచ్చే రోగంవల్లగానీ, అపాయంవల్లగానీ, అంటురోగంవల్లగానీ కార్నియా నశించి పారదర్శకత్వం పోయినప్పుడు బింబాలు కంటి వెనుకపొర

అగ్నిపర్వతం శిథిలం చేసిన

ఏజియన్ సముద్రంలో థిరా అగ్నిపర్వతం 1470 బి.సి.లో విస్ఫోటనం చెందింది. దీనివల్ల మధ్యధరా సముద్రంలో 80 మైళ్ళకు అవల 165 అడుగుల ఎత్తున లేచిన ఉప్పెన తీవ్రతకు గ్రీసులో పెద్ద ద్వీపమైన క్రీటు నాగరికత పూ నాశనం అయింది.

'భిన్నత్వంలో బహు రూపంగా ప్రతిబింబించే ఏకత్వాన్ని ప్రేమించగలిగినప్పుడు నిరాశ ఉండదు.'

మీద పడవు. అటువంటి చెడిపోయిన కార్నియాను తీసివేసి తేటగాను, పారదర్శకంగాను, ఆరోగ్యవంతంగాను ఉండే కార్నియాను పెడతారు.

సాధారణంగా 80 సంవత్సరాల వృద్ధుల యొక్క కార్నియాలు, చిన్న వయస్సులో ఉన్న వారియొక్క పెరగని కార్నియాలు



ట్రాన్స్‌ప్లాంటేషన్‌కి పనికిరాదు. కార్నియా వెనుకతట్టున ఉండే ఎండోథీరియల్ కణాల (Endotherial cells) వల్ల కార్నియా ఎప్పుడూ తడి లేకుండా పొడిగానే ఉంటుంది. వృద్ధాప్యం సమీపిస్తున్న కొద్దీ కార్నియా వెనుక ఉండే కణాలు అంటే ఎండోథీరియల్ కణాలకు సామర్థ్యం తగ్గిపోతుంది. కార్నియాను పొడిగా ఉంచగల శక్తి తగ్గిపోతుంది. కాబట్టి ముసలితనంలో కార్నియా శక్తి తగ్గిపోతుంది. అటువంటి కార్నియాలు ట్రాన్స్ ప్లాంట్ చేసే కళ్ళకు పనికిరావు.

రాబీస్, కామెర్లు వంటి అంటురోగాలతో మరణించినవారి కళ్ళను ట్రాన్స్ ప్లాంట్ చేస్తే గ్రహీతకు వారి రాబీస్ లేక కామెర్లు రోగం వచ్చే అవకాశం ఉంటుంది.

మరణించిన వెంటనే మరణించినవారి కంటి రెప్పలను మూసి పెట్టి రెప్పలమీద తడిగా ఉండే చల్లని దూదిని పెట్టాలి. ఇలా పెట్టడంవల్ల కళ్ళు అంగీకారయోగ్యమైన స్థితిలో ఉపయోగానికి వీలుగా ఉంటాయి. వర్తమానం అందిన వెంటనే ఐ బాంక్ వాళ్ళు వచ్చి 20 నిమిషాలలోగా కళ్ళను తీసేస్తారు. కళ్ళు తీయడం చాలా నాజూకుగా ఉంటుంది. అంగవైకల్యం ఎంత మాత్రం ఉండదు

కళ్ళు పైకి తీసిన తరువాత వైద్యులు వాటిని "మోయిస్ట్ చాంబర్" (Moist Chamber) అనేదాంట్లో పెట్టి జాగ్రత్తగా స్టైరోఫోమ్ పెట్టెలో ఐ బాంకుకు తీసుకువెడతారు. వీటిని రిఫ్రిజిరేటర్లలో భద్రపరుస్తారు. వీటిని రెండురోజులలో ట్రాన్స్‌ప్లాంట్ చేయడానికి ఉపయోగించాలి. శస్త్రవైద్యుడు ఐ బాంక్‌లో ఎండోథీరియల్ మైక్రోస్కోపు క్రింద వీటిని పరీక్షించి కార్నియాల మంచి చెడ్డలను నిర్ణయిస్తాడు.

ఈ కళ్ళు 4 లేక 5 రోజులవరకు చెడిపోకుండా ఉంచడానికి ప్రత్యేకమైన రక్షణ సదుపాయాలు కూడా ఉన్నాయి ఇంకా కొన్ని నవీన పద్ధతులను ఉపయోగించి

'డెడ్‌సీ'లో మనిషి తేలతాడు

పశ్చిమ ఆసియాలో జోర్డాన్ - ఇజ్రాయిల్ సరిహద్దులో 'డెడ్‌సీ' ఉప్పు నీటి సరస్సులో నీరు మనిషి తేలిపోయేటంత ఉప్పగా ఉంటుంది.

"అద్వైత సిద్ధిలో అనుభవించేవారూ ఉండరు, అనుభవించబడేవారూ ఉండరు."

కళ్ళను నెలరోజులదాకా కూడా చెడిపోకుండా భద్రపరుస్తారు కానీ మన దేశంలో కళ్ళు ఐ బాంకు చేరినవెంటనే ఆ రోజే ఉపయోగించేస్తారు.

కార్నియల్ శస్త్రచికిత్స చరిత్ర చాలా వింతగా ఉంటుంది. ఒకప్పుడు బిగ్గర్ అనే బిటిష్ దేశస్థుడు పశ్చిమ ఆసియాలో మిడిల్ ఈస్ట్ మీదుగా ప్రయాణం చేస్తూ ంటే అరబ్బులు అతడిని చెరలో పెట్టారు. ఇతడు చెరసాలలో ఉండగా గాజెల్ (gazelle) అనే ఒక రకమైన లేడిని పెంచేవాడు. దీనికి కంట్లో కార్నియా చెడిపోయి కాంతి నిరోధకం అవడంచేత అది చూడలేక పోయేది. అది చూచి అతడికి ఎంతో జాలి కలిగింది. అతడు ఇంకో గాజెల్‌ని పట్టుకుని దాని కార్నియా తీసి తన పెంపుడు గాజెల్‌కు కార్నియల్ ట్రాన్స్ ప్లాంట్ చేశాడు.

భారతదేశంలో డా. ఆర్. పి. దండా మరియు డా. కాలెవార్ అనే ఇద్దరు సుప్రసిద్ధ కంటి వైద్యులు ఇండోర్‌లో కార్నియా ట్రాన్స్ ప్లాంట్ వైద్యం ప్రారంభించారు. వీరు వేలకొద్దీ శస్త్రచికిత్సలు చేసి, పరిశోధనలు చేసి కార్నియా ట్రాన్స్ ప్లాంటేషన్ శస్త్రవైద్యంమీద అపురూపమైన గ్రంథాలు ప్రకటించారు. కార్నియల్ ట్రాన్స్‌ప్లాంట్ ఒక మనిషి నుంచి మరో మనిషికి జరుగుతుంది. కాబట్టి దీనిని హోమోలోగస్ గ్రాఫ్ట్ (Homologous graft) అంటారు.

కార్నియా 0.5 మిల్లీమీటరు దళసరిగా ఉంటుంది. కార్నియా పూర్తి దళసరితో పెట్టుకోవచ్చు లేక దళసరి తగ్గించి పలచని కార్నియా కూడా పెట్టవచ్చు. కార్నియా ట్రాన్స్ ప్లాంటేషన్ నూటికి 90 పాళ్ళు విజయవంతం అవుతూంది.

1986 లో దేశమంతటా సుమారు 1200 కార్నియల్ ట్రాన్స్‌ప్లాంటేషనులు జరిగాయి. ఇదే కాలావధిలో యునైటెడ్ స్టేట్స్‌లో 28 000 కార్నియల్ ట్రాన్స్‌ప్లాంటేషనులు జరిగాయి. 1986 లో భారతదేశంలో 6 000 కళ్ళు యునైటెడ్ స్టేట్స్‌లో 60 000 కళ్ళు సేకరింపబడ్డాయి. ఇప్పుడు భారతదేశంలో 2.6 మిలియనుమంది కార్నియా చెడిపోయి గ్రుడ్డివారుగా ఉన్నారు. వీరందరికీ కార్నియా మార్చిపెట్టడం అవసరం. మరణించిన వారి రెండు కళ్లూ దానంచేస్తే ఒక్కొక్కరికి ఒక్కొక్క కన్నైనా ట్రాన్స్‌ప్లాంట్ చేసి ఇద్దరికి దృష్టి సౌభాగ్యం కలిగించవచ్చు.

—'విజిల్' సౌజన్యంతో

52 శాతం పాల ఉత్పాదన గేదెల నుండి లభిస్తూంది

1986_87 లో మొత్తం భారతదేశం పాల ఉత్పత్తిలో 22.8 మిలియను టన్నులు లేక 52 శాతం పాలు గేదెల నుండి లభించినవి. 19.8 మిలియను టన్నులు లేక 45 శాతం ఆవుల నుండి లభించింది. 1.2 మిలియను టన్నులు లేక 0.3 శాతం పాలు మేకల నుండి లభించినవి.


—'డైరీ ఇండియా 1987' సౌజన్యంతో

''దయగల హృదయమే దైవమందిరం,

గ్వాలియర్ కోట

రాఘవేంద్రరావు

మన్‌మందిర్‌ను తోమర్ చక్రవర్తి మాన్‌సింగ్ (1486 - 1516) గ్వాలియర్ కోట తూర్పు ప్రహరీగా బ్రహ్మాండమైన ఆరు బురుజులతో నిర్మించాడు. ఈ సుందరమైన కోటను చూసి బ్రిటిష్ కళా చరిత్రకారుడు డా. ఎర్నెస్ట్ బి హావెల్ 'హైందవ శిల్పకళా వైభవానికి అపూర్వమైన నిదర్శనం' అని వర్ణించాడు.



GWALIOR FORT

మన్‌మందిర్‌లో రెండు భూగర్భవాసాలు, ఒకప్పుడు మాన్‌సింగ్‌కి ఎయిర్‌కండిషన్డ్ గదులుగా ఉండేవి. ఇవే తరువాత మొగలాయీలు గ్వాలియర్ కోటను రాజకీయ చెరసాలగా మార్చినప్పుడు చీకటి కొట్టుగా రూపొందాయి.

ఒకప్పుడు గ్వాలిపా అనే హైందవ భక్తుడు ఒక పవిత్రమైన చెరువులో నీటిని ఇచ్చి సూరజ్‌సేన్ అనే సైనికాధికారికి కుష్ఠురోగాన్ని కుదిర్చాడు. ఈ భక్తుని పేరు నుంచే ఈ గ్వాలియర్ పేరు ఏర్పడింది. ఇప్పుడు గ్వాలిపా మందిరం ఉండే చోట సూరాజ్‌కుండ్ దగ్గర ఒక మసీదు ఏర్పడింది. ఈ సూరజ్‌కుండ్‌లో నీరే అద్భుతమైన ఔషధంగా పనిచేసి కుష్ఠురోగాన్ని నివారించింది అని ప్రజల విశ్వాసం.

సూరజ్‌సేన్, సుహాన్ పాల్ అనే పేరుతో గ్వాలియర్‌ని 200 సంవత్సరాలు పాలించిన కాచ్‌వాహా వంశాన్ని స్థాపించాడు. 1398లో బీర్‌సింగ్‌దేవ్ తోమర్ వంశాన్ని స్థాపించాడు. తోమర్ వంశపు రాజులలో ముఖ్యుడైన మాన్‌సింగ్ తన అందమైన భార్య గుజార్ రాణి మృగ్నాయిని పేరుమీద

ప్రపంచంలో మిక్కిలి పెద్ద ప్రొపెల్లరు

జపాన్ క్యూషూ (Kyushu)లో మిత్సుబిషి హెవీ ఇండస్ట్రీస్ లిమిటెడ్ వారి నాగసాకి ఓడరేవులో 11 మీటర్ల వ్యాసం మరియు 80 టన్నుల భారం గల ప్రపంచంలో మిక్కిలి పెద్ద ప్రొపెల్లరు నిర్మాణం డిసెంబరు 16, 1987న పూర్తి కావింపబడింది. ఇది తరువాత [illegible] మారు అనే 258,000 టన్నుల ట్యాంకర్ మీద పెట్టబడింది. ఈ ప్రొపెల్లరుకి నిమిషానికి 80 చుట్లు తిరిగే శక్తి ఉంది. దీనివల్ల ఇంధనం చాలా ఆదా అవుతుంది.

'[illegible] ఫ్రెండ్' సౌజన్యంతో

''పుస్తకాలలో ఔచిత్యాన్ని గ్రహించగలిగే పాఠకులున్నప్పుడు ఉత్తమ సాహితీసృష్టికి సరియైన అవకాశాలు లభిస్తాయి.''

సుందరమైన గుజారి మహల్ నిర్మించాడు. ఈమె కళలను - ముఖ్యంగా సంగీతాన్ని - పోషించిన మహారాణి.

గ్వాలియర్ చారిత్రకంగా వ్యూహాత్మకమైన ప్రదేశంగా నిలిచింది. ఢిల్లీకి దక్షిణకు్కగా 320 కి.మీ.ల దూరంలో ఉంటూ శ్చిమ దిక్కు సముద్రపు రేవు పట్టణాలకు సాంప్రదాయక మార్గాలను స్వాధీనంలో ంచుకుంది. 12వ శతాబ్దం నుంచి అనేక ంశాలు దీనిని పాలించాయి.

1526 లో మొగలాయీలు గ్వాలియర్‌ని వశం చేసుకున్న తరువాత జహంగీర్, షాజహాన్‌లు వారి వారి కోటలను నిర్మించారు. చదునైన ఈ కొండ ప్రదేశంలో అనేక హిందూ దేవాలయాలు, జైన గుహలు, మసీదులు, ఒక గురుద్వారము, ఆరుకోటలు ఉన్నాయి

1784 లో మహారాష్ట్రులు దీనిని స్వాధీనం చేసుకున్నారు. తిరిగి 1857 లో ఝాన్సీ రాణి లక్ష్మీబాయి, తాత్యాతోపే నాయకత్వంలో ఇక్కడ స్వాతంత్ర్యానికి తీవ్రమైన పోరాటం జరిపింది బ్రిటిష్ సేనాధిపతి సర్‌హ్యూగ్ రోజ్‌ను ఎదిరించి పోరాటం సలిపారు. బ్రిటిషు సైనికులతో చివరి వరకు పోరాడి తన శౌర్యమును లోకమునకు చాటిన రాణీలక్ష్మీబాయి స్మారక చిహ్నం మహారాణా జయవిలాస్ భవనానికి దగ్గరగా ఉంది.

చతుర్భుజ మందిర్, శాస్ - బహూదేవాలయం, తెలీ-కా మందిర్, గుజారీ మహల్ మొదలైనవి ఇంకా ఇక్కడ దర్శింపదగిన ముఖ్య ప్రదేశాలు.

విజయానికి మెట్లు



LOUIS PASTEUR

తెలివిగల ధైర్యవంతుడు మార్గంలో నిరోధాలను విజయసాధనకు మెట్లుగా చేసుకుంటాడు. ధైర్యంలేని పిరికి వారు అడుగుతప్పి పడిపోతూంటారు.

లూయీ పాశ్చర్‌కి 46 వ సం॥రం వయస్సులో పక్షవాతం వచ్చింది. జీవితం నిరర్థకం అనిపించింది. కానీ ఈ దుర్దశ న తరువాత 27 సంవత్సరాల పాటు పాశ్చర్ ప్రపంచంలో మానవుని దుఃఖనివృత్తికి మార్గాన్ని అన్వేషిస్తూ ముందుముందుకు సాగాడు క్షయరోగ నిరోధక సిద్ధాంతాలను ధృవపరచాడు.

రాబర్ట్ ష్యూమన్ చేతి మధ్య ్రవ పక్షవాతం వచ్చింది. ప్ర వాద్యకారుడుగా

ప్రఖ్యాతచకితులైనారు.

కంటిచూపు నిర్దోషంగా లేని ఇంగ్లీషు భాషలో ప్రఖ్యాతి పొందలేదు మిల్టన్

'గొడ్డంటు నరికిన మ్రోడైనా చిగురించునుగాని మాటలచే విరిగిన మనస్సు కుదుటబడ నేరదు.'

నిజాలు - నిదర్శనాలు

భారతదేశంలో జీడిపప్పు ఉత్పాదన

భారతదేశంలో పచ్చి జీడిపప్పు ఉత్పాదన సంవత్సరానికి సుమారు 2 లక్షల టన్నులు, దిగుమతులు 40,000 మొదలు 45,000



టన్నులు. శుద్ధిచేయబడిన జీడిపప్పు 35,000 మొదలు 40,000 టన్నులు వివిధ దేశాలకు ఎగుమతి చేస్తూ సాలీనా రూ. 325 కోట్లు విదేశీ వినిమయ లాభాలను గణిస్తూంది.

* * *

నీటిపారుదల భూములు 31.50 మిలియను హెక్టేరులు పెరిగాయి

ఇటీవల లభ్యమయ్యే భూ వినియోగ గణాంకాలను బట్టి భారతదేశంలో నీటిపారుదల సౌకర్యం గల భూములు 1950-51 మరియు 1984-85 సంవత్సరాల మధ్య 31.50 మిలియను హెక్టేరులు పెరిగింది. దీనికి అనుగుణంగా పంట పండింపబడిన ప్రదేశాల పెరుగుదల సుమారు 4.07 మిలియను హెక్టేరులు.

* * *

భారతీయ రైలు మార్గాలలో ఇంకా 6,000 స్టీము ఇంజనులు నడుస్తున్నాయి

భారతదేశపు రైలుమార్గాలలో ఇంకా 6,000 స్టీము ఇంజనులు నడుస్తున్నాయి. మొత్తం 10,150 బళ్ళలో 2,900 డీసెల్ ఇంజన్లు, 1,250 ఎలక్ట్రిక్ లోకోలు.

* * *

1988 లో 4 మిలియను బ్లాక్ అండ్ వైట్ టివిసెట్లు అమ్మబడ్డాయి:

1988 సం.లో వినియోగమైన రంగు మరియు బ్లాక్ అండ్ వైట్ టివి సెట్లు వరుసగా 1.5 మిలియను మరియు నాలుగు మిలియను.

* * *

భారతదేశపు పసుపు ఉత్పాదన మరియు ఎగుమతి అత్యధికం:

ప్రపంచంలో అత్యధికంగా పసుపు ఉత్పాదించి, ఎగుమతి చేసే దేశం భారత

"రానున్న రేపు గతించిన నిన్న కానేరదు, కానీ
వెనుకటి రోజు ముందు రోజుకి మార్గదర్శకము."

దేశం. 1986-87 లో 19,529 టన్నుల పసుపును ఎగుమతి చేసి రూ. 19.2 కోట్లు గణించింది.

* * *

భారతదేశం జనాభా 792 మిలియను మంది

భారతదేశంలో జనాభా ఈనాడు 792 మిలియను మంది అని అంచనా వేయబడింది. జనాభా ప్రవృద్ధి రేటు 2.13 శాతము. దేశంలో పుట్టిన సుమారు 30 శాతం పసిపిల్లలు పుట్టినప్పుడు 2.5 కి గ్రాల కంటే తక్కువ తూగుతారు.

* * *

ట్రాక్టరు అమ్మకాలు ఒక లక్షను దాటాయి

1988 లో ట్రాక్టర్ల అమ్మకాలు ఒక లక్ష దాటింది. పంజాబు హర్యానా, ఉత్తరప్రదేశ్ మరియు బీహార్ రాష్ట్రాలలో 65 శాతానికి పైబడిన ట్రాక్టరు అమ్మకాలు అయ్యాయి.

* * *

టెక్నాలజీ దిగుమతికి రూ. 1000 కోట్లు:

1985 మరియు 86 లో వివిధ దేశాల నుంచి పొందిన సాంకేతిక సహాయానికి భారతదేశం సుమారు రూ. 1000 కోట్లు చెల్లించింది. భారతదేశం మరియు ఇతర దేశాలమధ్య సాంకేతిక విజ్ఞాన వినిమయానికి చేసుకున్న సుమారు 2000 ఒప్పందాలలో 21 శాతం యుఎస్ఎ కి చెందినవే. 18.7 శాతం ఫెడరల్ రిపబ్లిక్ ఆఫ్ జర్మనీకి చెందినవి. 14 2 శాతం బ్రిటనుకు చెందిన...

వ్యాయామంవల్ల కలిగే లాభాలు



* మానసికంగా, శారీరకంగా ఆరోగ్యం కలుగుతుంది.

* శరీరాన్ని ఎప్పుడు సొగసుగా, నీటుగా ఉంచుతుంది.

* మెడ, నడుం, కీళ్ళు సులభంగా వంగుతాయి. మంచి అంగవిన్యాసం ఏర్పడుతుంది. ఎప్పుడూ చురుకుగా ఉంటారు.

* వదులుగా వ్రేలాడుతుండే కండరాలు గట్టిపడి, బిగిసి శరీరానికి సౌష్టవాన్ని అదనపు శక్తిని ఇస్తాయి.

* గుండె సామర్థ్యం అధికమై రక్త ప్రసారం సక్రమంగా ఉంటుంది.

* గుండె రోగాలు రాకుండా నివారించడానికి సహకరిస్తుంది.

* అనవసరమైన ఒత్తిడి ఉండదు. విశ్రాంతికి ఇది ఒక ఉత్తమ మార్గం.

సక్రమమైన వ్యాయామంవల్ల పనిముగిసిన తరువాత సాయంకాలం మనిషిలో క్రొత్త ఉత్సాహం కనిపిస్తుంది. వ్యాయామంవల్ల పొందిన అదనపు శక్తివల్ల క్రొత్త క్రొత్త పనులు చేపట్టడానికి అవకాశం ఏర్పడుతుంది.

'ఆధ్యాత్మిక దివ్యమార్గంలో ప్రయాణం ఇప్పుడే ప్రారంభించు. బెంగ, ఆందోళన వెంటనే పోతుంది.'' —స్వామి శివానంద

జెర్మేనియం అంటే ఏమిటి?

వెండితెలుపు (silver-white) తో ట్టిగా ఉండే లోహసంబంధమైన మూల పదార్థం జెర్మేనియం. ఇది విద్యుద్వాహకము కాబట్టి దీనిని ట్రాన్సిస్టర్లలోను మరియు ఇతర విద్యుత్ సంబంధమైన అనేక పరికరాలలో ఉపయోగిస్తారు. జెర్మేనియం ఆక్సైడ్ అనే దీని యౌగికము (కాంపౌండ్)ను ఔషధా లలో ఉపయోగిస్తారు. క్లెమెన్స్ విన్క్లర్ అనే శాస్త్రజ్ఞుడు 1886 లో దీనిని కనిపెట్టి దానికి తన మాతృదేశం పేరు పెట్టాడు.


సహజ వాయువు

సహజ వాయువు కూడా పెట్రోలియం లాగే ఎక్కడో లోతుగా భూమి అడుగున ఏర్పడుతుంది. డ్రిల్లింగ్ ప్రదేశాలనుంచి ఈ వాయువులను గొట్టాలద్వారా భూమి అడుగున నిర్మింపబడిన పెద్ద పెద్ద టాంకుల లోకి పంపుతారు. అక్కడ ఇది వాయువుగా (గాస్) గాని లేక ద్రవరూపంలో గానీ నిల్వ చేయబడుతుంది. ప్రపంచంలో యుఎస్ఎ మిక్కిలి ఎక్కువగా సహజవాయువులను ఉత్పత్తిచేసే దేశము. ఇక్కడ దీనిని ఇళ్ళ లోను, పరిశ్రమలలోను విస్తారంగా వినియో గిస్తారు. యుఎస్ఎలో ప్రతి సంవత్సరం 5 మిలియను మిలియను ఘనమీటర్ల సహజ వాయువులు ఉత్పత్తి చేయబడుతున్నాయి.

శిక

సోవియెట్ యూనియన్, కెనడాలు కూడా సహజవాయువును అత్యధికంగా ఉత్పత్తి చేసాయి.

తనను పెంచిన యజమానికోసం 100 కి. మీ. నడచిన పిల్లి



నికోచిన్ అనే నాలుగు సంవత్సరాల గండుపిల్లి తన యజమాని ఇంటికి 100 కి.మీ. నడిచి వెళ్ళింది. 70 సంవత్సరాల ట్సుకాకోషి టోరాగోరో అనే వ్యవసాయ దారుడు అతని భార్య కిమికో ఇద్దరు క్యోనాన్ చోలో నివసిస్తున్నారు. వీరు పెంచిన ఈ పిల్లిని వారి కుమార్తె మిట్సుకో 100 కి.మీ. దూరంలో సోనోవు-చో లో వున్న తన క్రొత్త ఇంటికి ఆగస్టు 10, 1988 న తీసుకు వెళ్ళింది. ఆ రోజే నికోచిన్ కనిపించలేదు. సరిగ్గా ఒక సంవత్సరం అయిన తరువాత మిట్సుకో తల్లి సావకాశంగా ఇంట్లో వరం

''మానవులు వ్యక్తిగత చింతనలను రూపియు

ఆనందంగా జీవించాలంటే?

డా. క్లైవ్ డి. హర్లీ

జీవితం ఆనందమయం చేసుకోడం అంత సులభసాధ్యం కాదు: సాధారణంగా మనకి సంతోషం కలిగించే సన్నివేశాలే భయోత్పాదులుగా పరిణమించి విపత్తులను కలిగిస్తాయి. జీవితాన్ని హాయిగా మార్చే సన్నివేశాల శక్తిసామర్థ్యాలను పరిశీలిద్దాం



1 నవ్వు మంచి తెలివి గలవారు, వివేకవంతులు జీవితంలో అప్పుడప్పుడు హాస్యాస్పదమైన అవకాశాలను అభిలషిస్తారు. హాస్యధోరణిని అలవాటు చేసుకోగలిగితే జీవితంలో భరించలేని దుస్సాధ్యమైన కష్టాలు అతి సులభంగా తేలికగా తీరిపోతాయి జీవిత పోరాటంలో మానవునికి అమూల్యమైన రక్ష నవ్వు. తీవ్రతరమైన కోపోద్రేకాలతో బయలుదేరిన సమస్య అతి తేలికైంది. అంటే కోపాగ్నికి దోహదం కలిగించుకోకుండా నవ్వగలిగారు కాబట్టే సౌహార్దాన్ని పెంచే సరసమైన నవ్వు శక్తి బ్రహ్మాండమైనది.

మన లోటుపాట్లను, మన గుణ దోషాలను చూచి ఇంకొకరు నవ్వినప్పుడు అంతగా పట్టించుకోకుండా ఉండటం నేర్చుకుంటే ఎంతో ఉత్తమం హాస్యం అనేది అందరికి సమానంగా ఉండదు మనిషికి మనిషికీ హాస్యధోరణి మారుతూంటుంది. మనలో చాలామందికి హాస్యధోరణి అసలు ఉండదు. జీవితంలో ఇటువంటి హాస్యధోరణి అలవాటు చేసుకుని అభివృద్ధి చేసుకోడం చాలా ముఖ్యం

2. వినోదం పనితోపాటు వినోదం కూడా ముఖ్యం ఆటపాటలు, విరామంలేకుండా అస్తమానం పని విసుగు పుట్టిస్తుంది. కళలతోను. క్రీడలతోను విలాసం పెంచుకోవాలి. జీవితంలో విలాసానికి వినోదానికి నోచుకో

నెపోలియన్ టూత్ బ్రష్ 21,000 డాలర్లకు వేలం వేయబడింది

పశ్చిమ జర్మనీ మ్యూనిచ్‌లో బంగారు మరియు వెండిపూత పెట్టబడిన ఫ్రెంచి చక్రవర్తి 1వ నెపోలియన్ టూత్ బ్రష్ వేలంలో 21,000 డాలర్లకు అమ్మబడింది ఈ టూత్ బ్రష్ 1815 వాటర్లూ (బెల్జియం) యుద్ధంలో పోయింది.

'చిరునవ్వు నీ సొగసు, సౌభాగ్యాన్ని అధిక వ్యయం లేకుండా అధికం చేస్తుంది.'

కుండా, హాస్యభావం అలవాటు చేసుకో కుండా సీరియస్‌గా ఏదో పనిచేసేద్దాం అను కునేవారు చికాకుపడిపోతారు. ఈ తత్త్వం యొక్క ప్రాముఖ్యతను గమనించ లేరు. ఏదో సినిమా లేక నాటకం చూచినప్పుడు కలిగే ఆనందాన్ని చంపుకునే మహాను భావులు కూడా కొంతమంది లేకపోలేదు. విరామం, తీరిక గురించిన దురభిప్రాయాలు గలవారు తీరికలో ఉండే ఆనందాన్ని అనుభ వించలేరు. విశ్రాంతి లేకపోతే పనిలో అల సట, చికాకు, విసుగు కలుగుతాయి.

ప్రతివారికి ఏదో ఒక హాబీ ఉండాలి. ఇది ముఖ్యంగా నిత్యజీవితానికి సంబంధించినదిగా ఉండకపోవడం మంచిది. దీనివల్ల మనకు విసుగు కలిగించే నిత్యజీవితంలో మార్పు ఏర్పడుతుంది. జీవితాన్ని పూర్తిగా ఆనంద మయం చేసుకోవాలంటే జీవితపై విధ్యాన్ని సమతౌల్యం చేసే తీరిక చాలా ముఖ్యం.

3. విలాసం అధిక శ్రమతో కూడిన పనితో జీవితం, హాస్యం లేని నిరాశా జీవితంవల్ల మనకు ఉండవలసిన సుఖసంతో షాలు లోపిస్తాయి.

వార్తాపత్రికలలో చదువుతూనే ఉంటాం ఎంతోమంది దాచి కూడబెట్టుకున్న ఆస్తి పాస్తులు విడిచివెళ్ళారని. జీవించి ఉన్నంత కాలం ఎంత ధనం ఉన్నా అవసరమైన సౌఖ్యం అనుభవించలేకపోతారు అటువంటి వారు.

అప్పుడప్పుడు ఏదో కొద్ది ఖర్చుతో స్నేహితులకు విందుచేస్తే దానిమూలంగా పొందే సంతోషం చేసిన ఖర్చుకంటే ఎన్నో రెట్లు అధికం. అంటే విలాసవంతమైన జీవి తానికి అలవాటుపడిపోయి దాసులు అవ కూడదు. విలాసాన్ని అపురూపమైన అను భవంగా మార్చుకోగలవారు చాలా కొద్ది మందే.

4. ప్రేమ స్వలాభాపేక్ష గలవారు స్వార్థపరాయణులు. ఇటువంటివారికి ప్రేమ తత్త్వం అసలు తెలియదు. ఇదే వారి జీవి తంలో గొప్ప పొరపాటు. ఇతరులను ప్రేమించి ఇతరులచే ప్రేమింపబడే వ్యక్తి పరస్పర ప్రేమాభిమానంతో నిర్వికారమైన సమభావాన్ని పొందగలడు. ఇదే సుఖమయ మైన మానవజీవితానికి పరమ రహస్యం.

కోర్టులో హాజరు కావడానికి గంటకి 1000 డాలర్లు ఫీజు

యునైటెడ్ స్టేట్స్‌లో ప్రసిద్ధి పొందిన అటార్నీ (Attorney) మరియు లెక్చరర్ రాబర్ట్ జె. ఇన్‌గెర్‌సోల్ [illegible] కోర్టులో హాజరు కావడానికి గంటకి 1000 డాలర్లు ఫీజు వసూలు చేసేవాడు.

బహిరంగ సభలో మాట్లాడ డానికి వేదిక భయం సర్వసాధారణం


సాధారణ భయాలలో మొట్టమొదటిది బహిరంగ సభలలో వేదికమీద మాట్లాడడం, రెండవది దంతవైద్యుల భయము, మూడవది ఎత్తైన శిఖర ప్రదేశాలు ఎక్కడంవల్ల కలిగే భయం.

చిట్టచివరి దిగ్విజయాన్ని సాధించాలంటే తాత్కాలిక అపజయాలను ధీరంగా ఎదుర్కో.

చిరుతపులి - పిల్లులకు రాజు

ఉషా నాథ్

సింహం అడవిలో మృగాలకు రాజు అయితే చిరుతపులి పిల్లిజాతికి రాజు వంటిది. చిరుతపులినే లెపర్డ్ లేక పాంథర్ (Leopard or Panther) అని అంటారు.



చిరుతపులి సాధారణంగా సాయంకాలం పూట సూర్యాస్తమయ సమయంలో ఉల్లాసంగా బయటకు షికారుకు వస్తుంది. దీని శరీరం సన్నగా, పొడవుగా బలిష్ఠమైన పొట్టికాళ్ళకు సమతూకంగా అమరి ఉంటుంది. కాళ్ళకు వెడల్పాటి పంజా ఉంటుంది. పొడుగుపాటి తోక చివర కొద్దిగా పైకి వంగి ఉంటుంది.

చిరుతపులుల చర్మం పసుపుపచ్చని రంగు కలిగి పైన నల్లని మచ్చలు ఉంటాయి. క్రింది కడుపుభాగం తెల్లగా ఉంటుంది. దీని చర్మంమీది మచ్చలు చిన్న చిన్న వలయ భాగాలతో ఉంటాయి.

మంచి యౌవ్వనంలో ఉన్న చిరుతపులి ముక్కు నుంచి తోకదాకా 2.5 మీటర్ల పొడవుగా ఉండి 70 కి గ్రాల భారం తూగుతుంది. ఆడ చిరుతపులులు నాజూకుగా, తేలికగా, చిన్నవిగా ఉంటాయి. నల్లచిరుతపులులకు (Black Panther) చర్మం మీద రంగులు చిక్కగా ఉంటాయి. ఒక్క రంగులో మాత్రమే తేడా కనిపిస్తుంది కానీ ఇవి మామూలు చిరుతపులులకంటే భిన్నమైనవి కావు. సులభంగా బెదిరిపోయే ఈ చిరుతపులులు అప్రమత్తతతో సంచరిస్తాయి. వీటికి ఇంద్రియజ్ఞానం చాలా చురుకుగా ఉంటుంది. ఇది గాండ్రించి గుర్రుమని గర్జిస్తూంటే భయంకరంగా ఉంటుంది.

చిరుతపులి రహస్యంగా అతి వేగంగా అకస్మాత్తుగా ఎరమీద పడి వేటాడుతుంది. వేటాడే జంతువు మెడలోకి నోటికోరలతో గ్రుచ్చి చంపుతుంది లేకపోతే అమాంతం తలమీద కొరికి చంపుతుంది. చిరుతపులులు తిననిదంటూ లేదు. పేడపురుగుల నుంచి లేళ్ళు, దుప్పులుదాకా అన్నిటినీ తింటుంది.

(మిగతా 41వ పేజీలో)

మిక్కిలి పెద్ద స్టీము లోకోమోటివులు


యునైటెడ్ స్టేట్స్‌లో యూనియన్ పసిఫిక్ రైల్వేసిస్టమ్‌వారు నిర్మించిన 'బిగ్ బాయిస్' (Big boys) మిక్కిలి పెద్ద స్టీమ్ లోకోమోటివులు. 1941 మరియు 1944 సం॥ల మధ్య నిర్మింపబడిన వీటి పొడవు 39.852 మీటర్లు, ఎత్తు 4.941 మీటర్లు.

"[illegible]
పరులను తమవలె భావిస్తారు."

భగవంతుడు ఎక్కడ?

జి.యం. జగతియాని

కరవు సంభవిస్తే జనం ఆకలితో మల మల మాడిపోతారు. పిల్లలు మరణిస్తారు. ఆకలికి తమ పిల్లలకి తిండిపెట్టలేక తమ పిల్లలను తల్లులు నూతులలో పడేస్తారు. 1943



లో బెంగాలులో కరవుల సమయంలో నిరుపేదలు ఆకలితో అలమటించిపోతూంటే ధనమదంతో కొంతమంది విలాసవంతంగా మేడలలో కాలం గడుపుతూ హోటళ్ళలో కడుపు నిండా భోజనం చేస్తున్నారు. అప్పుడు నిరుపేదలు దీనాతిదీనంగా 'భగవంతుడు ఎక్కడ?' అని అడుగుతారు

కాటకాలు సంభవించినప్పుడు పశువులకు, మేకలకు మేత ఉండదు మానవమాత్రులకు దాహానికి ఒక గ్లాసు మంచినీరు లభించదు. పిల్లలు చనిపోయి రోడ్లమీద పడిపోతారు. గర్భదరిద్రులు గ్రామాలలో ఇళ్ళువాకిళ్ళు వదిలి నీళ్ళకోసం వందలాది మైళ్ళు నడిచి తెస్తూంటే భాగ్యవంతులు తమ ఇళ్ళలో స్నానాల గదులలో చల్లటి షవర్ల క్రింద కూర్చుని ఆనందిస్తారు. ఇది 1774 లో గుజరాత్‌లో సంభవించింది అప్పుడు దాహంతో నాలుక ఆర్చుకుపోతున్న గర్భదరిద్రులు దీనాతిదీనంగా 'భగవంతుడు ఎక్కడ?' అని అడుగుతారు.

చెంగిస్‌ఖాన్, నాదిర్‌షా, హిట్లరువంటి అనేక నిరంకుశాధికారులు రాజ్యమేలినప్పుడు ఎదిరించిన వారిని ఉరితీసారు. క్రూరంగా చంపారు. విషవాయువులతో బాధపెట్టి చంపారు పుత్రెలను పేర్చారు. అట్టి సమయంలో ధార్మికమైన నీతిపరులు విచారంతో 'భగవంతుడు ఎక్కడ?' అని అడుగుతారు.

నిజమే 'భగవంతుడు ఎక్కడ?' అదృశ్యమైపోయాడా? ఎవరైనా అణచివేశారా?

'భగవంతుడు లేడంటారు' నిరీశ్వరవాదులు.

'భగవంతుడే విగ్రహం' అంటారు విగ్రహారాధకులు.

'భగవంతుడు రాతి విగ్రహంలో లేడంటారు' విగ్రహాలు పగులగొట్టేవారు.

'భగవంతుడు నాలో ఉన్నాడు. నా సహాయంతో భగవంతుని అనుగ్రహం పొందు' అంటాడు మతాధికారి.

'భగవంతుడే ప్రభుత్వం అంటారు' విజయవంతులైన రాజకీయవేత్తలు.


'భగవంతుడు ప్రతిపక్షవాదులలో ఉన్నాడంటారు' ఓడిపోయిన రాజకీయవాదులు.

'ఎప్పుడెప్పుడు ధర్మం క్షీణించి అధర్మం ప్రబలిపోతుందో అప్పుడు దేహాన్ని దాల్చి జన్మిస్తాను' అంటాడు గీతలో భగవంతుడు.

'ముక్తి కోరేవారు ముందుగా కర్మ త్యాగం చేయాలి.

వేగవంతమైన రాకాసి తాబేలు

వేగవంతమైన రాకాసి తాబేలు గంటకు 0.17 మైళ్ళ వేగంతో నడుస్తుంది. అంటే



GIANT TORTOISE

ఒక మైలు దూరానికి 6 గంటల కంటే అధికమైన కాలం తీసుకుంటుంది.

* * *

ప్రపంచంలో మిక్కిలి పెద్ద కోళ్ళఫారం

ప్రపంచంలో మిక్కిలి పెద్ద కోళ్ళఫారం యుఎస్ఏ కాలిఫోర్నియాలో ఉంది ఇక్కడ మూడు మిలియను కోడిపెట్టలు ప్రతీ రోజూ రెండు మిలియనుకు పైగా గ్రుడ్లను పెడతాయి.

* * *

మహాభారతం మిక్కిలి పెద్ద గ్రంథము:

వ్యాస మహామునిచే సంస్కృతంలో రచింపబడిన మహాభారతం మిక్కిలి పెద్దది. ఇందులో మొత్తం 3 మిలియను మాటలు ఉన్నాయి. పంచమ వేదమైన ఈ గ్రంథాన్ని మిగిలిన నాలుగు వేదాలతో పోల్చినప్పుడు భారతమే ఎక్కువ బరువుగా ఉండడంచేత వ్యాసులవారే దీనికి భారతం అని పేరు పెట్టారు.

* * *

నీలిరంగు కాంతి కంటికి విశ్రాంతి కలిగిస్తుంది:

మనుష్యుల కంటికి నీలిరంగు కాంతి విశ్రాంతిని కలిగిస్తుంది. ఎరుపు కాంతి దీనికి విరుద్ధంగా ఉంటుంది.

* * *

(మిగతా 38 వ పేజీలో)

(16వ పేజీ తరువాయి)

మీగడ తీసిన పాలు, విటమిను A,D లు చేర్చి మానవుడు తయారుచేసిన పదార్థం మార్గరిన్ (margarine) మొట్టమొదట మార్గరిన్ 1860 లో హిప్పొలైట్ మెగా - మౌరీస్ అనే ఫ్రెంచి రసాయనిక శాస్త్రజ్ఞుడు కని పెట్టాడు.

మిక్కిలి పెద్ద కాడ్ చేప

ఉత్తర పసిఫిక్ మరియు అట్లాంటిక్ మహాసముద్రాలలో సుమారు 5.5 మొదలు 16 కి.గ్రా.లు. తూగే పెద్ద పెద్ద కాడ్ చేపలు దొరుకుతాయి. వీటిని ముఖ్యంగా ఆహారంలో ఉపయోగిస్తారు వీటిలో మిక్కిలి పెద్దదానిని న్యూ ఇంగ్లండ్ తీరానికి దూరంగా పట్టుకున్నారు. దీని పొడవు 1.8 మీటర్లు, భార 95 కి.గ్రా.లు.

ప్రగతికి మార్గం

ఉద్యోగంలో ఉన్నత పదవులను పొందా లంటే క్రింద సూచించినట్టుగా ఉద్యోగం నిర్వహించు.



కావలసిన దానికి వ్యయం చేయడానికి సిద్ధంగా ఉండు.

బాధ్యతలను స్వీకరించడం నేర్చుకో.

ఇతరుల సహాయం పొందడం నేర్చుకో.

వాస్తవంగా ముఖ్యమైన విషయాల మీదే నీకాలం వినియోగించు.

నీ భావాలను ఇతరులతో చెప్పుకో, ఇతరుల భావాలను విపులంగా అర్థం చేసుకో.

ఇతరులతో స్నేహభావాన్ని ఏర్పరచు కుని నిలబెట్టుకో.

సమస్యలను గత పరిస్థితులతోగాని, భవిష్యత్తులో కలుగబోయే పరిస్థితుల తోను గాక ప్రస్తుత పరిస్థితులతో మాత్రమే సాధించడానికి నేర్చుకో.

నీవు చేసే విధానానికి న్యాయంగా విలువ కట్టుకో.

ఇతరులను నిర్వహించడానికి ప్రయత్నించే ముందు నిన్ను నీవు నిర్వహించుకో.

—'సూపర్‌వైజరీ మానేజిమెంట్ మాగజైను' సౌజన్యంతో

(37వ పేజీ తరువాయి)

స్వీడన్‌లో ప్రతి ఇద్దరిలో ఒకరికి కారు:

యూరప్ స్వీడెన్ జనాభాలో సగానికి సగం మంది కారు స్వంతదారులే. ప్రతి ఇద్దరిలో ఒకరికి కారు ఉంది.

* * *

ప్రప్రథమంగా అచ్చువేసిన స్టాంపులు:

భారతదేశంలో మొట్టమొదట స్టాంపులు 1926 లో నాసిక్ (మహారాష్ట్ర) ప్రింటింగ్ ప్రెస్‌లో అచ్చుకావింపబడ్డాయి.

* * *

దేవికారాణి మొట్టమొదటి ఫాల్కే అవార్డు గ్రహీత


భారతీయ సినీమా రంగంలో అపూర్వమైన సేవ యొనర్చిన దేవికారాణి మొట్టమొదటి దాదా సాహేబ్ ఫాల్కే అవార్డు గ్రహీత.

"నిజరూపాన్ని విడిచి వస్తువు వేరు రూపంతో మారితే పరిణామం అవుతుంది."

రోబోట్లు చేసే వివిధ కార్యకలాపాలు

మైఖేల్ రోజర్స్

యుఎస్ఏలో 30,000 రోబోట్లు అత్యద్భుతంగా చేయని పని అంటూ లేదు. కంప్యూటర్లను అర్డలరీ షెల్ఫులు, వాక్యూమ్ క్లీనర్లను అమరుస్తాయి డిన్నర్ కంచాలలో కట్‌లెట్స్ వడ్డిస్తాయి.



రోబోట్లు కాలిఫోర్నియాలో బ్రెయిన్ సర్జరీకి సహకరించాయి. మేరీలాండ్‌లో కాన్సర్ పరిశోధనకు సహకరించాయి త్రీ మైల్ ఐలండ్ న్యూక్లియర్ ప్లాంట్‌ను పరిశుభ్రం చేసాయి. ప్రయోగాత్మకమైన రోబోట్లు వానలను నడుపుతాయి, చెట్లనుండి పళ్ళను దింపుతాయి, వికలాంగులను జాగ్రత్తగా చూసుకుంటాయి.

బోస్టన్‌లో రోబోటు సెక్యూరిటీ గార్డు బేసైడ్ ఎక్స్‌పొజిషన్ కేంద్రంలో క్రొత్త వాళ్ళను రానీయకుండా ప్రతీ రాత్రి గస్తీ తిరుగుతుంది. ఎవరైనా క్రొత్తవాళ్ళు, పరాయివాళ్ళు వచ్చినట్లు తెలిస్తే వెంటనే కాపలా మనిషిని పిలుస్తుంది. ఇటువంటి కాప్స్ (Cops) ఒక్కొక్కటి 1,00,000 డాలర్లు. వాటికి పెన్షన్, ఓవర్‌టైం అంటూ ఉండదు.

పాలో ఆల్టో వెటెరన్స్ మెడిసెంటర్‌లో అభివృద్ధిపరచబడిన చిన్నరకం రోబోటు సూపు అందించడం నుంచి, పళ్ళు తోమడం దాకా 12 రకాల పనుల్ని చేస్తుంది.

త్రీమైల్ ఐలాండ్‌లో నాలుగు రోబోట్లు రేడియో ఆక్టివ్ వ్యర్థపదార్థాలను ఊడ్చి శుభ్రం చేస్తాయి. అణు విద్యుత్ కేంద్రాలలో రక రకాల పనులకు రోబోటులను రూపొందిస్తున్నారు. ఇప్పుడు ప్రస్తుతం రోబోట్లు గనులలో పనులు చేస్తున్నాయి.

1990 మధ్య కాలంలో రోబోట్లు అంతరిక్షంలోకి ప్రవేశిస్తాయి. అంతరిక్ష విడిది (Space station) ని నిర్మించడానికి NASA సుమారు 200 మిలియన డాలర్లు వెచ్చించడానికి సిద్ధంగా ఉన్నారు.

—'న్యూస్‌వీక్' సౌజన్యంతో

లండన్

మొత్తం వైర్‌లెస్
మొట్టమొదట 1904
(Islington) వద్ద

"తప్పు చేసి మొక్కి దేవాలను వంచించే మోసకారి ముక్తిని పొందలేడు."

[మీ పేరు, వయస్సు, చిరునామా, హాబీలు ఈ శీర్షిక క్రింద ప్రచురింపబడాలంటే తగిన వివరాలతో సహా రూ 5/- లు మనియార్డరు ద్వారా పంపండి. —సంపాదకుడు]

1. ఐ. మహేశ్వరరావు, ఇంటర్, 21 సం.లు., S/o ఐ గంగప్ప, కొత్తపేట పోస్టు, రాయగడ వయా, కోరాపుట్ జిల్లా (ఒరిస్సా) 765 001.

స్టాంపుల సేకరణ, క్రికెట్.

2. టి. ఉమ, D/o టి సాంబమూర్తి, రాజపురం, ఇచ్ఛాపురం తాలూకా (శ్రీకాకుళం జిల్లా) 532 322.

కలంస్నేహం, కథానికలు వ్రాయడం, నవలలు చదవడం.

3. ఇ. రఘునందన్‌రెడ్డి D A.E., 20 సం.లు., C/o నరసింహారెడ్డి, ప్లాట్ నెం. 26, విజయవాడ ఆటో గారేజీ దగ్గర, వనస్థలిపురం, హైదరాబాద్-500 066.

స్కేటింగ్, స్విమ్మింగ్, చదరంగం ఆడడం.

4. కె. శ్రీనివాసాచారి, బి.ఏ., S/o కె. నారాయణాచారి, పోస్టు మరియు తాలూకా హుస్నాబాద్, (కరీంనగర్ జిల్లా) 505 467.

స్విమ్మింగ్, బాడ్‌మింటన్, చదరంగం ఆడటం.

5. గుజ్జుంకొండే హేమాద్రినాయుడు, 8వ తరగతి, 13 సం. లు., S/o జి. శ్రీనివాసులునాయుడు, కొత్తపల్లె, పాటూరు పోస్టు, పూతలపట్టు వయా, (చిత్తూరు జిల్లా) 517 124.

స్టాంపుల సేకరణ. చిత్రలేఖనం.

రెడ్ కంగారు రెండు రకాల పాలను ఉత్పత్తి చేస్తుంది



KANGAROO


రెడ్ కంగారు మృగానికి ప్రక్క ప్రక్కగా ఉండే చనుమొనల నుండి ఒకే సారి రెండు రకాల పాలను ఉత్పత్తిచేసే నైపుణ్యం ఉంది. ఈ పాలు జోయెస్ (Joeys) అనబడే వాటిపిల్లల వివిధ అభివృద్ధి దశలకు అనువుగా ఉంటాయి. చిన్న జోయేస్ ఒక ప్రక్క పాలు త్రాగుతుంటే, పెద్ద జోయ్ మరో ప్రక్క పాలు త్రాగు

"మాయవలన ప్రాప్తించే రూపాలు అతి వేగంతో పయనించిపోతూన్న అద్దంలో ప్రతిఫలించే దృశ్యాలు.

దేవాలయాలలో దీపాలు

ఎన్. రామకృష్ణ

ప్రత్యేక ఉత్సవ సమయాలలోనే గాక సాధారణ సమయాలలో కూడా దేవాలయాలలో దీపారాధన ప్రతినిత్యం తప్పనిసరిగా జరుగుతుంది. అంటే ప్రత్యేకంగా దీపాలు వెలిగించి భగవంతుని సేవిస్తారు. ఈ దీపాలు ముఖ్యంగా ప్రమిదలలో నూనె



వేసి. వత్తులువేసి వెలిగిస్తారు ఈ దీపాలు కంచుతో చేయబడి మంచి పనితనంతో అందాలు చిందుతూ ఉంటాయి. చాలా మటుకు దీపాలకి లక్ష్మి విగ్రహం ఉంటుంది. వీటిని 'దీపలక్ష్మి' లేక తమిళంలో 'పావై విళక్కు' అంటారు.

సామాన్యంగా వాడే దీపము 'కుత్తు విళక్కు'. కొన్ని దీపాలు చిలువలు పలువలతో చెట్టు ఆకారంలో ఉంటాయి. దీన్ని 'వృక్షదీపం' లేక 'దీపపాదపము' అంటారు. ప్రతి కొమ్మకు చివర చిన్న చిన్న ప్రమిదలు అమర్చబడి ఉంటాయి వీటిలో నూనె, వత్తులు వేసి దీపాలు వెలిగిస్తారు. కొన్ని వృక్ష దీపాలకు 108 చిలువలు, పలువలు కూడా ఉంటాయి

అడుక్కు దీపం 5 లేక 7 వరుసలలో ఒకదానిపై ఒకటి అమర్చిన పెద్ద దీప స్తంభము, క్రింది భాగం చాలా వెడల్పుగా ఉంటుంది. రాను రాను పైకి సన్నగా ఉంటుంది. పట్టుకోడానికి దీనికి ఒక పిడి కూడా ఉంటుంది.

వైష్ణవ దేవాలయాలలో దీపాలు గరుడ పక్షి ఆకారంలో ఉంటాయి. వీటిని 'గరుడ దీపం' అంటారు. అలాగే ఆంజనేయుల వారి విగ్రహంతో అమర్చిన దీపం హనుమాన్ దీపం.

(35వ పేజీ తరువాయి)

చిరుతపులి సాధారణంగా ఒంటరిగానే జీవిస్తుంది. ఆడ చిరుతపులులకు జతకూడే ప్రత్యేక కాలం అంటూ ఉండదు. సంవత్సరంలో ఎప్పుడుపడితే అప్పుడు జతకూడడానికి సిద్ధంగా ఉంటుంది. ఆరుపిల్లలదాకా పెట్టినా ఇవి సాధారణంగా మూడు పిల్లలనే పెడుతుంది. 3, 4 సంవత్సరాలు వచ్చేటప్పటికి పులిపిల్లలు పెరుగుతాయి. ఇది 8 మొదలు 12 సంవత్సరాలు జీవిస్తాయి. ఈ మధ్యలో వేటాడి చంపబడకుండాలి. భారతదేశంలో చిరుతపులి అంతరించిపోతూన్న జాతిగా ప్రకటించబడింది.

—'సిఇఇ-ఎన్ఎఫ్ఎస్' సౌజన్యంతో

''అన్నీ తెలిసీ మోసపోవడం అవివేకం.''

కొన్ని దేవాలయాలలో దీపాలు ఇత్తడి గొలుసులతో పైనుంచి వ్రేలాడదీయబడతాయి. వీటిని 'సంగిలి విళక్కు' అంటారు. ఇవి ముఖ్యంగా దేవాలయం తలుపులు మూసేటప్పుడు వెలిగిస్తారు. ఇవి రాత్రి అంతా వెలుగుతాయి.

ప్రాచీన కాలంలో దీపారాధన ఉన్నట్టు సంస్కృత వాఙ్మయంలో వివరంగా తెలుస్తోంది. కాళిదాసుని కుమార సంభవములో దీపపూజ ప్రస్తావన ఉంది. ప్రాచీన సంగం వాఙ్మయంలో సాయంకాలం దీపాన్ని పూజించినట్లు చెప్పబడింది. దీనినే సంధ్యా దీపం అంటారు.

రాజులు, చక్రవర్తులు ఈ దేవాలయాలకు దీపాలను ఇచ్చే వాడుక ఆనాడు ఉంది. పెద్ద పెద్ద దేవాలయాలను నిర్మించి కొన్ని తరాల పాటు నిత్యపూజలు నిరంతరం జరగాలని కొంత మాన్యం ఇచ్చి ప్రత్యేకంగా దీపాల దానం చేసేవారు.

ప్రత్యేక ఉత్సవాలలోను, పండుగల లోను దీపానికి ప్రత్యేక స్థానం ఇచ్చి గౌరవించి పూజిస్తారు. మూర్తీభవించిన దేవుడే దీపమని వేదాలు ఘోషిస్తున్నాయి.


ఉత్తరాదిని దీపాన్ని 'దీవత్' (Divat) అంటారు. పూజించే దేవతామూర్తిని బట్టి ఈ దీపాలు మారుతుంటాయి. శ్రీరామ మూర్తికి మారుతిదీపం, విష్ణువుకి నాగదీపం ప్రత్యేకంగా ఉంటాయి. ఇదేవిధంగా ఆయా దేవుడికి ప్రత్యేకమైన దీపం ఉంటుంది.

బెంగాలులో గజలక్ష్మి దీపం చాలా ముఖ్యం. ఒరిస్సాలో సింహాదీపం, మర్క

ప్రదేశ్‌లో పక్షి దీపం. పక్షి దీపంలో పక్షి వెనక దీపం వెలుగుతూంటుంది. పక్షి కళ్ళలో నుంచి వెలుగును చూడవచ్చు.

ఎందుకు?

నెమలి పురి ఎందుకు విప్పుతుంది?



నెమలి అందమైన పురి ఎందుకు ఉందో చాలామందికి తెలియదు.

[illegible] ఆకర్షించడానికే మగ నె[illegible] పురి విప్పి ఆడుతుంది. [illegible] మగ నెమళ్ళు దీనిని ప్రదర్శిస్తాయి. ఈక[illegible] సాధారణంగా నెమలి వీపు క్రింది భాగం నుంచి బయలుదేరతాయి. దీనిని [illegible] టారు. దీని వెనక తోక ఉంటు[illegible] [illegible] రంగా ఉంటు[illegible] నెమలి ఆడ నెమలిని చూడగానే వెంటనే [illegible] మైన పురిని విప్పి తన అందాన్ని [illegible] స్తుంది.

ప్రపంచవార్తలు

మిక్కిలి శక్తివంతమైన కాంతి పుంజము

15 800 కాంతి సంవత్సరాలకు దూరంగా భూగ్రహాన్ని తాకుతున్న ఒక క్రొత్త నక్షత్రం నుంచి ప్రసరిస్తున్న మిక్కిలి శక్తివంతమైన కాంతిపుంజాన్ని అమెరికన్ ఖగోళ శాస్త్రజ్ఞులు కనుగొన్నారు. భూమిమీది అతి శక్తివంతమైన ఆక్సిలరేటర్ జనింప చేసే శక్తికన్న అధికశక్తి ఈ కాంతి అణువులలో ఇమిడి ఉందని అంటున్నారు. హెర్క్యులిస్ X-1 అనే డబుల్‌స్టార్ ప్యాక్ నుండి ఈ కాంతి పుంజం ప్రసరిస్తుంది.

* * *

1992 ఒలింపిక్ క్రీడలు స్పెయిన్‌లో జరుగుతాయి


బార్సిలోనా (స్పెయిన్)లో 1992 లో జరుగనున్న ఒలింపిక్ క్రీడల ఏర్పాటుకు సన్నాహాలు ముమ్మరంగా జరుగుతున్నాయి. 1.8 మిలియను జనాభాతో ఈ నగరం స్పెయిన్‌లో మిక్కిలి అధునాతనమైన పారిశ్రామిక కేంద్రం. బార్సిలోనాలోని బ్రహ్మాండమైన ఒలింపిక్ స్టేడియంలో సెప్టెంబరు 8 మొదలు 19 వరకు వరల్డ్ ఎథెలిటిక్స్ ఛాంపియన్ షిప్ క్రీడలు నిర్వహించబడతాయి. బార్సిలోనాలో జరిగే ఒలింపిక్స్‌కి మొత్తం ఒక బిలియను (1000 మిలియన్) డాలర్లు వ్యయం అవుతుందని అంచనా వేయబడింది.

* * *

చైనా భూగర్భంలో నూనె మరియు గాస్ వనరులు

చైనా భూగర్భంలో 448 బిలియను బిబిఎల్‌ల నూనె, 30,000 బిలియన్ ఘ. మీటర్ల గాసు వనరులు లభించగలవని నిపుణులు అంటున్నారు. 1987 లో ఈ దేశం 938 మిలియను బిబిఎల్‌ల నూనె, 13.5 బిలియన్ ఘ. మీటర్ల గాస్ ఉత్పత్తి చేసింది.

జీవితం అనే పరీక్షలో నెగ్గాలంటే?



ప్రతిరోజూ విజ్ఞానం పెంచుకుంటూ, అనుభవం, వివేకం పెంచుకోవాలి. [illegible] తగ్గించుకుంటూ, [illegible] వేయడం మానుకోవాలి. [illegible] పనులు ప్రణాళికాబద్ధంగా [illegible] చేయాలి. [illegible] అవకాశాన్ని [illegible] వినియోగించుకోవాలి.

దక్షిణ ఆసియాలో మిలటరీ వ్యయం పెరుగుదల రేటు అత్యధికం

వరల్డ్ మిలటరీ ఎక్స్‌పెండిచర్స్ అనే యుఎస్ గవర్నమెంట్స్ ఆర్మ్స్ కంట్రోల్ అండ్ డిజార్మమెంట్ ఏజెన్సీ వారి ప్రకటన ప్రకారం భారతదేశం మరియు పాకిస్థాన్ ఆధ్వర్యంలో దక్షిణ ఆసియాలో మిలటరీ వ్యయం పెరుగుదల రేటు ప్రపంచంలో ఏ ఇతర ప్రదేశంలో కంటే మిక్కిలి అధికం. భారతదేశపు సాయుధ దళాల సంఖ్య 1.515 మిలియనుతో నాల్గవ స్థానాన్ని పొందుతూంది. ఈ సంఖ్య సోవియెట్ యూనియన్‌లో 4 5 మిలియను, చైనాలో 4.1 మిలియను, యునైటెడ్ స్టేట్స్‌లో 2.289 మిలియను.

ఇంతవరకూ కనిపెట్టబడని మిక్కిలి దూరపు నక్షత్రం

ఇంతవరకు కనిపెట్టబడని మిక్కిలి దూరంగా ఉండే నక్షత్రం ఒకటి గలాక్సీ గుంపులో కనుగొనబడింది. ఇది భూమి నుండి 5 000 మిలియను కాంతి సంవత్సరాల దూరంలో ఉంది. కానరీ ద్వీపాలలో డుర్‌హాం యూనివర్శిటీకి చెందిన డాక్టర్ రిచర్డ్ ఎల్లిస్ బ్రిటనులో మిక్కిలి శక్తివంతమైన క్రొత్త విలియం హెర్షెల్ దూరదర్శిని సహాయంతో దీని కాంతిని కొలిచారు.

* * *

డైనోసరస్ భూమిమీద 135 మి. సం. ల ముందు జీవించింది



DINOSAUR

ప్రపంచంలో మానవుడు పుట్టకముందు 135 మిలియను సంవత్సరాలకు పూర్వమే డైనోసరస్ భూమి మీద నివసించింది. శాస్త్రజ్ఞులు భూగర్భంలో వీటి శిలాజాలను త్రవ్వి కనుగొన్నారు. కాబట్టి వీటిని గురించి ఇప్పుడు తెలుస్తూంది.

కొన్ని డైనోసరస్‌లు నీటిలో నివసించేవి. కొన్ని ఎగిరేవి. అడవిలో జంతువులకు రాజైన సింహానికి కూడా దీనిని చూస్తే భయం. సులభంగా మూడు అంతస్థుల పెద్ద భవనం అంత ఉంటుంది.

డైనోసరస్‌లు మాంసాహారులు, శాకాహారులు అని రెండు రకాలు ఉండేవి. వరదలు, కరువులు రాగా ఎండిపోయి వీటికి పెద్దది సంభవించి నప్పుడు మొక్కలు పూర్తిగా నశించిపోయాయి. దీనివల్ల శాకాహారులైన డైనోసరసులు పూర్తిగా నశించిపోయాయి. మాంసాహారులైన డైనోసరసులు శాకాహార డైనోసరసుమీద ఆధారపడి ఉండేవి కాబట్టి అవి క్రమంగా నశించిపోయాయి. వాతావరణం రాగా చల్లబడిపోయింది. డైనోసరసులు ఉష్ణమండలాలకే బాగా అలవాటు పడ్డాయి. కాబట్టి అవి క్రమక్రమంగా అంతరించిపోయాయి.

“ఒడ్డున ఉండి నదిని దాటలేనని నిరాశ పడటంకంటే [illegible] ప్రయత్నించడం మేలు.”

ప్రపంచంలో మిక్కిలి పెద్ద షిప్ వర్క్ షాప్

ఇటలీ మాన్‌ఫాల్కోన్ (Monfalcone) [illegible]వులో తీరానికి దూరంగా నూనె పరిశోధక ప్లాట్‌ఫారాల నిర్మాణానికి ప్రపంచంలో మిక్కిలి పెద్ద షిప్ వర్క్ షాప్ (25 అంతస్థుల కట్టడం) ప్రారంభమైంది. ఈ బ్రహ్మాండమైన ఓడ క్రేనులు పారిస్ (ఫ్రాన్స్)లో ఎఫిల్ టవర్‌కు సమానమైన [illegible]రువు ఎత్తగలుగుతాయి.

* * *

అంతరించిపోతూన్న 15 మిలియను మొక్కలు జంతువులు

పది దేశాలకు చెందిన సుప్రసిద్ధ శాస్త్రజ్ఞుల అభిప్రాయం ప్రకారం 'జీవావరణం'లో కలుగుతూన్న నష్టాన్ని అరికట్టకపోతే ఇక 15 సంవత్సరాలలో 15 మిలియను మొక్కలు మరియు జంతువుల జాతులు పూర్తిగా అంతరించిపోయే పరిస్థితులు ఏర్పడతాయి

ఐన్‌స్టైన్ వలయం కనుగొనబడింది

యునైటెడ్ స్టేట్స్‌లో ఒక రేడియో ఖగోళ శాస్త్రజ్ఞుడు మొదటిసారిగా ఐన్‌స్టైన్ వలయం కనుగొన్నాడు. ఇది (పరావలయం) కోడిగ్రుడ్డు ఆకారంలో ఏర్పడిన ఖగోళ భ్రాంతి. దూరంగా ఖగోళంలో ఉండే వస్తువు వల్ల రేడియో తరంగాల పరిక్షేపణం చే ఇది ఏర్పడింది. అమెరికన్ భౌతిక శాస్త్రజ్ఞుడు అల్బర్ట్ ఐన్‌స్టైన్ 1936 లో అటువంటివి ఉంటాయనే అభిప్రాయాన్ని వెల్లడిస్తూ కంటికి కనపడనంత చిన్నవిగా ఉంటాయని చెప్పాడు.

వెంట తరుముతూన్న నవ్వు



MONALISA


లియోనార్డో డావిన్సీ చిత్రీకరించిన 'మోనాలిసా' చిత్రం ప్రపంచ ప్రఖ్యాతి చెందినది. ఇది ఫ్రాన్స్ పారిస్‌లో ప్రభుత్వంలో బ్రహ్మాండమైన పబ్లిక్ గాలరీలో [illegible] ప్రదర్శింపబడుతూంది. ఈ చిత్రంలో మోనాలిసా ముఖంలో చిరునవ్వు వెంట తరుముతూన్నట్టు ఉంటుంది. అది నవ్వుతూండాలని లియోనార్డో చిత్రం వేసే టప్పుడు సంగీతం వాయిస్తే ఆనంద పరవశంతో ఆ నవ్వుముఖం అలా ఉంది [illegible]

[illegible]

2001 భారతదేశం-గ్రామీణ ప్రాంతాలు

శామ్ పిట్రోడా

సాంకేతిక, వైజ్ఞానిక శాస్త్రాన్ని సామర్థ్య వంతంగా ఉపయోగించుకోవడం ఒక్కటే ప్రస్తుతం మనం ఎదుర్కొంటున్న సమస్యలను సాధించుకోడానికి సాధ్యసాధనం జనాభా రెండింతలు పెరిగిపోయింది సాంకే



అటవీ సంరక్షణ విధానాలు ప్రవృద్ధిపొంది పరిసర వాతావరణం మెరుగుపడుతుంది.

గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు త్రాగడానికి తగినంత మంచినీటిని సరఫరా చేయగలుగుతాం. ప్రతి జిల్లాలోను నీటిపరిశోధక సంస్థలు ఏర్పడతాయి. పిల్లలకు ఆరోగ్య సంరక్షణ సేవలు లభిస్తాయి. ప్రాతిపదిక విద్యా సౌకర్యాలు ఏర్పడతాయి. వేటికంటె అప్పుడు పంటలు పుష్కలంగా ఉంటాయి. ప్రతి గ్రామానికి రాకపోకలు మరియు ఇతర

[illegible]

రంగాము

ఉత్పా[illegible]

[illegible]మైన వ్యవసాయక ఉత్పత్తి [illegible] మంచిరకం మందులు, [illegible] తాయి. ఆహార సమస్య [illegible] కరువులను, వరదలను [illegible] అధిగమించగల [illegible] నేర్పు [illegible] మంటాం. క్రొత్త సాంకేతిక సౌలభ్యాలకల్ల కణపరిపుష్టి (tissue culture) మరియు

[illegible] సగానికి [illegible] గం అంటే 50 శాతం మహిళలు. ఉద్యో[illegible] ములలో 3వ వంతు మహిళలు. పని గంటలో మూడింట రెండువంతులు మహిళలు పని[illegible] స్తారు. ఇంతకీ వారికి ప్రపంచం ఆదా[illegible] 10 వ వంతు మాత్రమే ముడు[illegible] తుంది. ప్రపంచపు ఆస్థిలో వీరికి 1 శాతం కంటే తక్కువ.

— రిపోర్ట్ ఆఫ్ వరల్డ్ కాన్ఫరెన్స్ ఆఫ్ ది యునైటెడ్ నేషన్స్ డికేడ్ ఫర్ వుమెన్ సౌజన్యంతో


రాకర్యాలు అభివృద్ధి పొందుతాయి. ఇదే రేపు అవతరిస్తున్న క్రొత్త దశాబ్దం.

వచ్చే దశాబ్దానికి ఇంధన వినియోగంలో నవ్యకల్పన ఏర్పడుతుంది. క్రమక్రమంగా బయోటెక్నాలజీ వల్ల మన అవసరాలకు కావలసినంత ఇంధనం ఏర్పడుతుంది. నెలకు ఆరు అడుగుల చొప్పున పెరిగే చెట్లను ఇప్పుడే పెంచుతున్నారు.

సౌరశక్తి ఇప్పటికంటే అప్పుడు ఎక్కువగా వినియోగంలోకి వస్తుంది. బయోటెక్నాలజీవల్ల మత్స్య పరిశ్రమ కూడా ఎంతో అభివృద్ధి పొందుతుంది. 120 సెకండ్ల కాలం 42°C థెర్మల్‌షాక్ (వేడి దెబ్బ)వల్ల చేపలు రెండింతలు అధికంగా పెరుగుతాయి. ఈ రహస్యం మనకు 5 సంవత్సరాలకు పూర్వం తెలియదు. ఫుడ్ ప్రాసెసింగ్ మరియు ఫుడ్ పాకింగ్‌ల్లో ఎన్నో క్రొత్త క్రొత్త రకాల తినుబండారాలు లభిస్తాయి. ఈనాడు సంచిలో పాలు ఆరు నెలలపాటు చెడిపోకుండా ఉంటాయి. ఇది విప్లవమే. ఇక 20 సంవత్సరాలలో మానవ నిర్మాణ శాస్త్రం (Engineering of man) ప్రచారంలోకి వస్తుంది. ఇదో పిచ్చి కల్పన అనుకుంటారేమో, కొంచెం విశాలదృష్టితో చూడండి.

—'జంటిల్‌మెన్' సౌజన్యంతో

'భారతదేశంలో ప్రప్రథములు



స్వతంత్ర్య భారతదేశపు మొదటి కమాండర్-ఇన్-చీఫ్	జనరల్ కె. ఎమ్. కరియప్ప.
ఇంగ్లీషు చానల్ మీదుగా ఈదిన మొదటి భారతీయ మహిళ	మిస్ ఆర్తీ సహా. (అప్పుడు శ్రీమతి ఆర్తీ గుప్తా)
మొదటి ఫీల్డ్‌మార్షల్	ఎస్. హెచ్. ఎఫ్. జె. మనెక్ షా.
మొట్టమొదటి నోబెల్ బహుమాన గ్రహీత	రవీంద్రనాథ్ టాగూర్.

ఇంగ్లండ్ సూయెజ్ కాలువను కొన్న విధానం

బ్రిటిషు ప్రధాన మంత్రి బెంజమిన్ డిస్రేలీ బ్రిటన్‌కి 1875 లో సూయెజ్‌పై అధికారాన్ని నాటకీయ విధానంలో సంపాదించాడు. ఈజిప్టు పాలకుడైన ఖెడైవ్ (Khedive) సూయెజ్ కాలువ షేరులను అమ్మకానికి



DISRAELI

ప్రకటించినప్పుడు డిస్రేలీ బ్రిటిష్ ప్రభుత్వం తరపున వాటిని కొనదలచాడు. దీనికి వెంటనే నాలుగు మిలియను పౌండ్లు అవసరమైంది. ఆ సమయంలో పార్లమెంటు సమావేశాలు జరగడంలేదు. సమాచారం అతి రహస్యంగా ఉంచవలసి వచ్చింది.

మరునాడు డిస్రేలీ తన కార్యదర్శిని జర్మన్ బాంకర్ అయిన లార్డ్ రాత్‌స్చైల్డ్ దగ్గరకు పంపి నాలుగు మిలియను పౌండ్లను తీసుకు రమ్మన్నాడు.

కావలసిన సొమ్ము చెప్పడంతోటే దీనికి 'పీ పూచీ ఏమిటి' అని జర్మన్ బాంకర్ అడిగాడు. దానికి అతడు "బ్రిటిషు ప్రభుత్వం" అన్నాడు.

కొద్ది రోజులలోనే వ్యాపారం పూర్తి అయింది. బ్రిటన్‌కి సూయెజ్ కాలువపై అధికారం దక్కింది. యూరప్ నుంచి ఇండియాకు, తూర్పుతీరాలకు దగ్గిర మార్గం ఏర్పడింది.

నమ్మలేని నిజాలు

ఒంటి కాలిమీద 33 గంటలు:

శ్రీలంకకు చెందిన ఎ. ఎస్. కుమార్ ఆనందన్ 1980 మే 16 నుండి 17 దాకా 33 గంటలసేపు ఒంటికాలిమీద నుంచున్నాడు.

•

రికార్డు కావింపబడిన – – మిక్కిలి పెద్ద కాబేజి:

1865 లో ఇంగ్లండ్ [illegible] ఒక రైతు మిక్కిలి పెద్ద కాబేజిని పెంచాడు. అది సుమారు 26 అంగుళాల చుట్టుకొలతతో 123 పౌండ్లు తూగింది.

•

అందరూ ఒకే పార్టీకి ఓటు వేసారు:

1862 లో ఉత్తర కరోలినాలో వారు అందరూ సాధారణ ఎన్నికలలో ఓటు వేయడానికి [illegible]. వారంతా ఒకే పార్టీ [illegible] పార్టీ అని [illegible] ఓటు వేసారు.

"ఉద్ధరించుకున్న ప్రతీ ఆత్మ ప్రపంచాన్ని అంతా ఉద్ధరిస్తుంది."

అక్కడా - ఇక్కడా

ప్రాచీన ఆర్టీఫాక్ట్స్ త్రవ్వబడ్డాయి

కొరియా నేషనల్ మ్యూజియంకు చెందిన శిల్పకళా ప్రజ్ఞుల బృందం దక్షిణ కొరియాలో సిర్కా 1వ శతాబ్దం త్రీహాన్ (Three Han) కాలానికి చెందిన ఒక సమాధిని త్రవ్వుతుండగా కొన్ని 'ఆర్టీ ఫాక్ట్స్' బ్రష్‌ల వంటి వ్రాత సాధనాలు బయల్పడ్డాయి. ఆ కాలంలో కొరియాలో వ్రాతకు సిరా ఉపయోగింపబడినట్లు దీనివల్ల తెలుస్తూంది. కొయ్యతో చేయబడిన శవపేటిక అతి ప్రాచీనమైనది.

పాంబన్ రోడ్ బ్రిడ్జి వంటి బ్రిడ్జి భారతదేశంలో మొట్టమొదటిది

సముద్రం మీదుగా రామనాథపురం జిల్లాలోని మండపాన్ని పుణ్యక్షేత్రమైన రామేశ్వరంతో కలుపుతూ నిర్మించబడిన పాంబన్ రోడ్ బ్రిడ్జి వంటి బ్రిడ్జి భారతదేశంలో మొట్టమొదటిది.

గంటకు 160 కి.మీ. వేగంతో రైళ్ళను నడపడానికి ఎలక్ట్రిక్ ఇంజనులు

పాసింజరు రైళ్ళను గంటకు 160 కి.మీ. అత్యధిక వేగంతో నడపడానికి భారతీయ రైల్వేవారు ఎలక్ట్రిక్ లోకోమోటివ్‌లను అభివృద్ధిపరచారు. ఢిల్లీ-బొంబాయి మరియు ఢిల్లీ-హౌరా మార్గాలలో నడిచే రాజధాని ట్రెయిన్‌ల వేగం గంటకు 120 కి.మీ.లు.

10 మిలియను సంవత్సరాల నాటి సముద్రపు పీతల శిలాజాలు

గుజరాత్ జునాగడ్ జిల్లాలో పోర్‌బందర్ తాలూకాకు చెందిన పిప్లియా (Piplia)

ప్రపంచంలో సుప్రసిద్ధ జంతు ప్రదర్శనశాలలు



ప్రపంచంలో సుప్రసిద్ధమైన జూలు (జంతు ప్రదర్శన శాలలు) లండన్ (ఇంగ్లండు), టోకియో (జపాను), సిడ్నీ (ఆస్ట్రేలియా), ప్రిటోరియా (దక్షిణ ఆఫ్రికా) నగరాలలో ఉన్నాయి. న్యూయార్క్ నగరంలో బ్రాంక్స్ జూ, సెంట్రల్ పార్క్ జూ, అమెరికాలో అతి ప్రాచీనమైన ఫిలడెల్ఫియా జూ, వాషింగ్టన్ DCలో నేషనల్ జూ, కాలిఫోర్నియాలో శాన్‌డియాగో జూ ముఖ్యమైనవి.

"ఆత్మ సాక్షాత్కారానికి అత్యంత ఉపయుక్తమైనది మానవ జన్మ."

గ్రామంలో 10 మిలియను సంవత్సరాలనాటి పురాతన కాలపు సముద్రపు పీతల శిలాజాలు గొనబడ్డాయి. అవి ఏ మార్పు చెందకుండా మొట్టమొదటి రూపంలో చెక్కుచెదరకుండా ఉన్నాయి.

పూర్తిగా పిల్లులు నివసించే ద్వీపము

హిందూమహాసముద్రంలో ఒక ద్వీపంలో పూర్తిగా పిల్లులే నివసిస్తున్నాయి సుమారు 100 సంవత్సరాలకు ముందు ఒక ఓడకు అపాయం సంభవించి పగిలిపోయినప్పుడు అవి ఇక్కడ చేరాయి. ఇప్పుడు అక్కడ 1000 పిల్లులు నివసిస్తున్నాయి. ఇవి సముద్రంలో చేపలు ఇతర జలచరాలను తింటాయి.

—'మిషా' సౌజన్యంతో

పేపర్ క్లిప్‌లమీద జరిపిన సర్వే

లండన్ లాయిడ్స్ బాంక్ వారు 1,00,000 పేపర్ క్లిప్‌లమీద జరిపిన సర్వే ఫలితాలు క్రింద సూచించినట్లు ఉన్నాయి. 20 శాతం మాత్రమే ఉద్దేశింపబడినట్టు సక్రమంగా ఉపయోగింపబడ్డాయి. 7,200 గార్టర్ బెల్టులకు తాత్కాలికంగా కొక్కీలుగా ఉపయోగింపబడ్డాయి. ఫోను లో మాట్లాడేటప్పుడు 14,163 వంచి విరిచి వేయబడ్డాయి. 19,413 పేకాటలో పాచీలుగా ఉపయోగించబడ్డాయి. 5,434 పళ్ళు కుట్టుకోడానికి, చెవిలో గువిలి తీసుకోడానికి ఉపయోగించబడ్డాయి. 3,916 క్లిప్పులు పైపును శుభ్రం చేసుకోడానికి, 5,308 గోళ్ళలో మట్టి తీసుకోడానికి ఉపయోగించగా మిగిలినవి క్రింద పారవేస్తే ఊడ్చేయబడ్డాయి, కొన్ని పిల్లలు మింగేశారు.

ప్రపంచంలో మిక్కిలి పెద్ద పైప్‌లైను

సైబీరియాలో యాంబర్గ్ నుండి CMEA (కౌన్సిల్ ఫర్ మ్యూచువల్ ఎకనామిక్ అసిస్టెన్స్) యూరోపియన్ దేశాలకు

మొత్తం రూ. 52 బిలియను



మందుల దొంగరవాణా తరువాత రెండవది ప్రపంచ వ్యాప్తంగా జంతువుల దొంగవ్యాపారం రూ. 52 బిలియను. ఏనుగు దంతాలు, రైనో కొమ్ములు, పాము చర్మాలు, చుక్కల పిల్లి చర్మాలు, తాబేలు చిప్పలు మొదలైనవి దొంగచాటుగా రవాణాచేసి అమ్ముతున్నారు. రైనో కొమ్ములు ధాతుపుష్టి కరమనడం, తాబేలు చిప్పలు ఫ్రెంచివారికి కళ్ళజోళ్ళకు ఎల్ట్లు కలిగించని ఫ్రేములుగా ముఖ్య అవసరం కావడం దీనికి కారణం.

— 'విజ్ఞాన ఎస్ ఎస్ ఎస్' సౌజన్యంతో

ఐశ్వర్యానికి అంతంలేదు, దారిద్ర్యానికి మొదలు లేదు.

గ్యాస్ పంపడానికి ప్రోగ్రెస్ పైప్‌లైన్ పని పూర్తి అవడానికి సిద్ధంగా ఉంది. చివరి భాగం 1,100 కి.మీ. వేసేటప్పటికి ప్రోగ్రెస్ ప్రపంచంలో మిక్కిలి పెద్ద పైప్‌లైను అవుతుంది. దీని పొడవు 4,605 కి.మీ. ఉంటుంది. 1990 నాటికి సోవియెట్ యూనియన్ పశ్చిమ సైబీరియా నుంచి సోవియెట్ యూనియన్‌లో యూరోపియన్ ప్రదేశాలకు ఇటువంటి 6 పైపు లైనులను పూర్తిచేస్తారు.

ఏ ఆర్ ఎస్ రాడారు నిర్మాణానికి భారతదేశం ప్రపంచంలో ఆరవ దేశం

హైదరాబాదులో హిందూస్థాన్ ఎయిరోనాటిక్స్ లిమిటెడ్ సంస్థ హైపవర్ కొహెరెంట్ ఎయిర్‌రూట్ సర్వైలెన్స్ రాడార్ (ARSR) అభివృద్ధిచేసిన తరువాత ప్రపంచంలో ఇటువంటి రాడార్ల ఉత్పాదనకు భారతదేశం ఆరవస్థానాన్ని పొందుతూంది. ఈ రాడారుకి 200 ఎన్ ఎమ్ ల రేంజ్ ఉంటుంది. ముఖ్యంగా ఇవి వాయు విమాన మార్గాలను అన్వేషిస్తుంది.

వజ్రాలు పొదిగిన బంగారపు పొడుం డబ్బీ 1,40,000 డాలర్లకు అమ్మబడింది

1872 లో విక్టోరియా మహారాణి క్రొత్త దేశాలను కనిపెట్టే ఆఫ్రికాదేశపు సర్ హెన్రీ వార్టన్ స్టాన్లీ అనే ఒక గొప్ప యోధుడికి వజ్రాలు పొదిగిన బంగారు ముక్కుపొడి డబ్బా ఇచ్చింది. దీనిని లండన్ వేలంలో 1,40,000 డాలర్లకు (రూ. 16,80,000) అమ్మారు.

మిక్కిలి వృద్ధ డచ్ పౌరురాలు మరణించింది

మిక్కిలి ముసలి డచ్ పౌరురాలు 'మార్గరెథా ఎయ్‌కెన్' (Margaretha Eyken) 110 వ సంవత్సరం వయస్సులో మరణించింది. ఈమె నేషనల్ లాంగివిటీ రికార్డును స్థాపించడానికి ఒక్కరోజు తక్కువగా ఉంది. పెళ్ళి చేసుకోకుండా ఉన్న ఈ డచ్ వనిత ఆమరణాంతం మంచి ఆరోగ్యంగా ఉంది.

ప్రపంచంలో అత్యధికంగా కూడబెట్టిన శక్తి

జపాను ప్రభుత్వ సంబంధమైన జపాన్ ఎటామిక్ ఎనర్జీ ఇన్‌స్టిట్యూట్ ఆగస్టు 25, 1988న అత్యధిక ప్రమాణంలో 700 మిలియన్ జౌలుల ఉష్ణశక్తిని జనింపచేసింది. యుఎస్ ఓక్‌రిడ్జ్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్‌లో ప్రయోగాత్మకంగా ఏర్పరచిన న్యూక్లియర్ ఫ్యూషన్ రియాక్టర్‌లో టోరాయిడాల్ కాయిల్ ఈ ఉష్ణశక్తిని జనింపచేసింది. (శక్తిని కొలుచుటకు ప్రమాణము జౌల్). ఇక్కడ ఉత్పాదింపబడిన ఉష్ణశక్తి ఒక్కొక్కటి 80 టన్నుల తూగుతూ మాగ్నెటిక్‌గా ఫ్లోటు అవుతున్న 170 కోచ్‌లను ఎత్తగల సామర్థ్యం ఉంటుంది.

— 'క్యోడో న్యూస్ సర్వీస్' సౌజన్యంతో

"పాపపరిహారమైతేనే పరమాత్మను దర్శించే జ్ఞానం జనిస్తుంది."

— భారతం

గ్రామంలో 10 మిలియను సంవత్సరాలనాటి పురాతన కాలపు సముద్రపు పీతల శిలాజాలు గొనబడ్డాయి. అవి ఏ మార్పు చెందకుండా మొట్టమొదటి రూపంలో చెక్కుచెదరకుండా ఉన్నాయి.

పూర్తిగా పిల్లులు నివసించే ద్వీపము

హిందూమహాసముద్రంలో ఒక ద్వీపంలో పూర్తిగా పిల్లులే నివసిస్తున్నాయి సుమారు 100 సంవత్సరాలకు ముందు ఒక ఓడకు అపాయం సంభవించి పగిలిపోయినప్పుడు అవి ఇక్కడ చేరాయి. ఇప్పుడు అక్కడ 1000 పిల్లులు నివసిస్తున్నాయి. ఇవి సముద్రంలో చేపలు ఇతర జలచరాలను తింటాయి.

—'మిషా' సౌజన్యంతో


పేపర్ క్లిప్‌లమీద జరిపిన సర్వే

లండన్ లాయిడ్స్‌బాంక్‌వారు 1,00,000 పేపర్ క్లిప్‌లమీద జరిపిన సర్వే ఫలితాలు క్రింద సూచించినట్లు ఉన్నాయి. 20 శాతం మాత్రమే ఉద్దేశింపబడినట్టు సక్రమంగా ఉపయోగింపబడ్డాయి. 7,200 గార్టర్ బెల్టులకు తాత్కాలికంగా కొక్కీలుగా ఉపయోగింపబడ్డాయి. ఫోనులో మాట్లాడేటప్పుడు 14,163 వంచి విరిచి వేయబడ్డాయి. 19,413 పేకాటలో నాణేలుగా ఉపయోగించబడ్డాయి. 5,434 పళ్ళు కుట్టుకోడానికి, చెవిలో గులివి తీసుకోడానికి ఉపయోగించబడ్డాయి. 3,916 క్లిప్పులు పైపును శుభ్రం చేసుకోడానికి, 5,308 గోళ్ళలో మట్టి తీసుకోడానికి ఉపయోగించగా మిగిలినవి క్రింద పారవేస్తే ఊడ్చేయబడ్డాయి, కొన్ని పిల్లలు మ్రింగేశారు.

ప్రపంచంలో మిక్కిలి పెద్ద పైప్‌లైను

సైబీరియాలో యాంబర్గ్ నుండి CMEA (కౌన్సిల్ ఫర్ మ్యూచువల్ ఎకనామిక్ అసిస్టెన్స్) యూరోపియన్ దేశాలకు

మొత్తం రూ. 52 బిలియను



మందుల దొంగరవాణా తరువాత రెండవది ప్రపంచ వ్యాప్తంగా జంతువుల దొంగ వ్యాపారం రూ. 52 బిలియను. ఏనుగు దంతాలు, రైనోకొమ్ములు, పాముచర్మాలు, చుక్కల పులి చర్మాలు, తాబేటి చిప్పలు మొదలైనవి దొంగవాటుగా రవాణాచేసి అమ్ముకున్నారు. రైనోకొమ్ములు ధాతువృద్ధికరమవడం, తాబేటి చిప్పలు ఫ్రెంచివారికి కళ్ళజోళ్ళకు ఎలర్జీలు కలిగించని ఫ్రేములుగా ముఖ్య అవసరం కావడం దీనికి కారణం.

— 'పిటిఐ-ఎన్ ఎఫ్ ఎస్' సౌజన

"ఐశ్వర్యానికి అంతంలేదు, దారిద్ర్యానికి మొదలు లేదు."

గ్యాస్ పంపడానికి ప్రోగ్రెస్ పైప్‌లైన్ పని పూర్తి అవడానికి సిద్ధంగా ఉంది. చివరి భాగం 1,100 కి.మీ. వేసేటప్పటికి ప్రోగ్రెస్ ప్రపంచంలో మిక్కిలి పెద్ద పైప్‌లైను అవుతుంది. దీని విడివి 4,605 కి.మీ. ఉంటుంది. 1990 నాటికి సోవియెట్ యూనియన్ పశ్చిమ సైబీరియా నుంచి సోవియెట్ యూనియన్‌లో యూరోపియన్ ప్రదేశాలకు ఇటువంటి 6 పైపు లైనులను పూర్తిచేస్తారు.

ఏ ఆర్ ఎస్ రాడారు నిర్మాణానికి భారతదేశం ప్రపంచంలో ఆరవ దేశం

హైదరాబాదులో హిందూస్థాన్ ఎయిరోనాటిక్స్ లిమిటెడ్ సంస్థ హైపవర్ కొహెరెంట్ ఎయిర్‌రూట్ సర్వైలెన్స్ రాడార్ (ARSR) అభివృద్ధిచేసిన తరువాత ప్రపంచంలో ఇటువంటి రాడార్ల ఉత్పాదనకు భారతదేశం ఆరవస్థానాన్ని పొందుతూంది. ఈ రాడారుకి 200 ఎన్ ఎమ్ ల రేంజ్ ఉంటుంది. ముఖ్యంగా ఇవి వాయు విమాన మార్గాలను అన్వేషిస్తుంది.

వజ్రాలు పొదిగిన బంగారపు పొడుం డబ్బీ 1,40,000 డాలర్లకు అమ్మబడింది

1872 లో విక్టోరియా మహారాణి కొత్త దేశాలను కనిపెట్టే ఆఫ్రికాదేశపు సర్ హెన్రీ మార్టన్ స్టాన్లీ అనే ఒక గొప్ప యోధుడికి వజ్రాలు పొదిగిన బంగారు ముకు ́డి డబ్బా ఇచ్చింది. దీనిని లండన్ వేలంలో 1,40,000 డాలర్లకు (రూ. 16,80,000) అమ్మారు.

మిక్కిలి వృద్ధ డచ్ పౌరురాలు మరణించింది

మిక్కిలి ముసలి డచ్ పౌరురాలు 'మార్గరెథా ఎయ్‌కెన్' (Margaretha Eyken) 110వ సంవత్సరం వయస్సులో మరణించింది ఈమె నేషనల్ లాంగివిటీ రికార్డును స్థాపించడానికి ఒక్క రోజు తక్కువగా ఉంది. పెళ్ళి చేసుకోకుండా ఉన్న ఈ డచ్ వనిత ఆమరణాంతం మంచి ఆరోగ్యంగా ఉంది.

ప్రపంచంలో అత్యధికంగా కూడబెట్టిన శక్తి

జపాను ప్రభుత్వ సంబంధమైన జపాన్ ఎటామిక్ ఎనర్జీ ఇన్‌స్టిట్యూట్ ఆగస్టు 25, 1988న అత్యధిక ప్రమాణంలో 700 మిలియన్ జోలుల ఉష్ణశక్తిని జనింపచేసింది. యుఎస్ ఓక్‌రిడ్జ్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్‌లో ప్రయోగాత్మకంగా ఏర్పరచిన న్యూక్లియర్ ఫ్యూషన్ రియాక్టర్‌లో టోరాయిడాల్ కాయిల్ ఈ ఉష్ణశక్తిని జనింపచేసింది. (శక్తిని కొలుచుటకు ప్రమాణము జోల్). ఇక్కడ ఉత్పాదింపబడిన ఉష్ణశక్తికి ఒక్కొక్కటి 80 టన్నులు తూగుతూ మాగ్నెటిక్‌గా ప్లేటు అవుతున్న 170 కోటింగు ఎత్తుగల

"పాపపరిహారమైతేనే పరమాత్మను దర్శించే జ్ఞానం జనిస్తుంది."

— భారతం

వీరిని గురించి తెలుసుకోండి

అండ్రూ కార్నీజ్ (1835-1919):

సుప్రసిద్ధ అమెరికా పారిశ్రామికవేత్త మరియు పరోపకారి, కరుణారసహృదయుడు. స్కాట్ దేశానికి చెందిన చేనేత నిపుణుని కుమారుడు. నిరుపేదగా ఉంటూ గొప్ప



ANDREW CARNEGIE

మిలియనీరుగా మారాడు. అమెరికాలో బెసి మర్ (Bessemer) విధానంలో మొట్టమొదట ఇతడు స్థాపించిన స్టీల్ ప్లాంట్ క్రమ క్రమంగా దేశంలో ముఖ్యమైన వ్యాపారంగా పరిణమించింది. ఇతడు రిటైరు అయినప్పుడు తాను సంపాదించిన మొత్తం 500 మిలియను డాలర్లు పాఠశాలలకు, గ్రంథాలయాలకు దానం చేసాడు.

* * *

లోకమాన్య గంగాధర తిలక్ (1851-1920):

లోకమాన్య అని పిలువబడే తిలక్ గొప్ప మరాఠీ రచయిత. రాజకీయవేత్త. హిందూ మతాన్ని పునరుద్ధరించి గణపతి ఉత్సవం, శివాజీ ఉత్సవం వంటి ఉత్సవాలను ప్రారంభించాడు. ప్రసిద్ధికెక్కిన రాజకీయ నాయకుడుగా పేరు పొందాడు హోమ్ రూల్ లీగ్‌ను ప్రారంభించాడు.

* * *

బుద్ధుడు (సిద్ధార్థగౌతమ - 563-483బిసి):

బౌద్ధమత స్థాపకుడు. నేపాల్ సరిహద్దు ప్రాంతంలో కపిలవస్తు రాజ కుమారుడు. ఇతడు రాజ్యమును వదలి, భౌతిక సుఖాలను

(మిగతా 64 వ పేజీలో)

అనాస-విటమినులకు ముఖ్య ఆధారము

మంచి రుచికరమైన ఉష్ణమండలపు ఫలం అనాసపండు. దీంట్లో విటమిను A,B,C లు పుష్కలంగా లభిస్తాయి. ఆల్కహాల్, కాల్షియం సిట్రేటు, సిట్రిక్ ఆసిడ్, వినిగర్ మొదలైన వాటిని తయారుచేయడానికి అనాసపండు రసాన్ని ఉపయోగిస్తారు. భారత దేశంలో సుప్రసిద్ధమైన 'క్యూ' రకం డబ్బాల్లో నిల్వ ఉంచడానికి అనువైనది. ఇది ముక్కలుగాను, రింగులుగాను డబ్బాల్లో నిలువచేయబడుతుంది. అనాసపండు రసం కూడా నిల్వచేయవచ్చు.

"దేహంలోనే ఆత్మ ఉంటుంది. దేహం ఆత్మ కాదు, ఆత్మ దేహం కాదు."

స్వాతి

ఇళ్లల్లో కన్నడం మాట్లాడుకుంటున్నా కర్ణాటాంధ్రోత్కళ ద్రావిడ రాజ్యములతో కూడిన దక్షిణ భారతమంతా ఏకచ్ఛత్రాధిపత్యంతో ఏలిన రాయలు తన ఆస్థానంలో అన్ని భాషల కవి పండితులను



Maharaja Sri Swathi Thirunal

ఆదరించి పోషించాడు. అష్టదిగ్గజాలని పేరుపొందిన ఆంధ్ర కవితాపితామహుడు అల్లసాని పెద్దనాది కవీశ్వరులను పోషించి స్వయంగా ఆముక్తమాల్యద అనే మహా ప్రబంధాన్ని తెలుగులోనే వ్రాయడంవల్ల దేశభాష లన్నిటిలోను తెలుగుకు ఉన్న ప్రత్యేకత విదితమైంది. ఈ ఆకర్షణవల్లనే అనాంధ్రులైన అనేకులు దక్షిణాత్యులు, వాగ్గేయకారులు తమ మాతృభాషలో కంటే తెలుగులో అశేషమైన కృషి చేశారు. కర్ణాటక సంగీతాన్ని మహావృక్షంగా అ॰

త్యాగరాజుకు శిష్యపరంపరలో అనేకమంది ఆంధ్రేతరులు తెలుగులో కృతులు చేశారు. మలయాళం మాతృభాషగా కలిగిన తిరువాన్కూరురాజు స్వాతి తిరునాళ్ సంస్కృతాంధ్రాలలో ఎన్నో కృతులు వెలయించాడు.

ట్రావెన్కూర్ (ఇప్పుడు కేరళలో ఉంది) సంస్థానాధీశుడైన స్వాతి తిరునాళ్ 34 సంవత్సరాల చిన్నవయసులో 1847 లో మరణించాడు. ఇతడు సంగీత రసికుడు, కళాభిమాని. రాజరాజవర్మ కుమారుడైన స్వాతి తిరునాళ్ 16 వ సంవత్సరం వయస్సులో సింహాసనాన్ని అధిష్టించాడు. 18 సంవత్సరాల పరిపాలనలో ఇతడు తన రాజ్యంలో ప్రజల సంక్షేమానికి పాటుపడ్డాడు. ఆంగ్లం బోధించే ఇంగ్లిషు పాఠశాలలను నెలకొల్పాడు. న్యాయ విధానాన్ని ఆధునీకరణం చేసి, వ్యవసాయాభివృద్ధికి, ఇంజనీరింగ్, సాంకేతిక పరిజ్ఞానాభివృద్ధికి, ఖగోళ శాస్త్రాభివృద్ధికి తోడ్పడి, వార్తా పత్రికలకు ప్రోత్సాహం కల్పించాడు

బాల్యంలోనే ఇతడికి సుప్రసిద్ధ కవి, గాయకుడు, నాటకకర్త అయిన ఇరాయిమ్మాన్ తంపి యొక్క మరియు క్షీరాధిశాస్త్రి అనే ఆధ్యాత్మిక గురువుయొక్క సాన్నిధ్య సౌభాగ్యం లభించింది. 13 వ సం.రం. వయస్సులో ఇతడు సంస్కృతం, - - పారశీకము, అరబ్బీ, తెలుగు,


కన్నడం, మరాటీ మరియు హిందుస్థానీ భాషలలోను, మాతృభాష మలయాళంలోను అశేష పాండిత్యాన్ని సంపాదించాడు. తమిళనాడు తంజావూరులో మేరుస్వామి అనే సంగీత భక్తుడు ఇతడికి ఉత్తమ సంగీత రహస్యాలన్నీ చెప్పాడు.

స్వాతి తిరునాళ్ సాంప్రదాయ సిద్ధంగా ప్రచారంలో ఉన్న రాగాలలోనే గాక, ద్విజావంతి, శుద్ధభైరవి, లలిత పంచమం వంటి అపూర్వ రాగాలలో కూడా కీర్తనలు రచించాడు. ఈనాడు ప్రచారంలో ఉన్న మోహినీ అట్టం నృత్యగీతాలన్నీ ఇతడు రచించినవే. హిందుస్థానీ రాగాలలో ఇతడు రచించిన పాటలవల్లే భారతీయ వాగ్గేయకారులలో ఇతడికి ముఖ్యస్థానం లభించింది.

రాగమాలికలను రచించుటలో ఇతడు చతురుడు. ఇతడి రచనలు వ్యక్తిత్వమైన గాంభీర్యతతోను సంగీత సౌభాగ్యంతోను అలరారుతూంటాయి. భక్తిభావ గర్భితమైన ఇతడి పాటలు మిక్కిలి సుందరమైనవి భరతనాట్యం, కథాకళి మేళవింపులతో కూడిన మోహినీ అట్టం అనే నృత్యం ఈతడి ఆదరాభిమానాలతో బాగా ప్రవృద్ధి పొందింది. ఇతడి ఆస్థానంలో పాశ్చాత్య వాద్యం పిడేలు (వయొలిన్) తంజావూరు వడివేల్ సహాయంతో కర్ణాటక సంగీతానికి వప్పేటట్లు అనుసరింపబడింది.

స్వాతి తిరునాళ్ నాట్యానికి కూడా విశేష జాను కల్పించాడు. తంజావూరు సీరల్, శ్రీరంగం నాగరత్నం, తంజావూరు కనక మాల, తిరుచెందూరు రామనాథమాణిక్కం నాట్య నిపుణులు ఇతడి ఆస్థానంలో నాట్య ప్రదర్శనలు చేసి సత్కారాన్ని అందుకున్నారు. ఉత్తరాది హిందూస్థానీ సంగీతాన్ని, దక్షిణాది శాస్త్రీయ సంగీతాన్ని సరిసమానంగా పోషించి జాతీయ సమైక్యతకు దారిచూపిన సంగీత రసికుడు స్వాతి తిరునాళ్.

లోతుగా జలాశయం



ఇరాన్ సరిహద్దు ప్రదేశాలలో కోపెట్ దాగ్ పర్వత శ్రేణి క్రిందభాగంలో కారాకుమ్ ఎడారి అంతమయ్యే ప్రదేశాలలో 70 మీటర్ల లోతుగా భూగర్భ జలాశయం ఒకటి ఉంది. ఇక్కడి ఉష్ణోగ్రత 37° సెంటీగ్రేడు — ఎప్పుడూ స్థిరంగా ఉంటుంది. లోపలికి నీటి మట్టం దగ్గరికి 260 కాంక్రీటు మెట్లు కట్టబడ్డాయి. 15 నిమిషాలపాటు ఈ నీటిలో స్నానంచేసిన వారు ఎంతో హాయిని అనుభవిస్తారు. అపురూపమైన బెర్రిలియం, జర్కోనియం, వెనేడియం, కోబాల్టులతో సహా ఇతర 27 రసాయనిక మూలపదార్థాలు ఈ జలాశయం నీటిలో కరిగి [illegible] అయింది

బహుమతి పొందిన వ్యాసం

పంచాయతీ పాలనము

పి.ఇ.ఎస్. పట్నాయక్, శ్రీకాకుళం

ప్రజలచే ఏర్పాటు కాబడి అధికారాన్ని సంపాదించుకుని ప్రభుత్వాలు స్థాపించిన వారు ప్రజలకు తమ కార్య నిర్వహణద్వారా బాధ్యులన్న భావానికి జరిగిన రూపకల్పన పంచాయతీ పాలన.

రాజరిక పాలనలో రాజ్యం గ్రామ, పట్టణ, నగర స్థాయీలుగా ఏర్పడి పరిపాలనలో వికేంద్రీకరణ సాధించుటద్వారా గ్రామ సీమల్ని ఆర్థికంగాను, విజ్ఞానదాయకంగాను తీర్చిదిద్దగలిగాయి.

గ్రామస్థాయిలో కొన్ని గ్రామాలకు పంచాయతీలు ఆధిపత్యం వహించి వాటినుండి నిధులు సంపాదించి రాష్ట్రకేంద్ర ప్రభుత్వాల నుండి పొందిన గ్రాంటులతో పంచాయితీ పరిధిలో గ్రామాల సౌభాగ్యాలకు నిరంతరం పాటుపడతాయి.

రాష్ట్రకేంద్ర స్థాయీలలో తీసుకున్న విధాన నిర్ణయాలే గ్రామ సౌభాగ్యానికి మూలాధారం. ప్రణాళికలలో కేటాయించిన నిధులను పొంది దేశ సౌభాగ్య కృషిలో తమ వంతు భాగాన్ని సక్రమంగా నిర్వహిస్తూ ఉత్తమ పంచాయితీలుగా తీర్చిదిద్దుటలో పంచాయితీల కృషి ఎంతో ఉంది.

పంచాయితీలోని సభ్యులు ఒక్కొక్కరు ఒక్కొక్క అంశాన్ని విధిగా పరిశీలించి మిగిలిన కమిటీ సభ్యులతో సమావేశమై తమకున్న ఆదాయ వనరులనుబట్టి ప్రాధాన్యతను అనుసరించి నిధులను వినియోగించి గ్రామాలను ఆర్థికంగా, సాంఘికంగా, రాజకీయంగా చైతన్యవంతంచేస్తే గాంధీజీ కన్న కలలు సఫలం కాగలవు.

దురదృష్టవశాత్తు పంచాయతీ నిర్వహించవలసిన నిధులలో వ్యక్తిగత స్వార్థం, పార్టీ

చరిత్రలో మొట్టమొదటి బిలియనీరు



సుప్రసిద్ధ అమెరికన్ పారిశ్రామిక వేత్త సర్ జాన్ డి. రాక్‌ఫెల్లర్ (1839 - 1937) ప్రపంచచరిత్రలో మొట్టమొదటి బిలియనీరు. 90 వ పడిలో అతడు బిలియనీరు అనిపించుకున్నాడు. ఒకప్పుడు యునైటెడ్ స్టేట్స్‌లో 90 శాతం నూనె ఉత్పాదన ఇతడిచే నిర్వహించబడింది.

దురభిమానాలు చాలాచోట్ల తలలు ఎత్తుతున్నాయి. ఇవి తొలగని నాడు అభివృద్ధి 'గాలిమేడ' కాక మానదు.

పంచాయతీ ప్రజలందరి సౌభాగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రామాలలో గ్రంథాలయాల స్థాపన, కుటీర పరిశ్రమల ప్రోత్సాహం, విద్యుచ్ఛక్తి సదుపాయాలు, రవాణా సౌకర్యాలు, చిన్నచిన్న వ్యాజ్యాలలో సమర్థవంతమైన తీర్పులు, పన్నుల సక్రమ వసూలు, బాధ్యతల నిర్వహణలో విఫలులైన వారి తొలగింపు వంటి పనులు సక్రమంగా నిర్వహించగలిగితే పంచాయితీ భాసిల్లుతుంది.

సర్పంచ్, మునసబు, గ్రామాభ్యుదయకారులు, ఇతర ఉన్నత అధికారులు పాలనలో తమ సహాయ సహకారాలను అందిస్తూ బాధ్యతాయుతంగా ముందుకు వస్తే పంచాయతీ ఉత్తమ పంచాయితీగా గణుతికెక్క గలదు.

* * *

ఎ. రాములు, మహబూబాబాద్

భారత ప్రజాపాలిత వ్యవస్థలో పంచాయితీల పాత్ర పేరుకు మాత్రమే ఘనమైనది. దేశాన్ని వ్యావసాయకంగా పటిష్ఠవంతం చేసే పట్టుకొమ్మలు పల్లెలని పాలకులు అన్నారు. 7 లక్షలకు పైగా గ్రామాలు గల ఈ దేశంలో 80 శాతం ప్రజలు పల్లెపట్టులలోనే నివసిస్తున్నారు. నిరక్షరాస్యుల సంఖ్య ఇక్కడే అధికం. రాష్ట్రశాసన సభ్యులు, లోక్‌సభ సభ్యులు, కలెక్టరు ఇతర ఉన్నతాధికారులు వీరిపై అధికారాన్ని నెరపుతున్నారు. తమకు వచ్చిన గ్రామాలను అభివృద్ధిచేస్తూ మిగిలిన వాటిని విస్మరిస్తున్నారు. ఈ విధానం నీతి బాహ్యమైనది. పంచాయతీ వ్యవస్థలో పంచాయితీలకు నియమబద్ధంగా ఎన్నికలు నిర్వహించి అభివృద్ధి పనులపై పూర్తి అధిపత్యం ఇవ్వాలి.

ఆయా గ్రామాల నీటి వనరులు, రహదారులు, విద్య ఆరోగ్యము, గృహకల్పన, పశుపోషణ మొదలగువాటి నిర్వహణకు మూలధనమును రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు అందించాలి. గ్రామంలో పనిచేసే ఉద్యోగులు అజమాయిషీని స్థానిక పంచాయితీలకు ఇవ్వాలి. మధ్య దళారీలు లేకుండా గ్రామస్థులు ప్రభుత్వాలిచ్చే ఆర్థిక సహాయంతో బడి, నీటి చెరువులు, బావులు, రోడ్లు ఇతర

ప్రపంచంలో సాలీనా వర్షపాతం

ఈశాన్య భారతదేశం మేఘాలయాలో సుమారు 1,313 మీటర్ల ఎత్తున ఉండే చిరపుంజిలో ప్రపంచంలో సాలీనా వర్షపాతం అత్యధికంగా రికార్డు అవుతుంది. 1861 జూలై ఒక్క మాసంలో ఇక్కడ 9,299 మి.మీ.ల అత్యధిక వర్షపాతం రికార్డు అయింది. 20వ శతాబ్దంలో 1974 లో ఇక్కడి అధికంగా రికార్డు అయిన వర్షపాతం 24,555.3 మి.మీ.లు. ఇటీవల వర్షపునీటిని నిల్వచేసే చెట్లు నాశనం చేయడంవల్ల ఈ ప్రదేశం మెల్లిగా ఎండిపోతుంది. నీటి [illegible] వాం వైపు ప్రవహించి నదుల [illegible] న్నాయి.

నిర్మాణాలు వారే చేపట్టి నిర్మించుకోవాలి. నిరుపేద రైతు కూలీలకు వ్యవసాయ భూముల పంపిణీ, పాడిపశువుల పంపిణీ, మురుగునీటి కాలువల నిర్మాణం, పారిశుద్ధత. మంచినీటి సరఫరా, సన్న చిన్నకారు రైతాంగానికి రుణసౌకర్య కల్పన మొదలగు అధికారాలు పంచాయితీలకు ఇవ్వాలి. ఖర్చులు, రాబడి ఆడిట్ చేయించి ప్రజల ముందుంచాలి. గ్రామాలలోను, పట్టణాలలోను అన్ని మతాల వారిని సమైక్యపరచి శాంతిని కాపాడాలి మధ్యతరహా పరిశ్రమలను గ్రామీణ ప్రాంతాలలో నెలకొల్పాలి. పల్లె వాడలకు టివి కమ్యూనికేషన్ సదుపాయాలు విస్తృతంగా కల్పించబడాలి. పంచాయితీలు గ్రామాలలో చిన్న చిన్న తగవులను సంప్రదింపుల ద్వారా పరిష్కరించాలి.

* * *

వి. అరుణలత, చెన్నూరు

పంచాయతీ పాలనము అంటే అయిదుగురు సభ్యులు కూడి గ్రామమును పాలించే సభ. ఈ పంచాయతీ పద్ధతి పూర్వం రాజుల కాలం నుంచీ అమలులో ఉన్నట్లు చరిత్రవల్ల తెలుస్తూంది. ఆ కాలంలో పంచాయతీ పాలనలో గ్రామ శ్రేయస్సే ప్రధానంగా ఉంటుండేది. న్యాయ విచారణ కూడా పంచాయితీలు చేసేవి.

కానీ ఇప్పుడు గ్రామ పంచాయితీలలో ఎన్నికలు ప్రధాన పాత్ర వహిస్తున్నాయి. దానికి తోడు రాజకీయ పార్టీలు మద్దతు కూడా ఉండుటచే కలుషిత వాతావరణం ఏర్పడింది. పల్లెలలో కక్షలు, వర్గాలు చోటు చేసుకున్నాయి. అప్పటి ప్రశాంతత ఇప్పుడు లేకుండా పోయింది.

పంచాయితీ సభ్యులను ప్రెసిడెంటును వేరుగా ప్రజలే ఎన్నుకుంటారు. వీరు 5 సంవత్సరాలు పదవిలో ఉంటారు. ఇప్పుడు రాజకీయ కాలుష్యంవల్ల స్వార్థం ఎక్కువైనందున గ్రామాభివృద్ధి కుంటుపడుతూంది. పంచాయితీలు నామమాత్రంగా నడుస్తున్నాయి.

పంచాయితీలు బాగా పనిచేసినప్పుడు గ్రామాలు బాగుపడతాయి. అప్పుడే దేశాభి

(మిగతా 62వ పేజీలో)

చెట్లలో నివసించే వడ్రంగి పిట్ట

సంతోష్‌కుమార్ గుప్త

వడ్రంగిపిట్ట పేరుకు తగినట్టుగా చెట్లకొమ్మలకు, బోదెలకు రంధ్రాలు చేసి వాటిలో గూడు నిర్మించుకుంటుంది. దీనికోసం ప్రత్యేకంగా దీని ముక్కు చాలా బలిష్ఠంగా ఉంటుంది. బంగారువర్ణం వీపు కలిగిన వడ్రంగి



WOODPECKER

పిట్టలు మిక్కిలి సామాన్యమైనవి. అనేకచోట్ల కనిపించేవి. అనేక రంగులతో చాలా అందంగా ఉండే పక్షి ఇది. తలమీద ఎరుపు రంగు తురాయి ఉంటుంది శరీరం పైభాగం బంగారు పసుపు చాయలో ఉంటుంది. ఆడ పక్షులకు మాత్రం తలమీద నలుపు చారల తెల్లని తురాయి ఉంటుంది. సాధారణంగా మైనా పరిమాణంలో ఉండి దేశంలో విస్తారంగా చెట్లు పెరిగేచోట్ల నివసిస్తుంది.

వడ్రంగిపిట్ట శరీరంలో ముఖ్యాంగం దాని ముక్కు. గట్టిగా ఉండే చెట్ల బోదెలకు, కొమ్మలకు రంధ్రాలు చేసి గూళ్ళు కట్టుకోడానికి, చెట్ల బెరడును తీసి లోపల పురుగులను తినడానికి, నేలలో మట్టిని త్రవ్వి మట్టిలో పురుగులను తినడానికి వీలుగా దీని ముక్కు మిక్కిలి గట్టిగా బలిష్ఠంగా ఉంటుంది. దీని తోక పొట్టిగా, బిరుసుగా ఉంటుంది. చెట్ల బోదెలమీద నిటారుగా నిలుచుండి ముక్కుతో రంధ్రాలు చేసేటప్పుడు, గూళ్ళు కట్టుకునేటప్పుడు, ఆహారం వెతుక్కునేటప్పుడు పడిపోకుండా తోక ఆధారపడుతుంది.

సుభాషితాలు

పరగ రాతిగుండు పగుల గొట్టవచ్చు
కొండలన్ని పిండిగొట్టవచ్చు
కఠినచిత్తు మనసు కరిగింపగా రాదు
విశ్వదాభిరామ వినురవేమ!

[అతి సునాయాసంగా రాతిగుండును పగులగొట్టవచ్చు. కొండలను పిండి చేయవచ్చు. కాని కఠినచిత్తము గలవాని మనస్సును కరిగింపలేము.]

• • •

స్వానుభూతి లేక శాస్త్ర వాసనంచే
సంశయంబు విడదు సాధకునకు
చిత్రదీపమునను చీకటి పోవదు
విశ్వదాభిరామ వినురవేమ!

[ఎన్ని శాస్త్రాలు చదివినా స్వంత అనుభవం లేకపోతే అజ్ఞానం నశించదు. బొమ్మలో దీపం చీకటిని పోగొట్టలేదు.]

''ఆశ లేకపోతే అభివృద్ధి లేదు

వడ్రంగిపిట్ట కాళ్ళకు నాలుగు వ్రేళ్ళు. రెండు ముందుకు, రెండు వెనుకకు ఉంటాయి. దీని నాలుక ఇతర పక్షుల నాలుక కంటే పొడవుగా ఉంది, జిగట పదార్థంతో ఉంటుంది. చెట్ల తొర్రలో నాలుక చాచినప్పుడు చిన్న చిన్న పురుగులు, కీటకాలు దీనికి అంటుకుంటాయి.

వడ్రంగిపిట్ట రంధ్రాలు చేసేటప్పుడు టక్ టక్ మనే శబ్దం వినిపిస్తుంది. ఆగి ఆగి ఈ శబ్దం 2-3 సెకండ్లకొకసారి వినిపిస్తుంది. సాధారణంగా జతకూడే సమయంలో ఇతర పక్షులకు ప్రకటించడానికి ఇది ఉపయోగపడుతుంది.

జతకూడే సమయం సాధారణంగా ఫిబ్రవరి నుంచి జూలై వరకు ఉంటుంది. ఒక నెల ముందుగానే గూడు కట్టుకోవడం ప్రారంభిస్తుంది. కొమ్మలోనో లేక బోదెలోనో గుండ్రపాటి రంధ్రం దీని గూడు. ఈ రంధ్రం లోపల గ్రుడ్లు పెట్టడానికి గది ఏర్పాటు చేస్తుంది. సాధారణంగా మూడు తెల్లటి గ్రుడ్లను పెడుతుంది. మగ ఆడపక్షులు రెండూ గూటిలో పనులు నిర్వహించుకుంటాయి.

అటవీ సంరక్షణలో వడ్రంగిపిట్ట ఎంతో ముఖ్యపాత్రను వహిస్తుంది. వడ్రంగిపిట్ట చేసిన రంధ్రాలు గూళ్ళలోను, తొర్రలలోను నివసించే పక్షులకు ఆధారంగా ఉంటాయి. ముఖ్యంగా చెట్లబోదెలకు పురుగులు పట్టినప్పుడు వడ్రంగిపిట్టలు వీటిని తింటాయి. చెడిపోయిన చెట్లబెరడును ఒలిచేస్తాయి. దీనివల్ల అపాయకరమైన కీటకాలు, పురుగులు ప్రవృద్ధికావు.

—'పిఐబి-ఎన్ఎఫ్ఎస్' సౌజన్యంతో

ఆత్మచింతన మానుకో
ఇతరులను గురించి చింతించటం ప్రారంభించు



కాలాలు మూడు. భూత, భవిష్యద్వర్తమానాలు. ఏనాడో వెనుక భూతకాలంలో జరిగిపోయినదానికోసం మదనపడిపోతూంటే మనిషి జరుగుతూన్న వర్తమాన కాలానికి తగినట్టుగా జీవించలేడు. రాబోయే భవిష్యకాలంలో సమర్థవంతంగా జీవించలేడు. అయిపోయినదానికోసం విచారించడం నిష్ఫలం, నిరర్థకం. నిరాశనావ్ని, అహంకారాన్ని ప్రకటించుకోవడం తప్ప వేరేమి కాదు. ఈ విషవలయంలోంచి తప్పించుకోడానికి ఒకటే మార్గం – నీ గురించి నీవు చింతించుకోవడం మాను. ఇతరులను గురించి చింతించడం ప్రారంభించు. ఇతరులకు ఏదైనా చేయడానికి పూనుకుంటే నీ మనసుకి భారం తగ్గుతుంది. ఈరోజు [illegible] ఏదైనా సత్కార్యం చేయడానికి ప్రారంభిస్తే గతం వెనక్కి వెళ్ళిపోతుంది. వర్తమానం అనే ప్రస్తుతాన్ని, రాబోయే భవిష్యత్తును ధైర్యంగా ఎదుర్కొంటావు. దగ్గరగా ఉండి [illegible] లభించే ఔషధంకంటే సౌలభ్య [illegible]

నేనే వాడు - వాడే నేను

ఒక ఊరిలో ఒక యజమాని నివసిస్తూండే వాడు. అతడికి నల్లమందు అలవాటు. ప్రతిరోజూ నల్లమందు వేసుకుని తాత్కాలికంగా ప్రపంచం మరచిపోయి మత్తెక్కి ఏదో ఊహా ప్రపంచంలో ఉంటూండేవాడు. అదే సుఖం ఆనందం అతడికి. ఇతడు ఒకనాడు పడవమీద ప్రయాణం చేయవలసి వచ్చింది. నల్లమందు వేసుకుని పడవఎక్కిన యజమానికి తాను మారిపోతాననే భయం కలిగింది. తాను మారిపోకుండా ఉండడానికి గుర్తుగా కాలికి ఒక ఎర్రతాడు కట్టుకుని పడవమీద కళ్ళు మూసుకుని నిద్రపోయాడు. పడవ బయలుదేరింది. ఇంతలో పడవవాడు ఇది చూచి పరిహాసంగా నిద్రపోతూన్న యజమాని కాలితాడు విప్పి తనకాలికి కట్టుకున్నాడు. పడవ మెల్లిగా మర్నాడు ఉదయం రేవు చేరుకుంది. అందరూ గబగబా పడవ దిగి వెళ్ళిపోతున్నారు. నల్లమందు తిన్న యజమాని మత్తులో దిగ్భ్రమతో దిక్కులు చూస్తున్నాడు. పడవవాడు కనిపించాడు. అతడి కాలికి కట్టిఉన్న ఎర్రతాడు చూచాడు. "ఎర్రతాడు కట్టుకున్న వాడిని నేనే. నేనే వాడు" అంటూ వాదించడం ప్రారంభిం చాడు. అసలు తాను అతడు కాదు, వాడే తాననే భ్రాంతి కలిగింది. అదే విధంగా జీవుడు అజ్ఞానంవల్ల స్వస్వరూపాన్నే మరచి పోతాడు. తాను కానిచోట తననే భ్రాంతితో తికమక లాడిపోతూంటాడు.

'వాదూల'

ఆక్యుపంక్చర్ అంటే ఏమిటి?



తొమ్మిది శాఖలుగా ఉన్న చైనా సాంప్రదాయక వైద్య విధానంలో ఇది ఒకటి. ఇది సుమారు 2800 బి సి లో పాలించిన ఎల్లో ఎంపరర్ (Yellow Emperor) తో ప్రారంభమైంది. ప్రాతిపదికంగా శరీరంలో ముఖ్యమైన శక్తి మార్గాలలో విస్తరించుకున్న కీలక కేంద్రాలకు ఛిద్రములను కలిగించుట ద్వారా రోగాలను కుదురుస్తారు. ఒకసారి సూదులు గ్రుచ్చిన తరువాత వాటిని చికిత్సా సమయంలో చేతితో తిరిగి కదలిస్తూండాలి. ఇప్పటికి 4,000 సం॥ కు పైగా ఈ చికిత్సా విధానం ఎంత మాత్రం మా[illegible] ఉంది. కాని ఇప్పుడు రోగి శరీరంలో గ్రుచ్చిన సూదులను చేతులతో కదల్చడానికి బదులు విద్యుచ్ఛక్తి సాధనంతో కదల్చే [illegible]ది

[illegible]

టొమాటో ఆమ్లెట్

కావలసిన వస్తువులు:


బాగా పలకబారిన టొమాటోలు	400 గ్రా.లు
మెత్తటి శనగపిండి	200
మెత్తటి గోధుమపిండి	100
పచ్చిమిరపకాయలు	25
కొత్తిమిరి	50
మిరపకాయపొడి	1 పెద్దచెంచాడు
తెల్ల నువ్వులు	1 చిన్నచెంచాడు
పంచదార	25 గ్రా. లు
పసుపుపొడి	¼ చిన్నచెంచా
ఉప్పు-మిరియాలు	
నెయ్యి	

చేసే విధానం:

టొమాటోలు చిన్న చిన్న ముక్కలుగా కోసిపెట్టి ఉంచుకోవాలి. వీటిని వెడల్పాటి బాణలిలో వేసి చిన్న మంటమీద వేడిచేస్తూ వస్తే ముద్దలా తయారవుతుంది. ఈ ముద్దను బాగా కలిపి పంచదారతో చేర్చి ఉడికించాలి. ఉడికిన వెంటనే తీసి చల్లారనిచ్చి, శనగ పిండి, గోధుమపిండి, ఉప్పు, మిరపపొడి, పసుపుపొడి, మిరియాలపొడి, తరిగిన పచ్చి మిరపకాయలు, కొత్తిమిరి కలిపి బాగా మర్దించాలి. పెనంమీద నెయ్యివేసి దానిమీద ఈ పిండిముద్ద వేసి సరిసమానంగా పలచగా రెండువ్రక్కలా బాగా కాలనియ్యాలి. టొమాటో సాస్‌తో తింటే మంచి రుచిగా ఉంటుంది.

—'హెల్త్' సౌజన్యంతో

మన శరీరం భగవంతుడు రూపొందించిన ఒక కారువంటిది



భగవంతుడు ధర్మము, అర్థము, కామము, మోక్షము అనే నాలుగు చక్రాలతో తిరిగేటట్లు తయారుచేసిన మన శరీరం కారు వంటిది. ఈ కారుకి రెండు ముందుదీపాలు రెండు కళ్ళు. నోరే పెద్ద హారన్. దాని స్టీరింగ్‌వీల్ మనస్సు. స్విచ్ బుద్ధి చక్రాల లోపల స్టీరింగ్ వీల్ నియంత్రిస్తుంది. చక్రాలను విశ్వాసము అనే గాలితో పూర్తిగా నింపాలి. అప్పుడప్పుడు విశ్వాసాన్ని పరీక్ష చేస్తూండాలి. విశ్వాసం సమతూకంలో అపాయం కలుగుతుంది. మానవుని జీవితంలో పురుషార్థాలు నాలుగింటికి సమతౌల్యత ఉండాలి. —సత్యసాయిబాబా

'అందరితో సమరస భావంగా మెలగడమే మానవ ధర్మము.

పోలార్‌స్టెర్న్ పరిశోధనలు

సూర్యగోళం నుంచి వచ్చే అల్ట్రావయొలెట్ రేడియేషన్ మనకు అపకారం చేయకుండా భూమిపై ఓజోన్ పొర భూ మి మీ ద ప్రాణాన్ని అన్నివిధాలా రక్షిస్తుంది. ఈ ఓజోన్ పొర కొన్నిచోట్ల అతి భయంక



రంగా పలచబడి పోతూందని, అంటార్కిటిక్ ప్రదేశంలో ఓజోన్ పొరలో పెద్ద రంధ్రం ఏర్పడిందని 1977 నుంచి జరుగుతూన్న పరిశోధనలవల్ల తేలింది.

రెఫ్రిజిరేటర్లలోను, ఎయిర్‌కండిషనర్లలోను చల్లదనంకోసం వాడబడే హైడ్రోకార్బన్ ఫ్లోరైడ్‌ఫల్లే ఈ అపాయం జరుగుతూందని అనుమానాలు బయలుదేరాయి. అంటార్కిటిక్ ప్ర దే శా ని కి పోవడానికి ఏర్పాటైన ప. జర్మనీవారి 'పోలార్‌స్టెర్న్' అనే పరిశోధక నౌకలో ఈ ఘనకార్యం నెరవేర్చడానికి కావలసిన సాధన సదుపాయాలు అమర్చబడ్డాయి. ఈ నౌక ఒక పెద్ద రసాయనిక పరిశోధనశాల. లేజర్ కిరణాలతో అల్ట్రావయొలెట్ రేడియేషన్‌ను కొలవడానికి దీంట్లో సాధనాలు ఉన్నాయి. ఇది 50,000 మీటర్లు పైకి కూడా పరీక్షిస్తుంది.

పగటిపూట కూడా పనిచేయగల ఓజోన్ లేసర్ సూర్యాస్తమయం లేని పోలార్ సమ్మర్‌లో భూమిమీద ఓజోన్ రక్షక పొరను వివిధ ఎత్తులలో పరీక్షించగలరు. 'పోలార్‌స్టెర్న్' శీతాకాలంలో దక్షిణ ధ్రువం దగ్గర మంచులో ఉంటూ 2 లేక 3 మీటర్ల దళసరి మంచును చేధిస్తూ ముందుకు పోతుంది.

— జర్మన్ ఫీచర్ సౌజన్యంతో

(57వ పేజీ తరువాయి)

వృద్ధి గణనీయంగా ఉంటుంది. పంచాయితీలకు తగినన్ని నిధులుండాలి. సేవాదృష్టిగల సర్పంచులు కావాలి. గ్రామస్థుల సహకారం ఉండాలి. ప్రజలు చై త న్యం గా ఉండాలి. పలుచోట్ల పంచాయితీ నిధులు దుర్వినియోగమవుతున్నాయి. దీనికి అధికారుల పర్యవేక్షణ అవసరం. గ్రామరాజ్యాన్ని గురించి గాంధీజీ ఎన్నో కలలు కన్నారు. ఆయన కలలు నిజం కావాలంటే అధికారుల, అ న ధి కా రు ల సహాయం ఎంతైనా అవసరం. గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలు. గ్రామాభివృద్ధి దేశాభివృద్ధి. 'దేశం మనకు ఏం చేసింది అనుకునే దానికన్నా దేశానికి మనం ఏం చేసాం' అని ప్రతివారు ప్రశ్నించుకోవాలి.

"ఆనందమే పరబ్రహ్మము." — బృహదారణ్యకం

నూరేళ్ళు జీవించటం ఎలా?

డా. జాన్. ఎ. షిండ్లర్ 'సంవత్సరంలో 365 రోజులు ఎలా జీవించడం' అనే గ్రంథంలో నూరు సంవత్సరాలు జీవించడం ఎలా అనేదానికి ఇచ్చిన సూచనలు.

అతి సామాన్యమైన జీవితం జీవించు. ఎప్పుడూ చేతికి సులభంగా దొరికేవాటితో ఉత్తేజం కలిగించుకో.



కారు కేదో నొప్పిపడిందని పరిశీలించడం ప్రారంభించకు. అనారోగ్యంగా ఉన్నానని అనుకుంటే చాలు మానసికంగా వచ్చి నిన్ను పట్టుకుంటుంది రోగం.

నీ పనికి నీవు ఇష్టపడాలి నీవు ఇష్టపడ దానికి నేర్చుకుంటే భావప్రేరితమైన మనో వికారాలతో వృధాగా అవస్థలు పడిపోవు.

తీరిక సమయంలో చేపట్టగలిగిన మంచి హాబీని అలవాటు చేసుకో. ఆశాజనకంగా సుఖాన్ని ఆశిస్తూ జీవితం ఆనందదాయకం చేసుకో.

సంతృప్తి ఉండాలి. ప్రతీదానికి అసంతృప్తిపడడం ఎంత సులభమో సంతృప్తి పడడం అంతకంటే సులభం.

ఇతరులంటే ఇష్టంగా ప్రియంగా సాటి వానితో సాహసోద్యమంలో చేతులు కలుపు.

సంతోషంగా, ఆనందంగా ఉండు. కష్టాన్ని ధైర్యంగా ఎదుర్కో. కష్టాలు వచ్చినప్పుడు వెనక్కి తిరగకు. సిద్ధంగా స్వీకరించి ముందుకు సాగు.

సమస్యలను కృతనిశ్చయంతో సాధించు. ఊరికే సమస్యలతో విచారపడిపోయి ఆరాట పడిపోకు.

ప్రస్తుత పరిస్థితులను ఉత్తేజపరచుకొని విజయం చేకూర్చుకో. ఉత్సాహవంతంగా ఉల్లాసంగా ఉండడం నేర్చుకో.

ఎప్పుడూ ముందు ఆలోచనతో ప్రణాళికాబద్ధంగా జీవించు. క్రొత్త అనుభవాలకు ఇదే అవసరమైన పునాది.

కోపంతో ఉద్రేకం చెందిపోవద్దు. మితిమీరి తినకు.

—'చికాగో టుడే' సౌజన్యంతో


'Mrs' సంక్షిప్త

'Mrs' పూర్తి సాధారణంగా 'Mistress' అని 'Missus' అని గాని చెబుతారు. కాని విజం కాదు. Mrs అనేది దేనికీ సం కాదు. అది పూర్తి పదము.

"చెమ్మగిలే కన్నులు బతుకులోని కమ్మదనాలను చవి చూపిస్తాయి."

భారతదేశపు స్వం[illegible] ఉపగ్రహం కక్ష్య[illegible]

కక్ష్యలో స్వంత రిమోట్ సెన్సింగ్ ఉపగ్రహం నిర్మించుకుని భారతదేశం యునైటెడ్ స్టేట్స్, సోవియెట్ యూనియన్, ఫ్రాన్స్ మరియు జపాను దేశాల సముదాయంలో చేరింది. భారతదేశపు రిమోట్ సెన్సింగ్ కృత్రిమ ఉపగ్రహం 'IRS-1A'



SATELLITE IRS—IA

మార్చి 1988 లో సోవియెట్ యూనియన్ బైకోనూర్ (Baikonour) కాస్మోడ్రోమ్ నుండి కక్ష్యలోకి పంపబడింది. ఈ స్పేస్ క్రాఫ్ట్ 904 కి మీ.ల ఎత్తులో ధృవాల చుట్టూ భ్రమిస్తూంది. ఒక్కొక్క భ్రమణానికి 103 నిమిషాలు పడుతుంది.

IRS-1A ఉపగ్రహంలో మూడు ఇమేజింగ్ సెల్ఫ్‌స్కానింగ్ కెమెరాలు ఉన్నాయి. ఇవి 148 కి మీ. వైశాల్యం గల సీమలను వివిధ రంగులలో ఫోటోలు తీస్తాయి. వివరాలు హైదరాబాదు దగ్గిర గ్రౌండ్ స్టేషన్‌లో సంగ్రహించబడతాయి. IRS-1A ఉపగ్రహ నిర్మాణానికి రూ. 650 మిలియనులు, కక్ష్యలో పెట్టడానికి రూ. 75 మిలియనులు వ్యయమైంది.

— 'ఇండియన్ అండ్ ఫారిన్ రివ్యూ' సౌజన్యంతో

(52వ పేజీ తరువాయి)

గయ (బీహార్)లో ఒక రావి చెట్టు క్రింద జ్ఞానోదయం కలిగేవరకు తపస్సుచేశాడు. బుద్ధుడు అంటే జ్ఞానోదయం పొందినవాడని అర్థము.

* * *

అలెక్సాండర్ సెర్‌గేయ్‌విచ్ పుష్కిన్ (Aleksandr Sergeyevich Pushkin) (1799-1837):

ప్రసిద్ధికెక్కిన రష్యన్ నవలా, నాటక రచయిత మరియు కవి. రష్యన్ వాస్తవిక జీవితాన్ని తన రచనలలో ప్రతిబింబించాడు. ఇతడి యూజిన్ ఒన్‌జిన్ (Eugene Onegin) (1831) వర్ణనాత్మక పద్య గ్రంథము. మిక్కిలి ప్రసిద్ధిచెందింది.

* *

వోల్టెయిర్ (1694-1778):

ఫ్రెంచి రచయిత, తత్త్వవేత్త. చరిత్రకారుడు. మత సాంప్రదాయాలకు, సమాజంలో జరిగే అన్యాయాలకు వ్యతిరేక ఉద్యమాన్ని సాగించి ప్రతిఘటించాడు. కాండైడ్ (1759) ఇతడి ఉత్తమోత్తమ ఏకైక రచన.

"ఆధ్యాత్మ విద్యోపదేశము ఆధ్యాత్మ వికాసముకొరకే చేయబడినది."

EDITED, PRINTED AND PUBLISHED BY K V GOVINDA RAO
AT No 9, DESIKA ROAD MYLAPORE MADRAS-600 004 (INDIA)

తీయ తెలుగు

Licenced To Post without Prepayment

